

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ బుధవారం 22-4-87 సంపుటం : 74 సంచిక : 22 పుటలు : 8 వెల : 90 పైసలు

లంకలో పేలుడు : 150 మంది మృతి

కొలంబో, ఏప్రిల్ 21 : బాగా జన సమ్మర్థంగా ఉండే ఇక్కడి సెంట్రల్ బస్‌స్టేషన్‌లో శక్తివంతమైన ఒక బ్రేలుడు దుర్ఘటనలో దాదాపు 150 మంది మరణించినట్లు తెలుస్తున్నది. చనిపోయినవారిలో స్త్రీలు, పిల్లలు కూడా ఉన్నారు.

మంగళవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనతో నగరం దద్దరిల్లిపోయింది. ఇంకో పాలా నాలు, అంబులెన్స్‌లు అసంఖ్యాకంగా అక్కడికి వచ్చి చేరాయి. ఆ ప్రాంతమంతా పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఈ బ్రేలుడువల్ల చుట్టుపక్కలఉన్న చాలా దుకాణాలకు, వ్యాపార సంస్థలకు, వాహనాలకు నిప్పంటుకున్నది.

బ్రేలుడు జరిగినప్రాంతాలనుండి శవాలనుబస్సుల్లో [illegible] గాయపడి ఉండి సహాయాన్ని బాధిస్తున్నారు.

కొలంబో జిల్లాలో మంగళవారంరాత్రి కర్ఫ్యూలనుండి కర్ఫ్యూ విధించారు. బ్రేలుడు తర్వాత దట్టంగా సున్నటి పొగ ముడులు తిరుగుతూ నగరాన్నిక్రమ్మేసింది. భయభ్రాంతులైన ప్రజలు ఇళ్ళనుండి, కార్యాలయాలనుండి బయటపడి గందరగోళంగా గుండె చేత్తోపట్టుకొని పరుగులెత్తారు.

అగ్నిమాపక దళవాహనాలు, అంబులెన్స్‌లు అక్కడికి చేరుకున్నాయి. [illegible] తున్నట్టు ప్రత్యక్షసాక్షుల కథనం. [illegible] వందలగజాల దూరంనుంచి వీటిని విశేషరీతి మూశారు.

బ్రేలుడు తర్వాత భారీ ఎత్తున వర్షం కురవడంతో సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలిగింది.

ఉత్తర శ్రీలంకలోని మన్నార్, మురుగాన్ స్టేషన్ మధ్య కల్వర్టులో పేలుడు [illegible] కూడా నేడు పేలుళ్ళు సంభవించాయి.

బోఫోర్స్ పేరిట రాజకీయ సన్యాసం : రాజీవ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : బోఫోర్స్ లంచాల వ్యవహారం సందర్భంగా తాము ఏ రాజకీయ నాయకులకు లంచాలు ముట్టజెప్పారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారో వారిని బట్టలూడదీసి నిలబెడతానని స్వీడన్ రేడియో చేసిన ఆరోపణలపై ఆగ్రహించిన దర్యాప్తు జరిపించాలని భారత ప్రభుత్వం. కోరినను స్వీడన్ మన్నించింది. రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అరుణ్ సింగ్ రాజ్యసభలో ఈ విషయం వెల్లడించారు.

స్వీడిష్ రేడియో వార్తలగడుమూలాధారాన్ని కూడా తనుగోసవలసిందిగా భారతదేశం కోరిందని శ్రీ అరుణ్‌సింగ్ చెప్పారు. ఈ వ్యవహారంపై సభలో దాదాపు ఐదున్నర గంటలసేపు జరిగిన చర్చకు శ్రీ సింగ్ సమాధానం చెబుతూ స్వీడన్‌నుంచి తమకు అందే యావత్తు సమాచారాన్ని పార్లమెంటుకు నివేదించగలమని సభ్యులకు హామీ యిచ్చారు. స్వీడన్‌నుంచి సమాచారం అందాక [illegible] ప్రభుత్వం పార్లమెంటరీ దర్యాప్తుకు అదేశిస్తుందా అని సివిఎం సభ్యుడు చేసిన ప్రశ్నకు అప్పుడు తత్పన్నమయ్యే సమస్యకు యిప్పుడు సమాధానం యివ్వడం కుదిరే పని కాదన్నారు.

స్వీడన్ ప్రభుత్వం నుంచి సమాచారం అందాకనే మామూళ్ళ తతంగంపై నిర్దిష్టమైన అభిప్రాయానికి రావడానికి వీలవుతుందని సహాయ మంత్రి అన్నారు. పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు అడిగినా పడేపదే చేసిన డిమాండును మంత్రి దాటవేశారు.

ఏ మేరకు మామూళ్లు యిచ్చారు ఎవరికిచ్చారు ఎక్కడ యిచ్చారు ఎందుకోసం యిచ్చారు. వంటి అన్ని ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తుందనిశ్రీసింగ్ చెప్పారు. వాస్తవంగా చెల్లింపులు ఏవయినా జరిగాయా అనే విషయంలో మనకు లోపల్పడటానికి స్వీడన్ రేడియో రాదాగా వెల్లడించిన అంశాలేవీ లేవన్నారు.

ప్రభుత్వానికి ఈ విషయంలో ఏ అంశాన్నీ కప్పి పెట్టాలన్న దురుద్దేశం లేదని శ్రీ సింగ్ స్పష్టం చేశారు. పార్లమెంటు సభ్యులిలో తామ వ్యవహరించడంలేదనే అభిప్రాయాన్ని కలగింప హుద దన్నారు. ఇతర అన్ని రంగాల మాదిరిగానే పార్లమెంటు నియంత్రణలో తాము మసులుకుంటున్నామన్నారు. రక్షణ శాఖ రహస్యాల విషయంలో ప్రభుత్వం సమైక్య రీతిలో వ్యవహరించడంలేదనే ప్రతిపక్షాల ఆరోపణలను ఇందిస్తూ రహస్య మంటే రక్షణ శాఖలోని అవినీతిని కప్పి పుచ్చడం కాదన్నారు. అవినీతిని నేరం కింద్రికి వస్తుందంటూ ముమ్మరంగా రక్షణ శాఖలో అవినీతి అంటూ పుంటే దానిని సమూలంగా తుడిచిపెట్టాలన్నారు.

బోఫోర్స్ మాతృసంస్థను వివరాలు కోరారు

స్టాక్‌హోమ్, ఏప్రిల్ 21 : భారతదేశం ధరీగా అర్డరు చేసిన ఆయుధ కాంట్రాక్టు చేజారకుండా పెద్ద ఎత్తున లంచాలు ముట్టజెప్పారనే ఆరోపణల దృష్ట్యా పూర్తి వివరాలు అందచేయాల్సిందని దేశంలోని అతి పెద్ద ఆయుధ తయారీ కంపెనీని స్వీడన్ ప్రభుత్వంకోరింది. ఈకేసుపై పూర్తి దృష్టి కేంద్రీకరించాలని బోఫోర్స్ మాతృ సంస్థ నోబెల్ ఇండస్ట్రీస్‌ను కోరామని అన్ని ఆయుధ దిగుమతులకు ప్రధాన దాయకురాలయిన విదేశీవాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది.

బోఫోర్స్ కంపెనీ, భారత ప్రభుత్వం మామూళ్ళ ఆరోపణలను తోసిపుచ్చిన విషయం తెలిసిందే. భారత రాయబారిగా సమావేశమయ్యాక నోబెల్ ఇండస్ట్రీస్‌ను మిగతా సమాచారం అందజేయాల్సిందిగా కోరామని విదేశీ వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి కార్ల్ జోహాన్ అబెర్గ్ ప్రకటించారు.

వాకౌట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ఫెయిర్ ట్రేడ్ వ్యవహారంపై మార్చి 31న జరిగిన చర్చకు యిచ్చిన సమాధానంలో సభ వారికి తప్పు సమాచారం యిచ్చినందుకు గాను ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ బ్రహ్మానందపై హక్కుల తీర్మానం ప్రతిపాదనకు సభాపతి అనుమతి నిరాకరించారు. ఇందుకు నిరసనగా యించుమించు అన్ని ప్రతిపక్షాల సభ్యులు లోక్‌సభలో వాకౌట్ జరిపారు.

సభాపతి తీర్పును సవాలు చేసే వీలులేదంటూ శ్రీ జక్కర్ ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలను రికార్డులో చేర్చడం లేదని స్పష్టం చేశారు.

అయితే వారు తమను రమ గదిలో విడిగా కలుసుకొని వారి భావాలను వివరం చేయవచ్చునన్నారు. తమవల్ల ఏదయినా లోపం జరిగి వుంటే దిద్దుకోగలమన్నారు. ప్రతిష్ఠ కోసం ప్రాకులాడేదిలేదని చెప్పారు.

కాని ప్రతిపక్షం వారికిది సంతృప్తి కలిగించలేదు. వారు తక్షణ సంజాయిషీ కోరారు. సభాపతి అనుసరించిన పద్ధతిని వివరించాన్నారు.

హోంమంత్రి శ్రీ బూటాసింగ్ తదితరులు, కాం. సభ్యులు శ్రీ భాటియా, శ్రీ భగవత్ జా ఆజాద్, ప్రభుత్వ రంగ సంస్థల సహాయ మంత్రి శ్రీ కె. కె. తివారీ ప్రతిపక్షాల వాదనను ఖండించారు.

వి. పి. సింగ్ పై చర్య యోచన లేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : రక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్‌పట వ్యతిరేకంగా కాంగ్రెస్ (ఐ) కేంద్ర నాయకత్వం ఎలాంటి చర్యలు తలపెట్టలేదు.

శ్రీ సింగ్ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు ఆయనపై పార్టీ గత చర్యలుతీసుకోవాలనికాంగ్రెస్(ఐ) లోని ఒక వర్గం డిమాండు చేసింది. మాజీ మంత్రిని పబ్లిగ్గా విమర్శించడం మానుకోవాలని వారికి కేంద్ర నాయకత్వం సలహా యిచ్చింది.

శ్రీ సింగ్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుని ప్రతిష్ఠాదేదీ ప్రస్తుతం ఆలోచనలో లేదని కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ నవల్‌కిశోర్ శర్మ చెప్పారు.

నైతికులను నైతికంగా నిర్వీర్యం చేసే కథలు ప్రచురించిన వార్తా పత్రికలను సరియైన దారిలో పెట్టడానికి ఏదయినా చట్టం వుండాల్సిన అవసరం వుందా అని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీఎల్. కె. యూ రాజ్యసభలో ప్రశ్నించారు. బోఫోర్స్ ఆయుధాల కొనుగోలు వ్యవహారం చర్చలో పాల్గొంటూ ఆయన ఈ ప్రశ్న వేశారు.

బోఫోర్స్ కంపెనీ సరఫరా చేసిన ఆయుధాలను బుల్లెట్ మిలిటరీ కవాతులో వినియోగించగా అవియోగ్యమైనవి కావని తేలినట్టు ఢిల్లీ నుంచి వెలువడే ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిందని శ్రీ యూ చెప్పారు. జవానుల ఆలోచనలను ఈ వార్త ప్రభావితం చేస్తుందన్నారు. వాస్తవానికి ఆ ఆయుధాలను ఇప్పటివరకూ పరీక్షించనే లేదన్నారు.

ఈవిషయాన్ని ప్రెస్‌కౌన్సిల్‌కు నివేదించవచ్చునని శ్రీ యూ అన్నారు. పత్రికాస్వేచ్ఛను కాలరాసే వారికన్నా అస్వేచ్ఛకు అంతకుమించిన శత్రువులు వుండబోరని వ్యాఖ్యానించారు. పరిశోధనాత్మక జర్నలిజం ఈనాడు కాల్పనిక జర్నలిజంగా మారిందన్నారు.

బోఫోర్స్‌లంచాల వ్యవహారంలో ఎవరినీ అనుమానించడానికి అవసరమైన సాక్ష్యాధారాలు లేవని శ్రీ యూ అన్నారు. వార్తా పత్రిక ఆరోపణం ఆధారంగా మనం ఎలా దర్యాప్తు సాగించగలమని ప్రశ్నించారు. పత్రికా స్వేచ్ఛ అంటే ప్రభుత్వం వైపు నుంచి మాత్రమే స్వేచ్ఛ కాదని, యజమానుల నుంచి స్వేచ్ఛ అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత సంచలన సంఘటనలు వెల్లడికి కారణమైన ప్రముఖ ఆంగ్ల పత్రిక ఎడిటరు ఒకప్పుడు ఆరోపణలపై రాజీనామా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

జైల్‌లో రాజీవ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌లో నేడు సమావేశమయ్యారు. వారి సమావేశం 35నిముషాలపాటు కొనసాగింది.

హైదరాబాద్, ఏప్రిల్21: "స్వీపర్‌గాగానీ, ఆయాగాగానీ, ప్యూన్‌గాగానీ, వార్డ్ బాయ్‌గాగానీ నాకు దయచేసి ఉద్యోగమిప్పించండి కానీ జూనియర్ డాక్టర్‌గా మాత్రం వద్దు"

తమకు చాలీచాలని స్టయిఫండ్‌చెల్లించినందుకు సర్వీస్ పరిస్థితులు సక్రమంగా లేనందుకు ఉస్మానియా వైద్య కళాశాలకు చెందిన పలువురు జూనియర్ డాక్టర్లు నేడిక్కడ ఈవిధంగా నిరసన తెలియచేశారు.

స్టైతస్కోపుకంటే చీపురుకట్టేమిన్న!

స్వీపర్లు, వార్డ్‌బాయ్‌స్‌కు కనీసవేతనం రు. 1100లు కాగా, జూనియర్ డాక్టర్లకు చెల్లించే కనీస స్టయిఫండ్ రు. 600లు మాత్రమేనని కాలేజీ పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థిసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎల్. నాగేశ్వరరావు,నేడొక ప్రకటనలో ఈ విషయం తెలియచేశారు. పలువురు డాక్టర్లు ఉస్మానియా అనుపత్రి ఎదుట ప్రదర్శనలునిర్వహించారు.

జాతీయ ప్రజాస్వామ్యం దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషీ సి.వి. నరసింహారెడ్డి, ప్రొఫెసర్ ఎ.షిజద్రీలు పాల్గొన్నప్పటి దృశ్యం. (వార్త 7వ పేజీలో)

పార్లమెంటరీ దర్యాప్తుకు రాజ్యసభలో ప్రతిపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : స్వీడన్‌కు చెందిన 'బోఫోర్స్' కంపెనీ 155 ఎం.ఎం. తుపాకుల విక్రయానికి భారత్‌లో ఎవరికో ఎంతో కొంత డబ్బు ముట్ట జెప్పిందని, ఈ లంచం ఎవరికి ముట్టిందో పార్లమెంటరీ సంఘ దర్యాప్తుకు ప్రభుత్వం ఉత్తరువు చేయాలని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు.

భారత్ సైన్యం కోసం ఈ తుపాకులను కొనుగోలు చేయడంపై శ్రీ జస్వంత్‌సింగ్, మరో 21మంది ప్రతిపాదించిన తీర్మానంపై శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి (జనతా) స్వల్ప వ్యవధి చర్చను ప్రారంభిస్తూ రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అరుణ్‌సింగ్ చెబుతున్నట్లుగా ఈ లంచం పుచ్చుకోవడంలో భారత రాజకీయ నాయకులకు, రక్షణ శాఖకు చెందిన ప్రముఖుల హస్తం ఉండకపోవచ్చునని అంగీకరించాడు. శ్రీ అరుణ్‌సింగ్ ఈ అంశంపై సవిస్తరమైన ప్రకటన చేసి ఉన్నారు.

లంచాల చెల్లింపు గురించి స్వీడిష్ రేడియో ప్రసారంపై వార్తాపత్రికలు వెలువర్చిన వార్తలు అధికారపక్షంప్రతిపక్షంతోసహా అన్ని రాజకీయ పక్షాలలో తుపాను సృష్టించాయని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

శ్రీ ఎస్. కె. పి. సాల్వే తదితరులు పలువురు అధికారపక్ష, సభ్యులు లేచి నిలబడి ఈ వ్యాఖ్యానాలపట్ల నిరసన తెల్పారు. వారు ముక్తకంఠంతో 'లేదు లేదు' అంటూ కేకలు వేశారు.

సభాధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ వెంటనే కలుగజేసుకుని ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు అతడికి అడ్డుతగలవద్దని అధికారపక్ష సభ్యులకు గట్టిగా చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి తోచినదివారు చెప్పవచ్చునని, అటువంటి హక్కు వారికి ఉన్నదని ఆయన తెల్పారు. ఆయన ప్రతిపక్ష సభ్యులింపంక చూసి "మీరు కూడా శాన్తింగా కామెంటరీలు చెప్పడం నేర్చుకోవాలి" అన్నారు.

ఇది మంత్రి రేను, దర్యాప్తేమీ గతుపంటి ఇంతవరకు భారత్‌లో జరిగిన కుంభకోణాలన్నిటినీ మించిపోయి నట్లు కనబడుతున్నదని, దీని గురించి నిజం తెలుసుకోవడానికి అతిముఖ్యమయిన చర్చ జరుగుతున్నదని శ్రీగురుపాదస్వామి తెల్పారు.

'లంచం' ఎవరుతీసుకున్నారో ఉన్నదున్నట్లు బైటపెట్టడానికి ప్రభుత్వానికి సోమవారం లోక్‌సభలో మంచి అవకాశం వచ్చిందని, అయినా ప్రభుత్వం ఆ విషయం బైటపెట్టలేదని, అందువల్ల తాము మరో అవకాశం కల్పిస్తున్నామని, ప్రభుత్వం దాపరికంలేకుండా అంతా చెప్పాలని ఆయన కోరారు.

మంత్రి చేసిన సవిస్తరమైన ప్రకటనలో 'లంచం' ఎవరికి ముట్టిందనే అసలు సమస్య ప్రస్తావనేలేదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీలోని స్వీడన్ రాయబారి కార్యాలయం, లంచం ఆరోపణను ఖండిస్తూ చేసిన ప్రకటన స్వచ్ఛందంగా చేసినదా లేక కేంద్ర ప్రభుత్వ మూదనపై చేసినదా అని ఆయన ప్రశ్నించారు.

బోఫోర్స్ కంపెనీ తాము ఎవరికీ లంచం ఇవ్వలేదంటూ ఒక ఖండన డారీ చేసినప్పటికీ తాము కొంత కమీషన్ ముట్టచెప్పలేదని ఖండించలేదని ఆయన అన్నారు.

ఈవిషయంలో పార్లమెంటు సంఘం దర్యాప్తు చేయదగిన కేసు ఉన్నట్లు కనబడుతున్నదని శ్రీ గురుపాదస్వామి తెల్పారు.

భారతదేశంలో కొందరికి కొంత 'లంచం' వాయిదాలలో ఇవ్వబడిందని కొన్ని వాయిదాలిచ్చి చెల్లించవలసి ఉన్నదని స్వీడిష్ రేడియో విలేకరి వార్తా పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడని, ఈ చెల్లింపులు సంబంధించి తనవద్ద సాక్ష్యం ఉన్నదని. సమయం వచ్చినప్పుడు వాటిని బైటపెడతానని కూడా అతడు చెప్పాడని శ్రీ గురుపాదస్వామి తెల్పారు.

కేంద్ర ప్రభుత్వం నేరసమీక్షణ చూపే కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నదని పత్రికా వార్తలు తెల్పాయని, ఈ పత్రాలలో ప్రభుత్వానికి కనబడుతున్నదని శ్రీ గురుపాదస్వామి కొన్ని పేర్లు కనబడి ఉండాయని, ప్రతాడీపనంలో అనీతిని పారద్రోలడంలో అగత్యం దృష్ట్యా ఈ పేర్లను తప్పక బైట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ పేర్లను బైటపెట్టడానికి కాని మిగతా 2 వ పేజీలో)

మే 2న జి.ప్ర.స. వైస్ ఛైర్మన్ల ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 21 : రంగారెడ్డి జిల్లా మినహా రాష్ట్రంలోని మిగతా జిల్లాల జిల్లా ప్రజా పరిషత్తుల కో-ఆప్టెడ్ సభ్యులు, వైస్ చేర్మన్ ఎన్నిక కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ కమిషనరు ప్రకటించారు.

మండల, జిల్లా పరిషత్తుల కో-ఆప్టెడ్ సభ్యులు, వైస్ చేర్మన్ ఎన్నికకోసం 24వ తేదీన నోటీసులు జారీచేశారు. జిల్లా పరిషత్తుల మొట్టమొదటి సమావేశానికి కూడా అదేరోజు నోటీసులు యిస్తారు.

జిల్లా ప్రజాపరిషత్తుల చేర్మన్‌లు మేనెల రెండవతేదీన ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ప్రమాణం చేస్తారు. కో-ఆప్టెడ్ సభ్యుని ఎన్నికకోసం మేనెల రెండవతేదీన పూదయం 9నుంచి పదిగంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. పదకొండుగంటల లోగా నామినేషన్లు పరిశీలిస్తారు. పరిగావున్న నామినేషన్లు జాబితాను పదకొండు గంటలకే ప్రకటిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి 12-30 వరకు నామినేషన్ల ఉపసంహరణను చదిగడుపుగా నిర్ణయించారు.

పన్నెండున్నర గంటలకే రంగంలో మిగిలిన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు లోగా కో-ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక ముగించి పలితాలు ప్రకటిస్తారు. మూడు గంటలకు కో-ఆప్టెడ్ సభ్యులు ప్రమాణం చేస్తారు.

జిల్లా ప్రజా పరిషత్ వైస్ చేర్మన్ లోగా జి.ప్ర.స. సమావేశం ఏర్పాటు ఎన్నిక సమావేశం, జి.ప్ర.స మొదటి వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం ఏవరాలను కో-ఆప్టెడ్ సభ్యులు. సాయంత్రం ఐదు గంటలకు సభ్యునికి తెలుపుతారు. జి.ప్ర.స మొదటిసారిగా సమావేశమవ్వడం మూడున్నర నుంచి నాలుగు గంటల వుంది.

వాస్తవాల వెల్లడి: తెలుగుదేశం విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 21 : ప్రపంచ దేశాల ప్రజలలో దృష్టిలో భారత ప్రతిష్ఠను పునరుద్ధరించడానికి బోఫోర్స్ వ్యవహారంపై పార్లమెంటరీ దర్యాప్తుకు ఆదేశించవలసిందిగా తెలుగు దేశంపార్టీకి చెందిన ఐదు అనుబంధ సంస్థలు నేడొక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

తెలుగు విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎర్రా సత్యనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బద్దం నర్సారెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ వనుమతిరెడ్డి, రాష్ట్ర టి. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ ఈ పెద్దిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్య అధ్యక్షులు శ్రీ డి. హరి హర ప్రసాద్ సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.

విదేశాలలో వేలకోట్ల రూపాయలు అక్రమంగా దాచుకున్న వారి సమగ్ర వివరాలను అన్నిరకాల విచారణ జరిపించి, వాస్తవాలను ప్రచురించాలని వీరు కోరారు.

దేశభక్తి విషయంలో కాంగ్రెస్-ఐ పార్టీకంటే ఇతరప్రతిపక్షాలందే పైచేయి అని చెప్పడానికి చాలా ఉదాహరణలున్నాయని, విదేశాలప్రజా చూపించి దేశంలోని ప్రముఖుల అవినీతి కార్యకలాపాలకు ముసుగులాడిగే ప్రయత్నాలు కాంగ్రెస్(ఐ)వారు ఇకనైనా మానుకోవాలని వారు సూచించారు.

స్వీడిష్‌రేడియో హాంగ్‌కాంగ్ ప్రతినిధి ఢిల్లీలో మాజీరక్షణమంత్రిని కలవలేకపోతున్నామని ఒకవైపు ప్రకటిస్తూంటగానే, ఆ ప్రతినిధి వివరాలు ఇస్తదానికి నిరాకరిస్తున్నామని ప్రధాని ప్రకటించడం అనుమానించాల్సి వస్తున్నదని వారు పేర్కొన్నారు.

ఆర్థిక నేరాల ద్వారా దాచుకున్న సొమ్ము విషయంపై విచారణ జరిపించడానికి ఇది రక్షణ చర్యలు కావని వారు అన్నారు. భారతాన్నిరాహస్యంగా కాపాడే సంప్రదాయమున్న ద్యాంతం వివరాలు తెల్పకపోతే, సంబంధిత దేశాధినేతలో ప్రధాని పాయింట్ చిత్తశుద్ధిలో లోపాలు జరిపితే పరిణామాలు ఎందురౌతాయో అని వారు ప్రశ్నించారు.

కరువునిధులు ఇచ్చినట్లేఇచ్చి తీసివేసి కొంటున్న ప్రభుత్వం: బి.జె.పి. విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 21 : కరవు పనుల కింద అయా జిల్లాలకు రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించి తిరిగి వాటిని తీసుకుంటున్నదని బి.జె.పి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు తెలిపారు. తదాహరణలు వివరిస్తూ ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ పనులను చేపట్టేందుకు అయా జిల్లాలకు చెప్పబడినవి. ఎన్నో లక్షల రూపాయల చొప్పున ఇచ్చి ప్రభుత్వం తిరిగి తీసుకున్నదని సంగతవారం నాడు ఆయన విలేకరులకు చెప్పారు. చాపులు తప్పుకోడానికి సీట్ పనీ కింద ఇచ్చేందుకు సి. సి. కాల్వ్ చేపట్టేందుకు నిధులు కేటాయించి అందులో 50 శాతం ప్రభుత్వం తీసుకున్నదని ఆయన వెల్లడించారు. కరువు తీవ్రతను కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయంగా రావలసిన సహాయం పొందడంలోనూ కరువు పరిస్థితిని ఎదుర్కొనే చర్యలు తీసుకోవడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రనిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని ధూళిపాళ్ళయాన్ని పొందించని ఆయన విమర్శించారు.

ప్రస్తుత పరిస్థితికి కేంద్రం బాధ్యతను ఎత్తి చూపడంతో పాటు తన పంచ బాధ్యతను కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తించాలని ఆయన అన్నారు.

కరువు,మంచి నీటి కొరత నానాటికి తీవ్రమవుతున్నదనిఏప్రిల్‌నెల జరుగుతున్నప్పటికి ప్రభుత్వం జిల్లాలవారీగా మున్సిపల్ పట్టణాల వారీగా నీటి కొరత నివారణకు నిధులు ఇవ్వలేదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం చేపట్టిన రక్షిత నీటి సరఫరా పథకాలో 95శాతం పనిజరగనందు నిలిచిపోయిందని మునిసిపాలిటీలలో హామీలు విడివిరోజుఇచ్చే పరిస్థితి వస్తున్నదని అన్నారు. నిజామాబాద్ లో రోజు విడిచి రోజు నీరు ఇస్తామని ప్రకటించారని జహీరాబాద్, సంగారెడ్డిలో కూడా ఇదే జరగ వచ్చునని తెలిపారు.

నిటకొరత, విద్యుత్‌కొరత, కరువు పరిస్థితి రాష్ట్రాన్ని భయం కలంగా వేధిస్తుంటే రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యత కేంద్రమదని తోసేయడం సమంజసంకాదనిచెప్పారు. నిధులను సకాలంగా విడుదలచేయకుండా ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వకుండా కేంద్రం డాప్యం చేస్తున్న మాట వాస్తవమే అయితే ఆ పైనాని ఎదుర్కోవటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇచ్చితమైన చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు.

నీటికొరత విద్యుత్‌కొరత కరవును మరింత తీవ్రతరం చేస్తున్నాయనిపరిస్థితి గమనించి సహాయం ప్రకటించేందుకు మరో కేంద్ర బృందాన్ని పంపాలని కోరేందుకు ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు.

జనాకర్షణ పథకాల పుణ్యమే విద్యుత్ కొరత:

జనాకర్షణ పథకాలకు లంచంగా నిధులను కేటాయించి అభివృద్ధి పథకాలకు నిధులు లగ్గించనందుకు లభించే ఫలితాన్ని ప్రభుత్వం ఉన్న విద్యుత్ కొరత ప్రత్యక్ష నిదర్శనమని శ్రీ నాయుడు పేర్కొన్నారు.

ఏడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి రాష్ట్రంలో పెట్టుబడిని 1500 కోట్లుగా నిర్ణయించగా రాష్ట్రప్రభుత్వం 85-86లో 169 కోట్లు 86-87లో 180 కోట్లు మాత్రమే కేటాయించిందని చెప్పారు. లక్ష్యాన్ని సాధించాలంటే సంవత్సరానికి 300 కోట్లు ఇచ్చుచేయాలని గత సంవత్సరం కేటాయించిన 180 కోట్లు కూడా పూర్తిగా ఇచ్చు చేయలేదని ఆయన వెల్లడించారు.

కల్వకుర్తి, వైదేలనుంచి మనకు రావలసిన వాటా రావడంలేదన్న విషయం గురించే ప్రస్తావిస్తూ అదే నాటి విషయం కానేకాదని అన్నారు. ఈ విషయంపై కేంద్రానికి లేఖలు రాయడం తప్ప కేంద్రాన్ని ఒత్తిడి చేసేందుకు తీసుకున్న ఇచ్చిత మైన చర్యలేమిటో అయన ప్రశ్నించారు.

ఇప్పటికైనా చేసిన తప్పులతోపాటు ప్రాధాన్యతలను కూడా గుర్తించి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకోకపోతే రాష్ట్రం ఇంకా ఇబ్బందిలో పడుతుందని ఆయన హెచ్చరించారు.

ప్రాధాన్యతల మార్పు అంటే రెండు రూపాయల కిలో బియ్యం పథకం వద్దని కోరుతున్నారా అని ప్రశ్నించగా ఆహార ధాన్యాల రవాణాపై నిషేధాలు తొలగించి రైతులు పండించే ధాన్యానికి కనీస ధర 175 రూపాయలుఇస్తే 2-25పైసలకే కిలోబియ్యం అమ్మవచ్చునని ఆయన వివరించాడు.

పత్రికలు ప్రభుత్వానికి విపరీతమైన ప్రచారం ఇస్తున్నందువల్ల ప్రచారమైన సమాచారాలు పెద్దే నడ్డు అంతా అనవసరమని, తెలుగు వారుణీవాహిని పథకం, దుంగ్రుల భవనాల నిర్మాణం వంటి పెద్దు అనవసర కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కూడా అభివృద్ధి పథకాలకు నిధులను సమీకరించవచ్చునని ఆయన చెప్పారు.

విద్యుత్ కొరతవల్ల పరిశ్రమలు లే ఆఫ్ ప్రకటించే దశ వచ్చిందని ఇందువల్ల వేలాది కార్మికులకు ఉపాధి తగ్గిపోతుందని తెలిపారు. పరిస్థితిలోనే కొనసాగితే వ్యవసాయానికి కూడాదోడ్డు కోత విధించే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

సహకార ఎన్నికలతర్వాత విద్యుత్ రేట్లు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఆయన ఆరోపించారు. ఆర్. టి. సి. రేట్లు పెంచి, ఎంట్రీ టాక్స్ కూడా విధిస్తున్నదని, పన్నులను మాత్రం పెంచుతూ అభివృద్ధి రంగాలను విస్మరిస్తూ ఉత్పత్తిలేని పథకాలకు నిధులు కేటాయిస్తున్నదని ఆయన అన్నారు.

తెలుగు గంగ ప్రాజెక్టు విషయంలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీజంగ

వస్త్రాల పైప్రవేశపన్ను స్థానే రిజిస్ట్రేషన్ ఫీజు

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 21 :

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రవేశపన్ను స్థానే వస్త్రాలను విక్రయించే వర్తకుల నుంచి "రిజిస్ట్రేషన్ ఫీజును వసూలు చేయాలని ప్రభుత్వమ్నాయ ప్రతిపాదనపట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు, వాణిజ్య శాఖామంత్రి శ్రీలోకగజపతిరాజు సుముఖత తాము వ్యక్తంచేశారని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ సంఘం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సోమా వెంకటేశ్వరరావు పింగళవారం నాడు పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

తమ సమాఖ్యలకు సంబంధించిన ప్రతినిధి వర్గాలు శనివారం 19వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావును కలిసి ఈ కొత్త ప్రతిపాదనకు సంబంధించిన ఒక విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చామని, ఆ సమయంలో వాణిజ్య శాఖా మంత్రి శ్రీ అశోక గజపతిరాజు వాణిజ్య శాఖ కమీషనర్, రెవిన్యూ కార్యదర్శి కూడా ముఖ్యమంత్రి వద్దనే ఉన్నారని, ప్రవేశ పన్నును ప్రవేశపెట్టడం ద్వారా వాణిజ్య వర్గాలు వారు ఎదుర్కొంటోయే ఇబ్బందులను, అధికారుల అనవసర జాప్యాలను గూర్చి తెలిపామని, ముఖ్యమంత్రి తమ ప్రతిపాదన పట్ల సముఖతను వ్యక్తం చేసి ఈ ప్రతిపాదనను న్యాయశాఖకు పరిశీలనకై పంపుతామని తెలిపారని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రవేశ పన్నుస్థానే రిజిస్ట్రేషన్ ఫీజును వసూలు చేయడం ద్వారా ఎమ్మార్పీ రూపాయం పనులు చేసినట్లవుతుందని తాము ముఖ్యమంత్రికి వివరించామని అయన తెలిపారు.

ఈ కొత్త ప్రతిపాదన ప్రకారం రెండు లక్షల రూపాయలకు పైగా వస్త్రాలను విక్రయించే వ్యాపారుల నుంచి సంవత్సరానికి చేలు రూపాయం చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజును వసూలు చేయాలి.

ఈ తరగతికి చెందిన వ్యాపారులు దాదాపు 60 వేల మంది ఉంటారు. వారి నుంచి రిజిస్ట్రేషన్‌పన్ను వసూలు ద్వారా 6 కోట్ల రూపాయలు వస్తుంది.

రెండు లక్షల రూపాయల వస్త్రాల వ్యాపారం చేస్తున్న వ్యాపారులు నుంచి ఏడాదికి 500 రూపాయం రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయాలి. వారి ద్వారా ఏడాదికి 4 కోట్ల 50 లక్షల రూపాయలను వసూలు చేయవచ్చు. ఈ తరగతికి చెందిన వ్యాపారులు 90 వేల మంది వరకు ఉంటారు.

ఈ రెండు తరగతుల వ్యాపారులు నుండి మొత్తం 10 కోట్ల 50లక్షల రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వసూలు చేయవచ్చునని తమ సమాఖ్యలు ముఖ్యమంత్రికి తెలిపాయని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

న్యాయశాఖ పరిశీలన అనంతరం ఆ శాఖ సలహా మేరకు ఒక వారం రోజులలో ఈ విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఈనెల 15వతేదీన వాణిజ్యశాఖా మంత్రిని కలిసి ఈ విషయమై ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించామని ప్రవేశపన్ను స్థానే రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయవలసిందిగా కోరామని అయన చెప్పారు.

ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి వనరులను సమీకరించుకోవడానికి వీలుగా ఈ రిజిస్ట్రేషన్ పన్ను ప్రతిపాదనను తాము వాణిజ్య శాఖామంత్రి ముందుపెట్టామని, మరికొన్ని ప్రతిపాదనలను చేయవలసిందిగా మంత్రి కోరారని వారంరోజులలో ఈ విషయమై కొన్ని ప్రతిపాదనలను మంత్రికి అందజేస్తామని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రవేశ పన్నును కేవలం 39మున్సిపాలిటీల పరిధిలోనే ప్రవేశపెట్టడం ద్వారా వస్త్రాల ధరలు వివిధ ప్రాంతాలలో వేరువేరుగా ఉంటాయని, వస్త్రాల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోతాయని సామాన్య ప్రజానీకంపై భారం పడుతుందని తాము ముఖ్యమంత్రికి, వాణిజ్యశాఖా మంత్రికి నివేదించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొనట్లు అయన తెలిపారు.

వస్త్రాల వ్యాపారం నుంచి రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చాలా సులభతరమైనదని, బ్యాంకుల ద్వారా చెల్లించటంవల్ల ప్రభుత్వానికి పరిపాలనా ఖర్చులు తగ్గుతాయని, అధికారులు వేధింపు ఉండదని అయన చెప్పారు.

వస్త్రాల వ్యాపారం నుంచి ఈ రిజిస్ట్రేషన్ పన్ను వసూలు ద్వారా ఒక్క వస్త్రాలనుంచే రు. 10 కోట్లు పైనే వస్తుందని, మిగిలిన పొగాకు, పండ్లరస వస్తువులకు వేరుగా పన్ను వసూలు చేయవచ్చునని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

మనీల్ దత్‌కు లోక్‌సభలో ప్రశంసలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ఇటీవల థాంబాయి నుండి అమృతసర్‌కు SC రోజున 'మహాశాంతి పాద యాత్ర'ను పూర్తి చేసిన పార్లమెంటు సభ్యుడు శ్రీ సునీల్‌దత్ మంగళవారం లోక్‌సభలోని అన్ని వర్గాల ప్రశంసలను అందుకున్నాడు.

సభ సమావేశమైన వెంటనే "శాంతి యాత్ర జరిపినందుకు మనం సునీల్‌దత్‌ను అభినందించుదాం" అని ప్రొఫెసర్ మధు దండావతే అన్నాడు.

అయన మాటలను ప్రొఫెసర్ ఎన్.జి. రంగా (కాంగ్రెస్-ఐ), తదితరులు బలపరిచారు.

సభాపతి శ్రీ బలరాం జాఖర్ సభ్యుల తరఫున ఏకీభవిస్తూ సోదరులలో ఇంతటి సైర్యం, అవగాహన కలిగినప్పుడు గొప్ప విప్లవం వస్తుందని అన్నారు. ఒకప్పుడు రాముణ్ణిచిన రామాయణం మనది. ఇప్పుడు 40 అక్షరాల్లో తంగారయారైందిఅనితెల్పారు.

శ్రీ సునీల్‌దత్ సభ్రతగా కిరస్సు నుంచి విరమించి సభ్యుల ప్రశంసలను స్వీకరించారు.

మే 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 21 :

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం మే 4వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఇక్కడ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కౌన్సిల్ హాలులో జరుగుతుంది.

జనతా శాసన సభ్యునిపై దౌర్జన్యం

చిత్తూరుజిల్లా, ఏప్రిల్ 21 :

కర్ణాటక శాసనసభలోని జనతాపార్టీ సభ్యుడు శ్రీ యస్.ఆర్. లక్ష్మయ్యపై ఇక్కడికి సమీపంలోని బేంగవాడి గ్రామంలో కొందరు దాడి చేయడం జరుగుతున్నారు.

చైనా-రష్యా చర్చలు వాయిదా

మాస్కో, ఏప్రిల్ 21 :

సరిహద్దు సంబంధాల పునరుద్ధరణకు చైనా-సోవియట్ మధ్య సోమవారం ఇక్కడ మొదలైన ఏడవ విడత చర్చలు నిర్మాణాత్మకంగా, వ్యవహారపరంగా జరిగినట్లు సోవియట్ అధికార వార్తా సంస్థ 'టాస్' తెలిపింది. కీలకమైన కంపూచియా సమస్యపై ఇరుదేశాల మధ్య ఎందో తేడావున్నట్లు కూడా 'టాస్' తెలిపింది.

అక్టోబరులో చైనా రాజధాని బీజింగ్‌లో తిరిగి చర్చలు జరుగుతాయి. అంతర్జాతీయ సమస్యలపై అవగాహనలో తేడావున్నా, ఈచర్చలు ప్రయోజనకరమని, ఇవి కొనసాగాలని ఇరు దేశాలు భావిస్తున్నట్లు 'టాస్' తెలిపింది.

కంపూచియా సమస్యపై తీవ్ర విభేదాలు వున్నట్టు చైనా వర్గాలు తెలిపాయి. అయితే మొత్తం మీద కొంత ప్రగతి ఉన్నట్టు వారు చెప్పారు.

అయిదుగురి ప్రాణాలు తీసిన కావు సారా

నాగపూర్, ఏప్రిల్ 21 :

ఉత్తర నాగపూర్‌లోని పాంచ్ పవోలీ ప్రాంతంలో గతకొద్ది రోజుల్లో నాటుసారా త్రాగి అయిదుగురు మరణించారు. మరో 8 మంది స్థానిక మెడికల్ కాలేజి హాస్పిటల్లో చేర్చబడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుందని పోలీసులు వెల్లడించారు.

సీతాబాయ్ పుస్తు అనే 50 ఏళ్ళ స్త్రీ సోమవారం నాడు హాస్పిటల్లో చేర్చబడిన గంటసేపట్లో టపాకట్టింది. ఈ స్పిరిట్ త్రాగి వుంటుందని డాక్టర్లు అనుమానిస్తున్నారు. కిషన్ సోమాజీ అనే మరో వ్యక్తి హాస్పిటల్‌కు తీసుకు రాబడిన కొద్దినిమిషాలకే తనువు చాలించాడు.

గత శనివారంనాడు యిదే పద్ధతిలో ముగ్గురు మరణించారు. క్రితంటి జేసవిలో అరడజను మంది యిదే విధంగా చనిపోయారని పోలీసులు వెల్లడించారు.

టెర్రరిస్టులకు మంత్రిమద్దతు

చండీఘర్, ఏప్రిల్ 21 : టెర్రరిస్టులకు అనుకూలంగా పోలీసు,పాలనా యంత్రాంగం పనిలో లోక్యం చేసుకోవడమే గాక, ఈ చర్యను పచ్చిగా సమర్థించుకున్నందుకు రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ ప్రేమ్‌సింగ్ చందూపత్రాను బర్తరఫ్ చేయాలనిపంజాబ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ సి. పి. ఐ. నాయకులు, రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బర్నాలాకు విజ్ఞప్తి చేశారు.

కొందరు పలుకుబడిగల వ్యక్తులు టెర్రరిస్టులకు తోడ్పడుతున్న విషయం అందరికీ తెలుసనీ, సాంఘిక సంస్కరణం పేరిట ఇటీవల టెర్రరిస్టులు అమాయక హత్యాకాండకు పాల్పడుతుంటే అందుకు వారు మద్దతు ఇస్తున్నారని సి. పి. ఐ నాయకులు శ్రీ అవతార్ సింగ్ మల్‌హోత్రా, శ్రీపీయార్ సింగ్ దోని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇలాంటి వారిపట్ల మెతకగా వ్యవహరించడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతున్న విషయం శ్రీ బర్నాలా గుర్తించాలని వారు కోరారు.

ఉత్తమ పంచాయతీలు

హైదరాబాదు, ఏప్రిల్ 21 :

వరంగల్లు జిల్లా మహబూబాబాదు డివిజన్‌లో 1986-87 సంవత్సరంలో ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక జరిగింది. మహబూబాబాదు సమితిలో మహబూబాబాదు గ్రామ పంచాయతీ, గూడూరు సమితిలో తీగంపేణీ గ్రామ పంచాయతీ, మరిపెడసమితిలో పేములపల్లి గ్రామ పంచాయతీలుఎంపికైనాయి వరంగల్లు జిల్లాలో 1985-86లో మహబూబాబాదు గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక జరిగింది.

యువతి ఆత్మహత్య

నాగార్జునసాగర్ దక్షిణ విజయపురిలో శ్రీమతి దనలక్ష్మి (28 సం) క్రిమి సంహారక మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసింది. ఈమె క్రిమిసంహారక మందు త్రాగిన వెంటనే ప్రాణభీతి కల్గి దగ్గరలో ఉన్న తల్లి దగ్గరకు వెళ్ళి తాను ఆత్మహత్య చేసుకొనుటకు క్రిమి సంహారకమందు త్రాగానని చెప్పింది. రాత్రి 10 గం. లకు చిల్‌కాలనీ కమలా నెహ్రూ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం శ్రీమతి దనలక్ష్మిని తీసుకువచ్చారు. అయితే 16వ తేదీ రాత్రి అనుమానాస్పదంగా మరణించింది. 17వ తేదీ మృతదేహం పోస్టుమార్టం చేయబడింది. దక్షిణ విజయపురి పోలీస్ ఇన్‌స్పెక్టర్ కేసు రిజిస్టర్ చేశారు. శ్రీమతి దనలక్ష్మికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమె భర్త ఇరవు ఉన్న కర్షియల్ టాక్స్ చెక్ పోస్టులో అటెండరుగా పని చేస్తున్నారు.

పంచాయతీ వ్యవస్థకే సి. పి. ఐ. ఓటు

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 21 :

గ్రామ పంచాయతీ వ్యవస్థలో మార్పులు చేయడానికి, ప్రాథమిక పాలనాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్ర కమ్యూనిస్టు సమితి తీవ్రంగా వ్యతిరేకించింది.

సోమవారం నుండి ఇక్కడ సమావేశమవుతున్న రాష్ట్ర కమ్యూనిస్టు సమితి మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించిన మూడు ప్రత్యామ్నాయాలలో మూడవదైన ప్రస్తుత పంచాయితీ పద్ధతిని కొనసాగించాలని ఒక తీర్మానంలో సూచించింది.

ప్రాథమిక పరిపాలనాభివృద్ధి కేంద్ర ప్రతిపాదనను రాష్ట్ర ప్రజలు సహించరని ఆ తీర్మానంలో సి.పి.ఐ హెచ్చరించింది. పాలక పక్షం అవసరాలు తీర్చుకోవడానికే ఈ దుష్ట ప్రతిపాదన వచ్చిందని, దీనివల్ల ప్రజాస్వామ్య హక్కులు హరించిపోయి, గ్రామస్థాయిలో స్థానిక పరిపాలన మృగ్యమై నిరంకుశ అధికారులు తమ పెత్తనం చెలాయించగలరని ఆ తీర్మానం వివరించింది.

పంచాయితీల సంఖ్యను తగ్గించాలనే మంత్రివర్గ ఉపసంఘం రెండవ ప్రతిపాదనను కూడా సి.పి.ఐ వ్యతిరేకించింది.

ప్రాథమిక పరిపాలనాభివృద్ధి కేంద్రం ప్రతిపాదనను ప్రజలపై రుద్దాలనే తలంపులోనే ఆ సూచనను మొదటిదిగా ప్రభుత్వం పేర్కొన్నదని, ప్రస్తుత పంచాయితీ పద్ధతి కిందట దశాబ్దాలుగా గ్రామాభ్యుదయం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రజలు ప్రాథమిక పరిపాలనాభివృద్ధి కేంద్రం ప్రతిపాదనను సహించరని సి. పి. ఐ. హెచ్చరించింది,

గ్రామ స్థాయిలో ప్రస్తుత పంచాయితీ వద్దనని పరిరక్షించుకోవడానికి రాజకీయ విభేదాలు విస్మరించి, అన్నివర్గాల వారు కృషిచేయాలనిసి.పి.ఐ. కోరింది. పంచాయితీలను ఎక్కువ నిధులు కేటాయించాలని సి.పి.ఐ. ఆ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

ఉద్యానవన శాఖ అధికారుల సాంకేతిక సదస్సులో పాల్గొన్న వ్యవసాయ మంత్రి శ్రీ అర్. రాజగోపాలరెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఎం. గోపాలకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎ. అప్పారావులను ఈ ఫోటోలో చూడవచ్చును.

వ్యాధుల చికిత్సకు 60 లక్షల డాలర్ల సహాయం

మద్రాసు, ఏప్రిల్ 21 : భారతలో కొన్ని రకాల సాధారణ వ్యాధులను చికిత్స నిమిత్తం వాక్సిన్ అభివృద్ధి లోపం భారత-అమెరికా సంయుక్త కృషి ద్వారా అంతర్జాతీయ అభివృద్ధి ఏజన్సీనుంచి 60 లక్షల అమెరికా డాలర్ల సహాయం అందగలదని అమెరికా ఆరోగ్యమంత్రి శ్రీ బెంజమిన్ విలేఖరులకు తెలిపారు.

ఈ కార్యక్రమానికి అనేక యితర ఏజన్సీలు కూడా సహాయం చేస్తాయని, మలేరియా, బద్దు, క్షయ, కోరింత దగ్గు మున్నగు వ్యాధులకు వాక్సిన్ తయారీ కూడా యీ కార్యక్రమంలో చేరివుంటుందని చెప్పారు.

మొత్తం 60 కార్యక్రమాలకు సంబంధించి ఒక దుసాయిలా లేదగా హాన పత్రంపై తాను, కేంద్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యిటీలు ఢిల్లీలో సంతకాలు చేశామన్నారు.

ప్రజలందరికీ 2000 సం. నాటికి ఆరోగ్య సేవలు అందజేసే ఆశయాలను సాధించడానికి అవసరాలలో సాధ్యపడడానికి రెండు దేశాలు సహకరిస్తాయని, యీ 60 కార్యక్రమం గురించిన పరస్పర సహకారం గురించి వచ్చేనెలలో వచ్చే కొద్ది వారాలలో సంతకాలు జరుగగలదని నమ్మకం వారిది.

ఆరోగ్యరంగంలో రెండు దేశాల మధ్య సహకారం ఎలా సాగుతున్నదో, మచ్చుకు కొన్ని పథకాలు అడుగుతున్నవి. అడుగు పట్టడంగా చూసి సంతృప్తి పడ్డారు. ఈ సహకారం 30 ఏండ్లుగా సాగుతుంది.

మొక్కల పెంపకానికి మార్గదర్శక సూత్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 21.

మొక్కల పెంపకం దాన్లకు మార్గదర్శక సూత్రాలను నిర్దేశిస్తూ జైవిక్ష ఆర్డినెన్సు విషయంలో రాష్ట్రప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని వ్యవసాయ ఉత్పత్తి కమీషనర్, శ్రీ ఎం. గోపాలకృష్ణ వెల్లడించారు.

మొక్కల పెంపకంలో కంట్రోలు పెట్టడం అవసరమని అనుభవంలో తేలిందని ఈ విషయంలో కేంద్రం పంపిన సమానా బిల్లును పరిశీలించి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అయన చెప్పారు.

తెల్గాణ భవన్‌లో సోమవారం నాడు ప్రారంభమైన ఉద్యానశాఖ అధికారుల సాంకేతిక సదస్సుకు అధ్యక్షత వహిస్తూ అయన ఈ విధంగా తెలిపారు. ఉద్యానశాఖ గత కొద్ది సంవత్సరాలుగా మంచి అభివృద్ధిని సాధించిందని అయన అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అర్. రాజగోపాలరెడ్డి సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ మెట్ట వ్యవసాయంలో పరిశోధనలను పెంచి పండ్ల రోటలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలను కోరారు.

మెట్ట ప్రాంతాలలో పండ్లతోటలకు కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాలలో సబ్సిడీ ఇస్తున్నట్లు తాము విన్నవించి రాష్ట్రానికి కూడా సబ్సిడీ రాబట్టుకునేందుకు కృషిచేయాలని అన్నారు.

ఉద్యాన శాఖ విస్తరణ కార్యక్రమానికి స్వస్తి చెప్పి ఉన్న కార్యక్రమాలను పటిష్టం చేసుకోవాలని అయన సంతో ఇచ్చారు. బెంగుళూరులో మాదిరిగా రాష్ట్రంలో కూడా కూరగాయల మార్కెటింగ్‌ను చేపట్టి రైతులను మార్కెట్ దళారీల దోపిడినుంచి కాపాడే విషయమై పరిశీలించాలని ఉద్యాన శాఖను అయన కోరారు.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ. అప్పారావు మాట్లాడుతూ వచ్చే దశాబ్దంలో పండ్ల రోటల పెంపకానికి అత్యంత ప్రాధాన్యత లభించ గలదని చెప్పారు. అందువల్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ రంగంలో పరిశోధనలను పెంచిందని. గత సంవత్సరం 15 పరిశోధన ప్రాజెక్టులను చేపట్టామని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో ఐదు పరిశోధన కేంద్రాలను ప్రారంభించామని చెప్పారు

ఆహార వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ పండ్లతోటల అభివృద్ధికి విస్తృత ప్రణాళికను రూపొందించాలని కోరారు. వర్షపాయ పంటంపల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందువల్ల పండ్లతోటల పెంపకం వైపు మళ్ళాలని వారు ఆలోచిస్తున్నట్లు చెప్పారు. మొదట ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. బాలగురునాథం స్వాగతం చెప్పారు. డాయింట్ డైరెక్టర్ శ్రీ సి.సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

సాయుధపోరాటం:ఫీసింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : గూర్ఖా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు శ్రీ సుభాష్ గీషింగ్ కేంద్ర ప్రభుత్వానికి వ్రాసిన తాజా లేఖలో 'సాయుధ పోరాటం' గురించి మళ్ళీ హెచ్చరించాడు.

హోం శాఖ సహాయ మంత్రి శ్రీ పి. చిదంబరం మంగళవారం నాడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పాడు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పనికట్టుకుని గూర్ఖాల గొంతు నొక్కి వేస్తున్నదని, సాయుధ పోరాటం మినహా వారికి గత్యంతరం లేని స్థితి తెస్తున్నదని శ్రీ గీషింగ్ ఏప్రిల్ 13న వ్రాసిన లేఖలో ఆరోపించినట్టు మంత్రి తెలిపాడు.

అయితే పశ్చిమబెంగాల్ ప్రభుత్వంతో సంప్రదించకుండా గూర్ఖా ఆందోళన గురించి ఎలాంటి చర్య తీసుకోబోమని శ్రీ చిదంబరం సి.పి.ఐ (యం) సభ్యులకు హామీ ఇచ్చారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో 460 బాలెట్ పెట్టెలు ఒక్క ఓటుకూడా లేకుండా తిరిగి వెళ్ళాయని, దార్జిలింగ్ ప్రజలు ప్రత్యేక గూర్ఖా రాష్ట్రం కోరుతున్నారనేందుకు ఇది నిదర్శనమని శ్రీ గీషింగ్ ఈ లేఖలో వ్రాశారట. ఈ అంశం దృష్టిలో వుంచుకుని ప్రస్తుత పరిస్థితిని కేంద్ర సమీక్షించాలని శ్రీ గీషింగ్ వాదించాడు. యావత్తు వ్యవహారం ప్రభుత్వ పరిశీలనలో వున్నందున శ్రీ గీషింగ్ లేఖపై తాను వ్యాఖ్యానించదలచలేదని శ్రీ చిదంబరం అన్నాడు.

దేశాన్ని అస్థవ్యస్తం చేయడానికి జరుగుతున్న ప్రయత్నంలో శ్రీగీషింగ్ హెచ్చరిక కూడా ఒక భాగమని కేంద్రం భావిస్తున్నదా అని శ్రీ వి.పి.సింగ్ సోమవారం నాడుఢిల్లీలో ఒక బహిరంగ సభలో పాల్గొని రక్షణ కొనుగోళ్ళ గురించి తాను తాజా చేసిన ఉత్తర్వులు ప్రభుత్వం కొనసాగిందగందని ఆశిస్తున్నట్టు చెప్పాడు.

శ్రీ వి.పి. సింగ్ వచ్చే ఇప్పటి వరకు వెల్లడించని సమాచారం ఏదైనా వున్నదా! అందువల్లే అయన ఇంతదీమాగా. నిబ్బరంగావున్నారా! అనే అనుమానాలు ఇక్కడ పలువురు కాంగ్రెస్ (ఐ) ప్రముఖుల మనస్సుల్లో మెదలుతున్నాయి. పార్టీనుంచి బహిష్కరింపబడితే స్వంతబలంతో నిలబడగల శక్తి ఏ కాంగ్రెస్ వాదికి వుంది. పార్టీ నుంచి శ్రీ వి.పి.సింగ్‌ను బహిష్కరించాలని పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, పార్టీ కార్య వర్గం సమావేశాల్లో అనేక మంది డిమాండ్ చేశారు. అయినా శ్రీ సింగ్ నడుడు బెడుడు లేకుండా వుండటం పలువురికి బెడుడు పుట్టిస్తున్నది.

పార్టీని, ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టడానికి తాను దర్యాప్తుకుత్తర్వు చేయలేదని,పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ట పెంచడానికి ఇవి రోడ్డుకెక్కాయని శ్రీవి.పి. సింగ్ సోమవారం పునరుద్ఘాటించాడు. ప్రధాని శ్రీ రాజీవ్ గాంధికి ముందుగా తాను చెప్పలేదనే ఆరోపణను కూడా అయన ఖండించాడు.

ఈ రెండు విషయాల్లో శ్రీ సింగ్ మాటలు నిజంకాదని ఎవరూ అనలేక పోయారు. ప్రధాని కూడా లోక్ సభలో తన ప్రకటన సరిదిద్దుకోవాల్సివచ్చింది.

అయితే శ్రీ వి.పి. సింగ్‌పై చర్య తీసుకోవాలనే డిమాండ్ సమసిపోలేదు. శ్రీ సింగ్‌ను తీవ్రంగా విమర్శించిన వారిలో ఒకరైన శ్రీ కల్పనాథ్‌రాయ్ సోమవారంనాడు ప్రధానిని కలసి, స్వీడిష్ రేడియో, 'రాయిటర్' విదేశీ వార్తాసంస్థకు సమాచారం అందించింది శ్రీ వి.పి. సింగ్ అని ఆరోపిస్తూ ఒక లేఖ అందజేశాడు. పంత్రి గా చేసిన రహస్య గోపన ప్రమాణాన్ని ఉల్లంఘించాడని కూడా శ్రీ సింగ్‌ను శ్రీ రాయ్ విమర్శించాడు.

రాజీవ్ ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్న వి. పి. సింగ్ వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:

రక్షణ సామాగ్రి కొనుగోళ్ళ గురించి చెలరేగినదుమారంలో సతమతమవుతున్న శ్రీ రాజీవ్‌గాంధి ప్రభుత్వం మాజీ రక్షణ మంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ అవలంబించిన వైఖరివల్ల కూడ ఆందోళన చెందుతున్నది.

మంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం తాను ఎలాంటి ప్రకటన చేయబోనని, పార్టీకి, ప్రధానికి విధేయుడనని శ్రీ వి. పి. సింగ్ స్పష్టం చేశాడు. అయితేపార్లమెంటులో, బయట అవలంబించిన వైఖరివల్ల ప్రభుత్వాన్ని ఇరకాటంలోపెడ్తున్నది.

శ్రీ వి.పి. సింగ్ ప్రధాని పట్ల తన వైఖరి మార్చుకుని సవాలుగా నిలబడతారా అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో, పార్టీకార్యవర్గ సమావేశంలో దాదాపు వక్తలందరూ ఫెయిర్‌పాక్స్ జర్మన్ జలాంతర్గాముల కొనుగోలు వ్యవహారంలో శ్రీ వి. పి. సింగ్ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. అయితే ఇదేమి లెక్కలెనట్టు శ్రీ వి.పి.సింగ్ సోమవారం నాడుఢిల్లీలో ఒక బహిరంగ సభలో పాల్గొని రక్షణ కొనుగోళ్ళ గురించి తాను తాజా చేసిన ఉత్తర్వులు ప్రభుత్వం కొనసాగిందగందని ఆశిస్తున్నట్టు చెప్పాడు.

శ్రీ వి.పి. సింగ్ వచ్చే ఇప్పటి వరకు వెల్లడించని సమాచారం ఏదైనా వున్నదా! అందువల్లే అయన ఇంతదీమాగా. నిబ్బరంగావున్నారా! అనే అనుమానాలు ఇక్కడ పలువురు కాంగ్రెస్ (ఐ) ప్రముఖుల మనస్సుల్లో మెదలుతున్నాయి. పార్టీనుంచి బహిష్కరింపబడితే స్వంతబలంతో నిలబడగల శక్తి ఏ కాంగ్రెస్ వాదికి వుంది. పార్టీ నుంచి శ్రీ వి.పి.సింగ్‌ను బహిష్కరించాలని పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, పార్టీ కార్య వర్గం సమావేశాల్లో అనేక మంది డిమాండ్ చేశారు. అయినా శ్రీ సింగ్ నడుడు బెడుడు లేకుండా వుండటం పలువురికి బెడుడు పుట్టిస్తున్నది.

పార్టీని, ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టడానికి తాను దర్యాప్తుకుత్తర్వు చేయలేదని,పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ట పెంచడానికి ఇవి రోడ్డుకెక్కాయని శ్రీవి.పి. సింగ్ సోమవారం పునరుద్ఘాటించాడు. ప్రధాని శ్రీ రాజీవ్ గాంధికి ముందుగా తాను చెప్పలేదనే ఆరోపణను కూడా అయన ఖండించాడు.

ఈ రెండు విషయాల్లో శ్రీ సింగ్ మాటలు నిజంకాదని ఎవరూ అనలేక పోయారు. ప్రధాని కూడా లోక్ సభలో తన ప్రకటన సరిదిద్దుకోవాల్సివచ్చింది.

అయితే శ్రీ వి.పి. సింగ్‌పై చర్య తీసుకోవాలనే డిమాండ్ సమసిపోలేదు. శ్రీ సింగ్‌ను తీవ్రంగా విమర్శించిన వారిలో ఒకరైన శ్రీ కల్పనాథ్‌రాయ్ సోమవారంనాడు ప్రధానిని కలసి, స్వీడిష్ రేడియో, 'రాయిటర్' విదేశీ వార్తాసంస్థకు సమాచారం అందించింది శ్రీ వి.పి. సింగ్ అని ఆరోపిస్తూ ఒక లేఖ అందజేశాడు. పంత్రి గా చేసిన రహస్య గోపన ప్రమాణాన్ని ఉల్లంఘించాడని కూడా శ్రీ సింగ్‌ను శ్రీ రాయ్ విమర్శించాడు.

పార్లమెంటరీ దర్యాప్తుకు డిమాండ్

(1 వ పేజి తరువాయి)

పార్లమెంటు సంఘం చేత దర్యాప్తు చేయడానికి కాని ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే దానర్థం ఈ పేడ్ల బైట పెట్టడానికి ప్రభుత్వం భయపడుతున్నదన్న మాట, ఏదో దాచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నదన్నమాట అని అయన ఆరోపించాడు.

ప్రభ్యాత ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ ఎల్. కె. ఝా (కాంగ్రెస్-ఐ) మాట్లాడుతూ పార్లమెంటరీ సంఘం చేత దర్యాప్తు చేయించాలవడం వాస్తవిక దృష్టితో కూడుకున్న డిమాండ్ కాదన్నాడు.

స్వీడిష్ ఆయుధాలకాంట్రాక్టు గురించి తెలుసుకోవాలనుకుంటున్న సమాచారంలో చాలా భాగం విదేశాలలోనే దొరకుతుందని పార్లమెంటు సంఘం ఆ సమాచారాన్ని సంపాదించ లేకపోవచ్చునని అయన తెల్పాడు. ప్రభుత్వాల స్థాయిలో గోప్యం ఉంచే ప్రాతిపదికపై ఏంతో వస్తుసామగ్రి లభిస్తుందని అయన చెప్పాడు. పార్లమెంటు సంఘానికి ఏ ప్రభుత్వం గోప్యంగా

పైరవీకి సహకరించని అధికారికి బదిలీ బెదిరింపు

సూర్యాపేట, ఏప్రిల్ 21 :

సూర్యాపేటలో ఒక టి.డి.పి. కౌన్సిలర్ దుంగుత్తి టి.డి.పి. నాయకుడు మున్సిపల్ పనులకు పైరవీలు ప్రారంభించి దానికి సహకరించని కమిషనర్ శ్రీ రామనారాయణరెడ్డి బదిలీ చేయిస్తానని బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది.

స్థానిక ఎం.ఎల్.ఎ. మున్సిపల్ చైర్మన్ శ్రీ లక్ష్మీకాంతరావు కమిషనర్ను యిక్కడే వుంచాలని ప్రయత్నిస్తున్న తరుణంలో వీరు ఆయనకు బదిలీ చేయించాలని ప్రయత్నిస్తున్నారు. శ్రీ రామనారాయణరెడ్డి బదిలీ అయితే పట్టణ మంచినీటి సమస్య పరిష్కారం మరింత జటిలమవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అసలు సిద్ధిపేటకు బదిలీ అయిన శ్రీ రామనారాయణరెడ్డికి ఎన్నికల కోసం యిక్కడే వుంచారు. ఆయన కృషికి గుర్తించి చైర్మన్ ఆయనను యిక్కడే వుంచాలని ప్రయత్నిస్తుండగా టి.డి.పి. కౌన్సిలర్లు దుంగుత్తి టి.డి.పి. నాయకుడు యిద్దరూ ఆయన లంచాలనీలంకు సహకరించని కారణంగా బదిలీచేయించడానికి ప్రయత్నించడం పట్ల ప్రజలు నివ్వెరపడ తెలుపుతున్నారు. (కం)

అధికార రహస్యాలు పాకిస్తాన్‌కు అందచేసిన మాజీ అధికారి అరెస్ట్

అమృత్‌సర్, ఏప్రిల్ 21 : పాకిస్తాన్‌కు రహస్య సమాచారం అందజేస్తున్నాడన్న ఆరోపణపై ధర్మ సైన్యానికి చెందిన రిటైర్డ్ లెఫ్టినెంట్ కర్నల్ ఎన్.ఎస్. వద్దాను గత రాత్రి అరెస్టు చేశారు.

అధికార రహస్యాల చట్టంక్రింద, విచ్ఛిన్న కార్యకలాపాల నిరోధక చట్టంక్రింద ఆయనపై కేసులు నమోదు చేశారు.

ఇక్కడ ఆయన ఇంటిపై గత రాత్రంతా దాడి జరిగిందని, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి, ఆయుధాలు, ఒక విదేశంలో ఆయనకు సంబంధాలు వున్నట్లు రూపే పత్రాలనో, సైన్యాన్ని నియోగించిన ప్రదేశాలను సూచించే గుర్తులతో అమృత్‌సర్ ప్రాంతం పటాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

వద్దా ఇంటి నుండి స్వాధీనం చేసుకున్న పత్రాలను బట్టి ఆయన పాకిస్తాన్‌కు గూఢచారిగా పనిచేస్తున్నారని, ఆయన అదేరీతిని సమాచారాన్ని అందచేస్తున్నారని తెలుస్తోందని అధికార వర్గాలవారు చెప్పారు.

ఆయన ఇంటిపై దాడిని సీనియర్ పోలీసు, సి.ఆర్.పి. అధికారులు పర్యవేక్షించారు.

సంఘాలు—ఎన్నికలు

మెదక్‌జిల్లా లంబోలు మండల పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం: అధ్యక్షుడు శ్రీ వి.వెంకట క్రిష్ణయ్య, ఉపాధ్యక్షుడు మసూద్ లష్కర్‌ఖాన్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పెంటుబాయి, కార్యదర్శి: పి. సర్వింలు, సంయుక్త కార్యదర్శి: పి. రాధాకృష్ణగౌడ్, క్యాడర్‌వైజ్ ప్రతినిధులు యస్.జి. రమేశ్, అమర్‌శేఖర్ రెడ్డి, స్పెషల్ ఉపాధ్యాయుల ప్రతినిధి శ్రీ రాములు.

నీటి ఎద్దడితో నిలిచిపోయిన రేవనూరు పుశేనయ్య పురుసు

అక్కడ్డ, ఏప్రిల్ 21 :

మెదెంగుంట్ల తాలూకాలోని దేవనూరు గ్రామంలో మహమ్మదీయ ప్రసిద్ధ సిద్ధ పురుషుడు పుశేనయ్య సుమారు 250 సం॥ క్రితం జీవ సమాధి పొందిన మహానీయుడు. యీయన అక్కడ్డ మండలంలోని యస్. లింగం దిన్నె గ్రామంలో సిద్ధి పొందిన దరజీ సీతారామస్వామి శిష్యగణంలోని పరిగణనకు చెందినవాడు. యీయనకు వైశాఖ శుద్ధ పున్నమి అవతరం వచ్చే ప్రతి గురువారం పూజలు జరుగుతవి. గంధం—పురుసు (పుష్పం) జరుగుతుంటేది. పేరాది మంది భక్తులు దూరప్రాంతాల నుంచి వచ్చేవారు.

ప్రకృతికాకి నీరు సమృద్ధిగా వుంచటకు ఒక కుంట వుంటాడు. ఆకుండలో చుక్క నీరు లేక లోపం ఓటలు వారి వుంది. అందుచే భక్తులు పస్తున్నా విషయం తెల్వడంలో స్వామి దర్గాను దర్శించి వెంటనే భక్తులుపెట్టుచున్నారు. బోరు బావులున్నా తగినన్ని నీళ్లరావడం లేదు. భక్తుల కొరకు కుండలో నీళ్లు తేవాలని పక్క పెద్దలు ప్రయత్నించి నీళ్ల తేగల్లు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ గురువారం 16వ తేదీ జరుగవలసిన పురుసు మళ్లీ గురువారం 23వ తేదీ జరపాలని అనుకొంటున్నా, నీటి ఎద్దడిచే పురుసు ఎప్పుడు నిలిచిపోవడం అనేది వినవే లేదని యిది ఏమి కాంహేయదో, ఏమి అరిష్టం రానున్నదో అనేఅలోచనలోని సమస్త్ముల్లైన పెద్దలు వారి ఆవేదన తెల్పుచున్నారు.

రాయబారి భేటి

కలకత్తా, ఏప్రిల్ 21 :

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసును సోవియట్ రాయబారి శ్రీ వి.యన్. కైకోల్ సోమవారంనాడు రాష్ట్ర సచివాలయంలో కలుసుకున్నారు.

శ్రీ కైకోల్ వెంట కాన్సుల్ జనరల్ శ్రీ ఇ.సి. ఇవనోవ్‌కూడా వున్నారు. శ్రీ బసుతో వారు 45 నిముషాలు గడిపారు. కేవలం మర్యాదపూర్వకంగా సమావేశం జరిగినట్టు తెలిసింది.



అమెరికా ఆరోగ్యశాఖమంత్రి డా. టిటస్ అర్. హోవెల్ మాతృదేశపర్యటనలోనున్న మంత్రి శ్రీ సి.వి. నరసింహారావును ఢిల్లీలో కలుసుకున్నారు.

రాజీవ్ ప్రతిష్ఠ దిగజారిపోయిందట

న్యూయార్క్, ఏప్రిల్ 21 :

భారత రక్షణ మంత్రి పదవికి శ్రీ వి.సి. సింగ్ రాజీనామా చేయడాన్ని గురించి, అందుకు దారి తీసిన వివాదాన్ని గురించి అమెరికన్ పత్రికలు విస్తృతంగా ప్రకటించాయి.

ఈ వ్యవహారం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని పెద్ద సంక్షోభంలో పడ చేసిందని అమెరికన్ వ్యాఖ్యాతలలో పెక్కుమంది అభిప్రాయపడ్డారు.

టైమ్ మాగజైన్ తన తాజా సంచికలో ప్రచురించిన కథనం ప్రకారం రాజీవ్‌గాంధీ ఈ వ్యవహారంలో రాజకీయంగా తీవ్రమైన ఇబ్బందిలో పడ్డారట.

స్వచ్ఛమైన వ్యక్తిగా (మిస్టర్ క్లీన్) శ్రీ రాజీవ్‌గాంధీకిగల ప్రతిష్ఠ తీవ్రంగా దిగజారిపోయిందట. రాజీవ్‌గాంధీకి ఆయన త్రప్తుత్వానికి ఈ మంచు పేన, విలో దీన్ని కాలం కొనసాగేట్లు కనిపిస్తున్నదని టైమ్ పత్రిక అభిప్రాయపడింది.

మరో అమెరికన్ మాగజైన్ న్యూస్‌వీక్ దృష్టిలో కొట్టుమిట్టాడుతున్న రాజీవ్‌గాంధీ ప్రభుత్వానికి శ్రీ సింగ్ చేసిన తీవ్రమైన దెబ్బగా పరిణమించవచ్చు, ప్రధాని సమర్థతను, నాయకత్వాన్నేకాక నిజాయితీని సైతం నిగ్గుదేసే వ్యవహారం యిదట.

అయితే ఈ రెండు పత్రికలూ కూడ ప్రధాన మంత్రిని సంప్రదించకుండా శ్రీ సింగ్ రక్షణ కాంట్రాక్టుపై విచారణ ఎలా ప్రకటించారా అన్న ఆశ్చర్యాన్ని ప్రకటించాయి. శ్రీ సింగ్ ఎందుకిలా చేశారన్న విషయాన్ని ఆయన అనుచరులు వివరించ లేకపోయారన్నారని టైమ్ పత్రిక పేర్కొంటోంది.

ప్రధానికి తెలియచేయకముందే శ్రీ సింగ్ విచారణను ఉత్తర్వు చేసినట్లు ప్రకటించటాన్ని టైమ్ మాగజైన్ "వికృత ప్రకటన"గా అభివర్ణించింది

వీరేశ లింగం జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 21 : ఈనెల 16వ తేదీ శ్రీ కందుకూరి వీరేశలింగం జయంతి శ్రీచైతన్య మండలి మనంగా నిర్వహించారు. ఉదయ 8.30 నిముషాంకి టాంక్‌బండ్‌మీద ఉన్న కందుకూరి విగ్రహానికి సంస్థ అధ్యక్షులు వి. యల్. కారద, సంస్థ సభ్యులు పూలమాలలు వేశారు.

సాయంత్రం 6 గం॥ కాచిగూడా వైశ్యాహాస్టలులో పెద్దసభ నిర్వహించి స్వాగతఉపన్యాసంలో అధ్యక్షత వహించిన వి.యల్. కారద మట్లాడుతూ శ్రీరామనవమి, శ్రీకృష్ణ జయంతి ఇన్నిచేల ఇట్టులో భక్తిశ్రద్ధలతో జరుపుకొని, అలాంటి మహామహావైన శ్రీ జాతి ఉద్ధరణకు పాటుపడిన మహానీయుడైన కందుకూరి వారిని మర్చిపోవడం జాతిని నిగ్గుపరచలేని విషయం అని అన్నారు. శ్రీలు వారి ఆశయాలతో మూఢాచారాలు విడనాడి ముందుకు వస్తే తప్ప శ్రీజాతిసంతెళ్ళు తెగవనిఅన్నారు.

ముఖ్యఅతిథిగా వచ్చిన జస్టిస్ అమరేశ్వరి శ్రీలు తమ కష్టనుష్టాలు ధైర్యంగా ముందుకు వచ్చి ఏర్పాటు చేసి తమ హక్కులు వినియోగించుకోవాలని అని అన్నారు. ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన కళాప్రపూర్ణ సి. నారాయణరెడ్డి శ్రీంలో చైతన్యం రావాలని వీరేశలింగంగారు కన్నకలలను ఈ శ్రీ చైతన్యమండలి జరుపుకున్న కార్యక్రమాలు ఈ జరుగుతూ దానికి తార్కాణమే అని అన్నారు.

వీరేశలింగంగారి మీద వచ్చిన అవవాదులపై అక్కిరాజు రమాపతిరావు ఇచ్చిన సరిఅయిన తీర్పుగా వ్రాసిన పుస్తకాన్ని శ్రీ చైతన్య మండలి వారు శ్రీల దాత్యతగా ఆ పుస్తకాన్ని ప్రచురించారు. దీనిని చదగా ఆనకీరాణి ఆవిష్కరించారు. మహిళా సమాజ అధ్యక్షురాలు వి. ప్రభావతి అక్కిరాజు రమాపతిరావు ప్రసంగించారు. కార్యదర్శిని పాతమానిక్కిన్ వందన సమర్పణతో సభ ముగిసింది.

స్మగ్లర్లకు భూతల స్వర్గం పెషావర్

ఇస్లామాబాద్, ఏప్రిల్ 21 : పాకిస్తాన్‌లో పెషావర్ స్మగ్లర్లకు భూతల స్వర్గంగా మారింది. సోవియట్ ఆర్మీ మేటిక్ రైఫిల్ 'కలష్నికోవ్'స్థానంలో యిప్పుడు మద్యం 'వోడ్కా'కోసం ఎగబడుతున్నారు. ఇది రైఫిల్‌కంటె రక్షణ ప్రమాదకరమే తాయిన గిరాకీ దాగానే వున్నది. రష్యాలో తయారైన పదుకులపట్ల మోజు ఎక్కువవుతున్నది. వాటిలో యీ వోడ్కా మరీ ఎక్కువ దిమాండులో వున్నది.

అధ్యాన్నమయిన ప్రమాణంలో వుండే స్థానిక విస్కీ కంటె యీవోడ్కా ధర రెండు మూడు అంచెలు తక్కువగానే వుంటుంది. ఒక లీటరు స్టోవిచ్‌నాయా వోడ్కా రేటు రు. 200.

కొనగోలుదారులు దేరమాడడంపై ధర ఆధారపడివుంటుంది. ఆ స్థాన్ రంగంలో పరిస్థితి కూడా కొంతవరకు కారణంగా చెప్పవచ్చు. అక్కడ నుంచే సరుకును పెషావర్‌కు చేర చేస్తారు. పేరాది ఆఫ్గన్లు స్మగ్లింగ్ కోసం పెషావరును కేంద్రంగా చేసుకున్నారు.

సరిహద్దులో ఆఫ్ఘన్, రష్యన్ సైన్యాలు సంఘర్షణ తీవ్రం చేసినపుడల్లా స్మగ్లింగ్ ప్రధానమార్గాలు మూసి వేస్తారు. దానితో వోడ్కా ధర పెరిగిపోతుంది.

ఈ మార్కెట్ అవకాశాలను సరిగా సద్వినియోగ పరచుకోవడం అసాధ్యం, పెషావరులోని టిడ్డి బజారు పర్తకులు మాత్రమే లెక్కలు వివరాలు చెప్పగలరు. అక్కడ ప్రత్యేకంగా కొన్ని దుకాణాలు నెలకు 5 పేటీలట్లదొప్పున అమ్ముతూ వుంటారు.

వోడ్కా ఎక్కువగా శుక్రవారాలు అమ్ముతారు. ఆరోజు యిక్కడ విక్రాంతినంగా పరిగణిస్తారు. ఇంజనీర్లు, డాక్టర్లు, అధ్యాపకులు, జర్నలిస్టులు ఎక్కువగాకొంటారు.

'పష్యన్' అనేసరు వుంటేచాలు, ఆ సామగ్రిని అనుమానంతో చూస్తారు. పాకిస్తాన్‌లో అఫ్గనిస్తాన్‌లో 'ప్రత్యేక సోవియట్ పర్వినస్' విధాగంవారు వోడ్కాను ఒక రహస్య ఆయుధంగా వుపయోగించి ఇస్లామిక్ పాకిస్తాన్ వునాదులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని జనానికి హెచ్చరికలు అందాయి.

అయితే 'వోడ్కా' అభిమానులు యిలాంటి హెచ్చరికలను అంత తీవ్రంగ పట్టించుకోరు. వారి సంఖ్య పెరుగుతోంది. తమ అభిమాన పానీయానికి 'గోర్బచేవ్' అని పేరు పెట్టుకున్నారు. అయితే యిది అయన పట్ల "అమర్యాద" కాదని స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి అద్భుత పదార్థాన్ని తమకు అందించిన దేశం నాయకుని గౌరవార్థమే అలా వ్యవహరిస్తున్నామని చెపుతున్నారు.

మాండలిక రాజధానులు: మేయర్లసూచన

కలకత్తా, ఏప్రిల్ 21 : "మాండలిక రాజధాని"గా ఏర్పాటును ఆమోదించవలసిందిగా మేయర్ల అఖిల భారత మండలి 23వ వార్షిక సమావేశం శనివారం నాడు కేంద్రాన్ని కోరింది. ఈ రాజధాని అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను, కార్యక్రమాలను అందజేయవలసిందిగా కూడా సమావేశం విజ్ఞప్తి చేసింది.

డాక్టర్ రమేష్ యశ్వంత్ ప్రభు అధ్యక్షతన జరిగిన రెండురోజుల ముగింపు సమావేశంలో ఆమోదింపబడిన ఒక తీర్మానంలో, ఈ రాజధాని వలన భారత ఐక్యత భావనకు దారితీయటమే కాకుండా పాడు జీవన పరిస్థితులను మెరుగుపరచేందుకు నగర పాలనా యంత్రాంగాలను పటిష్టపరచుకోవచ్చునని మేయర్ల మండలి పేర్కొన్నది.

ప్రాంతీయ రాజధాని అనే భావంలో బొంబాయి, బెంగుళూరు, కలకత్తా, హైదరాబాద్, అహమ్మదాబాద్ వంటి మెట్రోపాలిటన్ నగరాల అభివృద్ధికి కేంద్ర సహాయం విషయం పరిశీలించవలసిందిగా సమావేశం విజ్ఞప్తి చేసింది.

పెరిగిపోతున్న పారిశ్రామికీకరణ దృష్ట్యా నగరాలు కోరే వాటిని పరిగణనలోకి తీసుకోవలసిందిగా సమావేశం కేంద్రాన్ని కోరింది.

తూర్పు పాకిస్తాన్ శరణార్థుల విషయాన్ని కలకత్తా నగరపాలకసంస్థ మేయరు ఒక తీర్మానం ద్వారా ప్రవేశపెట్టగా దర్శ అనంతరం దీనిని సమావేశంలో ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

నగరాల ఆదాయానికి ముఖ్యమయిన అక్ట్రాయ్ పన్నును ఎత్తివేయరాదని ఈ సమావేశం తీర్మానించింది. ఈ అక్ట్రాయ్‌ని రద్దు చేసిన రాష్ట్రాలను తిరిగి ప్రవేశపెట్టవలసిందిగా సమావేశం పిలుపునిచ్చింది.

కొన్నిరాష్ట్రాలలోనినగరపాలకసంస్థల ఎన్నికలనుసంబంధించి రగిన ఆదేశాలను రాష్ట్రాలకు జారీ చేయవలసిందిగా కేంద్రాన్ని కోరాలని కూడా సమావేశం తీర్మానించింది.

నగరపాలక సంస్థల ఆర్థిక స్థితిని మెరుగు పరచేందుకు ప్రతి 5 సంవత్సరాలకొక్కసారి రాష్ట్ర మునిసిపల్ ఆర్థిక సంఘాలను నియమించాలని సమావేశం సూచించింది.

వినోదపుపన్ను, ఆస్తిబదలాయింపు పన్ను, వృత్తిపన్ను, అమ్మకపుపన్ను, వాహనాలపై పన్ను మొదలైన మునిసిపల్ పరిధులలో వసూలు అయినవి పాలక సంస్థలకే చెందాలని కూడా సమావేశం సూచన చేసింది.

దేశమంతటా వున్న అన్ని నగర పాలక సంస్థలకు ఒకే విధమైన సమానా దర్శాన్ని చేయవలసిందిగా మేయర్ల సమావేశం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

మండలి అధ్యక్షుడుగా ఎం.ఎస్. సేథి

అఖిలభారత మేయర్ల మండలి కొత్త అధ్యక్షుడిగా ఢిల్లీ మేయరు శ్రీ ఎం.ఎస్. సేథిఎన్నికయ్యారు. శ్రీ సేథికి 15 ఓట్లు రాగా, కలకత్తా మేయరు శ్రీ కమల్ కుమార్‌బసుకు 8 ఓట్లు వచ్చాయి.

తాడిపత్రిలో మౌలిక సేవా శిక్షణ

తాడిపత్రి, ఏప్రిల్ 21 : మౌలిక సేవా పథకం క్రింద దారిద్ర్య పాఠశాలలో యీనెల 13 నుంచి 19 వరకు వెంట జిల్లాగా 60 మంది స్వచ్ఛంద సేవికలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రీ శిశు సంక్షేమం, నిర్బంధ ప్రాథమిక విద్య, పర్యావరణ నియంత్రణ, వయోజన విద్య, పరిసరాల పారిశుద్ధ్యం, మొదలగు అంశాలపై చర్చలు జరిగిందని కమీషనరు శ్రీ రంగయ్య తెలిపారు.

కమ్యూనిటీ అర్గనైజర్లు శ్రీ కృష్ణకాంత్, శ్రీమతి ప్రసన్నలక్ష్మి యీ పథకంవివరాలు వెల్లడించారు. ప్రజలు పుత్సాహంగా పాల్గొనాలని వారుకోరారు.

ఉద్యోగి మృతి

మునిసిపల్ దారికోప్పత పాఠశాలలో రిటైర్డు లనిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీతె శ్రీనివాసాచారి గుండెపోటులో యీ నెల 10వ తేదీన చనిపోయారు. ఆయనకు 56ఏండ్లు. మునిసిపల్ కమీషనరు, కౌన్సిలర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ గౌరవ వందనం వెలిబుచ్చారు.

శ్రీనివాసాచారికి భార్య, నలుగురు కుమార్తెలు, కుమారుడు వున్నారు.

అడిషనల్ చీఫ్ జడ్జి
కం ప్రిన్సిపల్ జడ్జి కోర్టులో
(ఎ.సి.టి & ఎస్.సి.ఇ. కేసులతాలూకు)
O. P. 94 of 1987
Between ;
ఎం. మధుసూదనరావు — వాది.
మరియు
ఇందుకు సంబంధించినవారు
— ప్రతివాదులు

పైన తెల్పిన O.P. విచారణ నిమిత్తం 22-4-87 నాడు ఉ. 10.30 గం॥కు వాయిదా పడివున్నది. విచారణలో పాల్గొనటానికి ఆసక్తిగలవారెవరైనను స్వయంగాగాని లేక వకీలు ద్వారాగాని హాజరువచ్చును.

(కోర్టు ఉత్తర్వులతో)
ఎ. కె. నరసింహారావు
అడ్వకేటు
1.1.230/16/1/, చిక్కడపల్లి
హైదరాబాద్

మున్సిఫ్ కోర్టు తాండూరు, జి॥ రంగారెడ్డి
ఓ.పి. నెం. 2/87
పల్లయ్య s/o పెంటయ్య
R/o చూర్వాడి బజార్, తాండూరు
మరియు 3 ఇతరులు—అర్జీదారులు
మరియు
ఎవరికి సంబంధించినను
—ప్రతివాదులు

ఇందుమూలముగా తెలియపరచడమేమనగా పైన అర్జీదారుల యొక్క తల్లి చెన్నమ్మ 27-1-87 నాడు చనిపోయినదని, మరియు తాము చెన్నమ్మయొక్క వారసులమని, చెన్నమ్మకు రావలసిన డబ్బు తమకు యిప్పమని, వారసత్వపు ధృవీకరణ పత్రము యివ్వమని పై కోర్టులో దరఖాస్తుపెట్టి యున్నారు. అట్టి దరఖాస్తు 28-4-87 నాడు విచారణకై స్వీకరించబడినది. కాబట్టి ఎవరికైనను ఏలాంటి అడీపణలున్నచో పై తేదీన కోర్టులో తెలుపగండ లేని చో ఏకపక్షముగా నిర్ణయించబడును. కోర్టువారి అనుమతితో.

(శ్రీనివాస్‌రెడ్డి)
న్యాయవాది
తాండూరు జి॥ రంగారెడ్డి

మెదక్ జిల్లా కలక్టర్ వారి
కార్యాలయం, సంగారెడ్డి
నోటిఫికేషన్

No. LA 3/706/86 తేది :14-3-87

ఈ క్రింద తెలియజేసిన ఎకరాలు 1.50 గుంటల విస్తీర్ణం లేదా హెచ్చుతగ్గులోగల భూమి ప్రజోపయోగం నిమిత్తం అనగా హరిజనుల మరియు బలహీనుల యిండ్ల స్థలముల కొరకు అవసరమై వున్నదని జిల్లా కలెక్టర్, మెదక్ జిల్లా, సంగారెడ్డి వారిచే భూసేకరణ చట్టం యొక్క 6వ సెక్షన్ క్రింద ప్రకటిస్తున్నాడు. మరియు అదే చట్టం యొక్క 3, మరియు 7 సెక్షన్‌లక్రింద కలెక్టరు యొక్క విధులను నిర్వహించవలసిందిగా మండల రెవెన్యూ అధికారిని మున్సూరు (ఎల్.ఎ.వో)ను యిందు మూలంగా నియమిస్తూ, చట్టంలోని 17 సెక్షన్‌యొక్క సబ్‌సెక్షన్ (1)(2), క్రింద సదరు భూములను సేకరించుటకు పుత్తర్వులు తీసుకోవలసిందిగా ఆదేశించారు. అంతేకాకుండా చట్టంలోని 9(1) సెక్షన్‌నందు పుదహరించిన నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి 15 రోజులు దాటిన తక్షణం సదరు భూమిని స్వాధీనపరచుకోవలసిందిగాకూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం/జిల్లా కలక్టర్, మెదక్ జిల్లా, సంగారెడ్డి వారు ఆదేశిస్తున్నారు.

ఈ భూమికి చెందిన ప్లాను మండల రెవెన్యూ అధికారి, మున్సూరు, (ఎల్.ఎ.ఓ) వారి కార్యాలయంలో వుంచబడింది. దానిని ఏ పనిరోజునైనా ఆఫీసు పనివేళల్లో తనిఖీ చేసికొనవచ్చును.

జిల్లా : మెదక్ మండలం : మున్సూరు
గ్రామం : కరపగుత్తి (బోడుప్ల తాండ)

సై. పట్టా	ఎవరికి చెందినది	విస్తీర్ణం
4/37/అ	శ్రీ బోడుప్ల తరక్రి సింగ్	ఎ. 1.50 గుం

[సం] మహ్మద్ షఫీకుజ్ జమాన్
జిల్లా కలెక్టర్, మెదక్,సంగారెడ్డివద్ద
తెలుగు సమాచారం Ro. No. 1702/Adl/C2/87

మెదక్ జిల్లా కలెక్టర్ వారి
కార్యాలయం, సంగారెడ్డి
నోటిఫికేషన్

నెం. LA3/1450/85 తేది. 14-3-87

మెదక్ జిల్లాలోని రామాయంపేట పంచాయతీసమితి, చేగుంట మండలం, చేగుంట గ్రామంలోగల యీ క్రింద షెడ్యూలునందు తెలిపిన భూమి హరిజనులు దళితులు/ఎస్‌టిలు మరియు ఇతరులకు యిండ్లస్థలముల నిమిత్తం అత్యవసరంగా అవసరమైనదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టం 38 ద్వారా సవరింపబడిన విధంగా వుండే 1894 భూసేకరణ చట్టం 1లోని సెక్షన్ 4 (1) లోని నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టరు వారు మండల రెవెన్యూ అధికారి, చేగుంట (భూసేకరణ అధికారి)ని, వారి సిబ్బంది మరియు పనివారిని చట్టంలోని 4 (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకోవాల్సిందిగా ఆదేశించారు.

అదే చట్టంలో సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టర్ సంగారెడ్డివారు చట్టంలోని 5—ఎ సెక్షన్ క్రింద కలెక్టర్ యొక్క విధులను నిర్వహించవల్సిందిగా మండల రెవెన్యూ అధికారి చేగుంట (భూసేకరణ అధికారి) మెదక్ జిల్లా హెడ్‌క్వార్టర్స్ సంగారెడ్డి వారిని నియమిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా : మెదక్ మండలం : చేగుంట గ్రామం : చేగుంట

మెట్ట పట్టా	ఎవరికి చెందినది	విస్తీర్ణము
76/1	గాండ్ల క్రిష్టయ్య, తండ్రి లింగయ్య (మరణించిరి) మరియు గండా రాజలింగం, తండ్రి రాజప్ప	
	మొత్తం	1-00 ఎకరాలు

[సం] మహ్మద్ షఫీకుజ్ జమాన్
జిల్లా కలెక్టర్, మెదక్‌జిల్లా
తెలుగు సమాచారం Ro. No. 1702/Adl/C2/87

మెదక్ జిల్లా కలెక్టర్ వారి
కార్యాలయం, సంగారెడ్డి
నోటిఫికేషన్

నెం. LA3/70/87 తేది. 26-2-87

మెదక్ జిల్లాలోని పదాశివపేట పంచాయతి సమితి, మునపల్లి మండలం గాన్లపల్లి గ్రామంలోగల యీ క్రింద షెడ్యూలునందు తెలిపిన భూమి హరిజనులు దళితులు/ఎస్.టి.లు మరియు ఇతరులకు యిండ్లస్థలముల నిమిత్తం అత్యవసరంగా అవసరమైనదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టం 38 ద్వారా సవరింపబడినవిధంగా వుండే 1894 భూసేకరణ చట్టం 1లోని సెక్షన్ 4(1) లోని నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టర్ వారు మండల రెవెన్యూ అధికారి, మునపల్లి (భూసేకరణ అధికారి) ని, వారిసిబ్బంది మరియు పనివారిని చట్టంలోని 4(2) సెక్షన్‌ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకోవాల్సిందిగా ఆదేశించారు.

అదే చట్టంలో సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/జిల్లా కలెక్టర్ మెదక్, సంగారెడ్డివారు చట్టంలోని 5—ఎ సెక్షన్ క్రింద కలెక్టర్ యొక్క విధులను నిర్వహించవల్సిందిగా మండల రెవెన్యూఅధికారి మునపల్లి (భూసేకరణ అధికారి) మెదక్‌జిల్లా హెడ్‌క్వార్టర్స్ సంగారెడ్డి వారిని నియమిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా : మెదక్ మండలం : మునపల్లి గ్రామం : గాన్లపల్లి

సై.పట్టాఎస్.నెం.	ఎవరికి చెందినది	విస్తీర్ణం
237/1	1. బాలయ్య తండ్రి భూమయ్య	1-20 ఎకరాలు
237/2	2. కామయ్య తండ్రి భూమయ్య	1-20 ..
237/3	3. భూంయ్య తండ్రి భూమయ్య	1-20 ..
	మొత్తం	4-20 ..

[సం] మహ్మద్ షఫీకుజ్ జమాన్
జిల్లా కలెక్టర్, మెదక్,సంగారెడ్డివద్ద
తెలుగు సమాచారం Ro. No. 1702/Adl/C2/87

మీ ఉద్యోగులకు సంబంధించిన వార్షిక జీతపు రిటర్న్‌లను సకాలంలో దాఖలు చేయండి

యజమానులారా

ఏప్రిల్ 30వ తేదీ
గుర్తుంచుకోవలసిన
ఆదాయపు పన్ను తేదీ

1986-87 ఆర్థిక సంవత్సరంలో మీ ఉద్యోగస్తులకు చెల్లించిన వేతనాలు, దాని నుంచి మినహాయించిన పన్నుకు చెందిన వార్షిక రిటర్న్‌ను దాఖలు చేయడానికి ఆఖరి తేది 1987 ఏప్రిల్ 30.

ఆదాయం పన్ను చట్టం 1961 సెక్షన్ 206 క్రిందుగా ఈ రిటర్న్‌ను ఫారమ్ నెం. 24 లో దాఖలు చేయాలి. అన్ని ఆదాయపు పన్ను కార్యాలయాల కౌంటర్లలోను ఈ ఫారాలు లభిస్తాయి.

ఈ నియమాన్ని ఉల్లంఘించినప్పుడు, ప్రతిరోజు ఆలస్యానికి జరిమానా రూ. 10/- వరకు పడవచ్చు.

ధృవీకరణ క్రమంగా జరగడానికి వీలుగా వేతనాల నుంచి మూలంలో పన్నును మినహాయించి ప్రభుత్వ ఖాతాలో జమచేసిన పన్ను చలాన్ ఫోటో కాపీలను జతపరచాలి.

ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్,
డైరెక్టరేట్ ఆఫ్ ఇన్స్పెక్షన్
(రిసర్చ్, స్టాటిస్టిక్స్ & పబ్లిక్ రిలేషన్స్)
న్యూఢిల్లీ—110001

davp 87/17

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సెయనునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

బహిరంగ చర్చ మంచిది

ముందు అమెరికా సంయుక్తరాష్ట్రాలకిచెందిన ఫెయిర్ ఫాక్స్ అపరాధ పరిశోధన కంపెనీ, ఆ తరువాత పశ్చిమ జర్మనీలోని జలాంతర్గాములని తయారుచేసే సంస్థ, ఇప్పుడు స్వీడెన్ ఆయుధాలు సరఫరాచేసే బోఫోర్స్ సంస్థ-వీటితాలూకు వార్తలు భారతదేశంలో పెద్ద సంచలనాన్నే తీసుకువచ్చాయి. ఇది ఆశ్చర్యం కలిగించేట్టుగానే ఉంటుంది. (కనీసం కొందరికి) జీప్ వాహనాలు, రవాణానౌకలు, హిమాలయ ప్రాంతంలో భారతీయ సైనికులకి అవసరమయ్యే సరంజామా-వీటికి సంబంధించిన అపవాదులు ఇంతకిముందు చెలరేగాయి. కొన్ని పెద్ద పత్రికలలో అక్రమాలు ఎన్నో జరిగినట్లు ఆరోపణలు రాగా విచారణలు సయితం జరిగాయి. రాజకీయవాదుల విషయంలో ఆరోపణలకి కొదువలేదు. విచారణలూ ఏవో జరుగుతూనే ఉంటాయి. చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖులు పెద్ద మొత్తాలమీద పన్నులు ఎగగొట్టినట్లు వార్తలు రాకపోలేదు. వారిలో కొందరు ఎన్నికలకి నిలబడి గొప్పగా గెలవకుండానూ ఉండలేదు. పాతవాటి సంగతి అలాగఉంచి ఇటీవలి కాలంలో సంభవించిన వాటిని కొన్నిటిని గురించి ఆలోచిస్తే సుంకాల చెల్లింపు విషయంలో, పన్నులు కట్టటం విషయంలో అక్రమాలుఅనతగినవి జరిగాయని ఊహించక తప్పటం లేదు. ఒకప్పుడు ప్రకాశం పంతులుగారిమీద, శ్రీ మొరార్జీ దేశాయిమీద వచ్చిన అపనిందలని వీటితో పోల్చి చూసినట్లయితే ఆశ్చర్యం కలిగి తీరుతుంది. శ్రీ అబ్దుల్ రెహమాన్ అంతూలే ధర్మనిధులకోసం తాతా కంపెనీలతో సహా తక్కిన వాటివద్ద చందాలు వసూలుచేశారన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ సక్లేచా కుమారుడిమీద ఏవో ఆరోపణలు వచ్చాయి. అంతకిముందు ద్రా.ము.క. నాయకుడు శ్రీ కరుణానిధి ఒక విచారణకి గురిఅయ్యారు. ఈ మధ్య వినపడే అంకెలన్నీ కోట్లమీదనే ఉంటున్నాయి! వీటన్నిటివలన వివిధ ప్రముఖులు ఎన్నికలలో ఎంతవరకు ఓడిపోయారనటానికి వీలు ఉంటుంది? ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశంలో ప్రజా జీవితంగా వర్ణించబడేదానిలో లంచగొండితనం వర్ధిల్లటం జన సామాన్యంలో కాని ఇతర వర్గాలలోకాని పెద్దగా ఆశ్చర్యం కలిగించటంలేదు.

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ఫెయిర్ ఫాక్స్ హెచ్.డి.డబుల్యు, బోఫోర్స్ సంస్థలకి సంబంధించిన ఆరోపణల ఫలితంగా బాగా విమర్శకి గురి అవుతున్నారు. అసలు వింత ఏమిటంటే-వీటికీ దేశంలోని రెండుపెద్ద వాణిజ్య సంస్థల మధ్య తగవులుకీ సంబంధం ఉన్నదని అనేవారే ఎక్కువగా కనపడుతున్నారు. ఎలాగ జరిగిందోకాని రాష్ట్రపతి-ప్రధాన మంత్రులమధ్య పేచీలుకూడా వీటితో ముడిపడ్డట్లు తోస్తుంది. ఫెయిర్‌ఫాక్స్ వ్యవహారంమీద చర్చ తగ్గింది. పశ్చిమజర్మనీ సంస్థ తాలూకు సమాచారం బయటపడవలసి ఉన్నది. స్వీడెన్‌లో నిజమయిన వామపక్షమనతగినదే అధికారంలో ఉన్నది. ఆ దేశంలో ప్రజాభిప్రాయం బరువు చాలాఎక్కువ. బోఫోర్స్ సంస్థ నోబెల్ పారితోషిక సంస్థలలో ఒకటిట. అయితే, ఇది స్థానిక నిబంధనలు కొన్నిటికి వ్యతిరేకంగా ఇరాన్ వగయిరా దేశాలతో వ్యాపారం చేస్తోందిట. ఇటువంటి సంస్థ అక్రమాలకి పాటుపడటంలో ఆశ్చర్యం ఏమిఉండగలదు? భారతదేశం ప్రతినిధులు ఎవరయినా కొందరు దీనితో లాలూచీ పడినా వింతఏమిటి? తప్పు ఎవరుచేసినా ఒప్పు కాదేమోకాని ఈ సందర్భంలో అమెరికా గూఢచారి సంస్థ సి.ఐ.ఎ. తెచ్చుకున్న పేరుని గురించి ఆలోచించటంలో మాత్రం తప్పులేదు.

ఇది అ.సం.రా.తో స్నేహంగా ఉండే విదేశీ రాజకీయవాదుల పతనానికే కృషిచేస్తుందన్న కీర్తిని ఆర్జించుకున్నది. స్వీడెన్, భారత్ ప్రభుత్వాలు ఏమి అంటున్నా సరే హాంకాంగ్‌లో ఉన్న స్వీడెన్ రేడియోవిలేకరి బోఫోర్స్ బేరంలో భారతదేశం ప్రతినిధి వాటా పుచ్చుకున్నారని నొక్కి చెబుతున్నారు. నిజానిజాలు నిరూపించేది ఎవరు? ఇంత జరిగిన తరువాత ఎవరి మాటలు ఎవరు నమ్ముతారు? శ్రీ నిక్సన్‌మీద అప్పటిలో వచ్చిన ఆరోపణలని భారతదేశంలో కొందరు పెద్దవారిమీద వచ్చిన ఆరోపణలతో పోల్చి చూసినట్టయితే అవి అంత పెద్దవిగా తోచకపోవచ్చు. అలక్ష్యానికి దండనఏమిటి? అలాగే ఔదాస్యం అక్రమాలు చేసేవారికి తోడ్పడకుండా ఉంటుందా? ఏదిఏమయినా రహస్యంకన్నా బహిరంగంగా చర్చ జరగటమే మంచిది.

దినఫలం

గంటల సంఖ్యాంగం

శ్రీ ప్రభవనామ సం. వైశాఖమాసం బ. : నవమి. బుధవారం

1987 వ సం. ఏప్రిలు 22 : బుధవారం బ. నవమి : ప. 12.41 శ్రవణం : ప. 08.11. వజ్జం : ప. 12.0 మొదలు 01.32 వరకు.

1987 వ సం. ఏప్రిలు 23 : గురువారం. బ. దశమి ప. 10.56 ధనిష్ట ఉ. 07-08 వజ్జం : ప. 02.06 మొదలు 03-39 వరకు.

22-4-1987 బుధవారం

శక సం. 1909 - వైశాఖం-2

మేషం: మిత్రులలో గోష్ఠి, వ్యాపార అనుకూలం, అదాటు పుండు వృద్ధి అందే కనీసం రాబడినప్పైకం అయినా అందుపుంది. గ్రహాంతరి.

వృషభం: క్రొత్తవారి పరిచయం ఏర్పడుతుంది. సుఖశాంతులకు ఆలవాలం. బంధువులతో శుభకార్య చర్చలు అధికారమందు వృద్ధి, నూతనోత్సాహం.

మిథునం: ఉత్తమ ఫలదాయక దినం, రవి గ్రహానుకూల్యత గలదు. ప్రతిభ రాణిస్తుంది. నూతన వ్యక్తులు దావనకు వస్తారు.

కర్కాటకం: ఆదాయమున్నది. ఒకానొక వ్యవహార విషయంలో శక్తి వంచన లేక పాటుపడి విజయం సాధిస్తారు. మాటకు విలువ పెరుగుతుంది.

సింహం: అన్నివిధాల అనుకూలం. మాటకు విలువ పెరగటం గమనింపదగిన అంశం. కృషియందు లోపం లేకుండే మీకు రావలసిన డబ్బు అందుతుంది.

కన్య: విద్యార్థులకు [illegible] చేకూరుతుంది. వ్యాపారస్థులకు అనుకూలం. మీ యందు జనం పెట్టుకున్న నమ్మకం, కావలసిన అన్ని హంగులూ ఉంటాయి.

తుల: నిరుద్యోగులు ప్రయత్నం చేయుదురు, విద్యా నిమిత్త చెంప చేయుదురు. రాజకీయంగా ఒక మార్గం అనుకూలంగాదు. [illegible] లోపం రాదు.

వృశ్చికం: శ్రీఘ్రపని ఫలితాలు రావచ్చు. పరిచయమైన వారివల్ల, అనుభవమైన వారివల్ల, గ్రహాంతరి. ఉత్తరులు సన్నిహితం అవుతుంది.

ధనుస్సు: ఎవరేమనుకున్నా మీరు యిచ్చింపితేలేదు. వ్యాపారాన్ని పెంచే ప్రయత్నం చేయుంత. "శని" బాధ ఉన్నందున భాగస్థులలో మీకు కలసి రాదు.

మకరం: అనుకూల వాతావరణ వింటారు. రావలసిన డబ్బునుగూర్చిన మంచి మాట వింటారు. ఉపయోగకరమైన సహవాసం ఏర్పడుతుంది.

కుంభం: అధికారవర్గం కలసి మెలుస్తారు. శుభ ప్రస్తావనలుంటాయి. వివిధ రంగాలలో మీ ప్రజ్ఞ వికసించే మార్గమున్నది. వ్యాపారాన మేరే అధిక లాభాలు గ్రహించి మెలగండి.

మీనం: అనవసర వ్యక్తుల పరిచయం. భిన్నవర్గాలతో అనవసర పోరాటం, స్తోత్ర పాఠకులుగాదవ, సుఖంగా నెరవేరవలసిన వ్యవహారం సమస్యగా పరిణమించటం గ్రహిస్తారు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



అసలు కథ నడిపిందెవరో మరి?

ఇప్పుడైతే అందరూ ఫెయిర్ ఫాక్స్ అని అంటున్నారు కాని ఇంతకు ముందు మాత్రం ప్రతి ఒక్కరూ రాష్ట్రపతి, ప్రధాన మంత్రి మధ్య నడచిన స్పర్ధల గురించే మాట్లాడేవారు.

రాష్ట్రపతి రాసిన లేఖలోని అంశాలు కొన్ని పత్రికలవారికి ఎలా అందాయో అంతు బట్టని విషయంగా ఉంది. ఈ వ్యవహారంలో ప్రస్తుతం అధికారంలో ఉంటున్న కేంద్రప్రభుత్వ పార్టీ అయిన కాంగ్రెస్ (ఐ) కి కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ సీతారామ్ కేసరి హస్తముందన్నట్లు కొన్ని పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి.

అంతేకాదు రాష్ట్రపతి లేఖలోని అంశాలు బయటపడేముందు శ్రీ సీతారామ్ కేసరి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల అధిపతి అయిన శ్రీ రామ్‌నాథ్ గోయెంకాను కలుసుకున్నట్లు కూడా పుకార్లు పుట్టాయి.

అయితే శ్రీ కేసరి మాత్రం నిబ్బరంగా ఉన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రిల మధ్యన నడుస్తోందని విశ్వాసించబడుతున్న వివాదానికీ తనకూ ఎట్టి సంబంధం లేదని ఈయన స్పష్టంగా చెబుతున్నారు. పోతే ఈయన గొయెంకా అనే పేరుగల ఒకపాతమిత్రుడిని కలుసుకొనడంవల్ల, ఆ గొయెంకా శ్రీ రామ్‌నాథ్ గొయెంకాయే అని అనుకొని కొన్ని పత్రికలు పొరపడి ఉండవచ్చునని పరిశీలకుల అభిప్రాయం.

'కామెడీ ఆఫ్ ఎర్రర్స్' అనుకొని కొట్టి పారేయనిదాకా కూడా వీలులేదని మరికొంతమంది అంటున్నారు. మొత్తంమీద నిజానిజాల మాట ఎలా ఉన్నా శ్రీ కేసరి మాత్రం నలుగురి దృష్టిలో పడటం వల్ల ఏం జరుగుతుందీ అన్నది ఎదురు చూడవలసిందే కాని ఊహించేది మాత్రంకాదు,

ఫించన్ పెంపుదల

అయ్యా, 1-1-86నుండి పెంచలు పించన్‌దార్లకిచ్చే కడుపు భత్యంపెంచుతామని, మరియు 300/ తక్కువ గాకుండా పించన్ గూడా ఇచ్చెదమని 86డిశంబరు నెలలో జెప్పబడినప్పటికీ, ఫుమాదు 4నెలలు దాటినప్పటికీ, ఇంతవరకేమీ డబ్బు యివ్వనేలేదు. కాని ఈ చెప్పిన పెంపుదల దృష్ట్యా ధరలు మాత్రం అప్పుడే పెరిగి కూర్చున్నాయి. వైద్యసహాయముగూడా ఇస్తామన్నారు గాని ఇంతవరకేమీ లేదు. అయితే 1-4-85వ తేదీన గాని ఆ తరువాతగాని 15 ఏండ్లు గడచినవారికే అమ్ముకున్న పించన్ మరురాయిస్తామన్న నిర్ణయం 70కి పైనక రీదైన వారికి విడుగుదాటుగా పరిణమించింది. ఇంతకూ ఇచ్చే డబ్బు పించన్ దార్లసొంత సొమ్మేగాని ప్రభుత్వ దయగలిగి ఇచ్చే సహాయమేమీ గాదు. రాష్ట్రంలో ఈ మరురాయిచ్చే పద్ధతి కొన్ని సంవత్సరాలుగా అమలులోనున్నది.

వి. నారాయణమూర్తి, బాలాజీపీఠి, తిరుపతి.

కలం - స్నేహం

అయ్యా, నాపేరు యస్. సాయిబాబు బి.ఏ. ఫైనల్ ఇయర్ చదువుచున్నాను. నా హాబీలు వాలీబాల్, కబడ్డీ, ప్రకృతి ఆరాధన, రేడియో వినటం, పత్రికలకు లెటర్సు వ్రాయటం నాకు సరదా కలం స్నేహం కోరుకొంటాను.

యస్. సాయిబాబు, మంగంద, గన్నవరం మండలము, 533 224

కేంద్రం మిధ్య

అయ్యా, శ్రీ ఎన్టీఆర్ "కేంద్రం మిధ్య" అన్నారు. ఇక్కడ కేంద్రం అంటే, కేంద్రప్రభుత్వమని వివరణ. రాజ్యాంగంలో పేర్కొన్న కేంద్రం "మిధ్య"కాదు కాని, కేంద్రంలో ఉన్న కాంగ్రే ప్రభుత్వం మాత్రం నిజంగానే మిధ్యగానే వ్యవహరిస్తుంది. కాంగ్రే పరిపాలన తీరుతెన్నులను బట్టి, ఇదివరికైనా అలా అనిపిస్తూంది. లోగడ పార్టీమారాలా వంటి వారే అన్నారు. అప్పుడేమి రభస జరగలేదు. కేంద్రంలో ఉన్న ఏ పార్టీ ప్రభుత్వమైనారాజ్యాంగసూత్రాలకనుగుణ్యంగా చిత్తశుద్ధితో, నీతినియమాలతో వ్యవహరించనప్పుడు కేంద్రం నిజంగానే మిధ్య అవుతుంది. గత నంజప్పెండ్లను ండి కాంగ్రెసు ప్రభుత్వం, మధ్యంగా ప్రస్తుత కాంగ్రే ప్రభుత్వం తన ప్రవర్తనా సరళితో కేంద్రాన్ని మిధ్యగానేలయాడుచేసింది. కేంద్రంలో ప్రభుత్వముండి కూడా లేనట్టుగానే వుంది. (రాజ్యాంగం ప్రకారం) అటువంటప్పుడు, "కేంద్రం మిధ్య" అని ఎవరైనా అనుకున్నా, అనినా అది ఎంతమాత్రం తప్పుకాదు. విజ్ఞులైనవాడు సరిగాఅర్థంచేసుకోవాలి, అందుకు కేంద్రంలోని కాంగ్రేప్రభుత్వాన్నే నిందించారి. ఏ ఎన్టీఆర్‌నో,పార్టీమారాలానో లేదా ఇంకొకరెవరినో నిందించి, ఏం ప్రయోజనం?

సరగడ సూర్యరాజు రెడ్డి, 9-60-103, గణపతిరావువీధి, కొత్తపేట, విజయవాడ.

లేఖలు

కలం స్నేహం

అయ్యా ప్రకృతిఆరాధనకలంస్నేహం చేయడం, పుస్తకాలు చదవడం హాబీలుగా నాకు కలం స్నేహం చేయాలని ఉంది.

ఎ. శంకరరావు బి. యస్. సి. (ప్రథమ) దాకలివారి పేట, రామాలయం వద్ద, చీరాల - 522212

భాష్యమా?

అయ్యా,పర్చిమగోదావరిజిల్లాఏడవతరగతికామన్స్‌పరీక్షలో 7వతరగతివిద్యార్థులు పేపరులో మూడుస్టోరీలూ నాన్‌డిటైల్ ఇచ్చారు. పెట్స్‌పుస్తకంలోనివి ఒక్కటి కూడా ఈయలేదు. ఇది పద్ధతికాదు. రెండు పాఠ్యపుస్తకాలలోనివి ఒకటి నాన్‌డిటయిల్‌లోనివి ఈయాలి. ఈ విధంగా కాకుండా ఇచ్చుట వలన, సాధారణంగా పేపరు ఈయగానే చదవకుండా ఆత్మస్థైర్యం తెచ్చుకొనే విద్యార్థులకు మొన్న పేపరు చాలా నిరాశ, నిస్పృహలకు లోను చేసింది. మనో స్థైర్యం తెచ్చుకున్న విద్యార్థులు తరువాత మిగిలిన పేపరును ఉత్సాహంగా వ్రాయలేకపోయినారు. ఈ విధంగా పనివారిమనసులో ఆడుకొనే వారిని నిరాశ నిస్పృహలకు లోను చేయుట అధికారులకు భావ్యమా?

ఎమ్. సూర్యదాల, టీచర్, పెంటపాడు(ప.గో).

న్యాయం చేయండి

అయ్యా, మా గ్రామంలో సుమారుగా 3వేల జనాభా ఉంటుంది. మా ఎలిమెంటరీ స్కూలులో 1వ తరగతినుండి 5వ తరగతివరకు సుమారు 150మంది విద్యార్థులు చదువుకొనుచున్నారు. ఈ పాఠశాలా నెలకొల్పి సుమారు 40సం॥రాలు అవుతుంది. ఈ స్కూలుయందు ప్రక్కన విద్యార్థులు ఆటకొనుటకు ఆట స్థలము ఉన్నది. ఆ స్థలములో 4, 5 సం॥రాల నుండి గేదెలను కట్టుచున్నాడు. మరియు ఒకప్రక్క గడ్డివాములు, వేరొకప్రక్క పెంట వేయుచున్నాడు. పిల్లలు ఆడుకొనుటకు గేదెలు గడ్డి ఆటంకముగా ఉన్నవి. మరియు వారి ఆరోగ్యమునకు హానికరముగా ఉన్నవి.నేటి దాంలేకదా దేవటి పాడులు కాని ఈ విషయాన్ని స్థానిక అధికార్లు కాని, గ్రామ పెద్దలుకాని, సర్పంచ్ గాని పట్టించుకొనుటలేదు. ఉపాధ్యాయులు అడిగితే వారిని బెదిరిస్తున్నారు.

జంపన వెంకట కృష్ణంరాజు, పురిలింక, అత్రియపురం మండలం. (తూ॥గో॥).

విద్యుత్ కొరత, కోత

అయ్యా, 86డిసెంబరులోనే విద్యుత్ కొరత యేర్పడిందని బోర్డువాడు తెలిపినప్పుడు, ఎన్నికలు చాలా ముఖ్యమనగన అని పూర్తి అయ్యేవరకు కోత మొదలు పెట్టవద్దని ప్రభుత్వము అదేశాలిచ్చుట కడు విచారకరము. రోజూ కొన్ని గంటలు విద్యుత్ ఆపివేస్తూ 10-3-87 తరువాత కోత మొదలు పెట్టాడు. ఇల్యాసుమాదు నెల రోజులు చేసిన తదుదాత విషయం పత్రికలలోకి వచ్చింది.

కాని డిసెంబరులోనే మన పొడుగు రాష్ట్రంను మరికొంత పవడ ఇమ్మని అడిగి, మన ధర్మాల్ కేంద్రాలలో గూడ ఎక్కువ పవడ తయారికి ఆదేశాలిచ్చి ఉంటే బాగుండేది. ఇప్పుడు కోత మొదలు పెట్టాక ప్రజలకు ఇబ్బందులు తప్పవు గదా?

పి.నారాయణమూర్తి, 17-5-331 బలిజవీధి, తిరుపతి - 517501,

శ్రీరామనవమి

అయ్యా. ఆంధ్ర ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న "శ్రీరామ నవమి భద్రాచలంలో జరిగే కళ్యాణము మరియు 60 సం॥కు పచ్చ శ్రీరామ పట్టాభిషేక" ఉత్సవాన్ని టి. వి. లో చూపకల్గుతాము అనుకునే వాళ్ళకి నిరాశ కలిగించారు. ఆంధ్రులకు పుణ్యమైన శ్రీరామనవమి, శ్రీ శైలంలో జరిగే శివరాత్రి ఉత్సవాన్ని ఇక నుంచైనా టి. వి. లో డైరక్ట్ టెలికాస్టు చెయ్యవలసినదిగా కోరుచున్నాను.

భవిరిశెట్టి చిదంబరరావు. 3.216. బంటుమిల్లిరోడ్డు, గుడివాడ-521301

వద్దు!

వద్దు వద్దు ఓటు వేయ
వద్దే వద్దోయిరన్నా
హద్దుతప్పు వారికియ
నన్నా చెబ్రాయ్చురన్నా ॥వ॥

ఉన్న పార్టి టికెట్టియ-
కున్న దాన్ని చెడ్డజేర్చి
చేరు పార్టీ టికటుగోరు
విశ్వాస మాయకులకు ॥వ॥

వేషాలు యెన్నో వేసి
చేసేవని నున్నజేసి
ఆసబెట్టి ప్రజలను- ఆ
యాసములో దోచువాళ్ళు॥
కొద్దే వద్దన్న ఓటు

ప్రజాస్వామ్య మందు యెన్ను
ప్రజలమాట విన్నారింది.
పదవికొరకు గడ్డి గరచు
స్వాద్దంకెయ్యొద్దు ఓటు ॥వద్దు॥

నాయకుడయే రాజ
కీయము వాడైన గాక
చేయగలుగు పని లొక్కటి
చేయలేనివాడ్కి ఓటు ॥వద్దు॥
ఎన్నికల ముందెతప్ప
యెన్నడైన కానరాని
లంచమిచ్చి ఓటునడుగు
వంచకులకు వద్దువద్దు ॥వద్దు॥

ఇంటి వాళ్ళకెల్ల పదవు
లంటగట్టి ప్రజలపైన
పెత్తనం బుచేస్తు స్వార్థ
మెత్తుకొనే హీనులకు ॥వ॥

గతము నేవ గలిగి ప్రజా
హితము కొరకు రాజకీయ
నిద్దాంతమునందు క్రియా
నిద్దున కెయ్యాలి ఓటు ॥

గాదిరాజు పాల్యూడు. 4-11-6, మహాబూబునగరం.

సింగిల్ విండో విధానం

నేడు సహకార రంగంలో వున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరపతి వ్యవస్థలు నష్టాలు ఈదిలో వుండి, కొత్తగా రైతాంగానికి రుణ సౌకర్యం అందించే శక్తి ఏర్పడాలన్నా, దీర్ఘకాలిక, స్వల్పకాలిక పరపతి వ్యవస్థలను ఏకం చేయటమే సింగిల్ విండో విధానము. 1975 సం॥లో డాక్టరు హజరీ అధ్యక్షతన కమిటి, 1981 సం॥లో శ్రీ వి. శివరామన్ కమిటీ సహకార రంగంలో దీర్ఘకాల, స్వల్పకాల సంస్థలను ఏకం చేయటానికి సిఫార్సులు చేసినవి.

మన రాష్ట్ర ప్రభుత్వం సహకార వ్యవస్థ పని తీరు, పరపతి విధానంలో మౌలికమైన మార్పులను పరిశీలించటానికి 1983 సం॥లో ఒక కమిటీని నియమించినది. 1983 సం॥ లోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకమునకు రూపకల్పనచేసి, కేంద్ర ప్రభుత్వ ఆమోదంకోసం పంపినది. 1964సం॥ నాటి సహకార చట్టంలో సవరణచేసి, ఈ నూతన"సింగిల్ విండో" విధానాన్ని 1987 సం॥ జనవరి నెలలో శాసన సభలో ప్రవేశపెట్టి, ఆమోదించటంతో మన రాష్ట్రంలో సహకార రంగంలో "నూతన ప్రయోగం"ఆరంభము కాబోతున్నది. ఈ విధానం ద్వారా రైతులకు కావలసిన దీర్ఘకాల, స్వల్పకాల పరపతి ఋణాలతోపాటు, వారికి అవసరమైన మార్కెటింగు సేవలు, ఎరువులు,విత్తనాలు వ్యవసాయ పనిముట్లు మొ॥గు అన్ని సౌకర్యములు ఒకే ప్రాంగణములో ఏర్పాటు చేయటమే ఈ పద్ధతి యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఈ ప్రయోగం వలన సహకార వ్యవస్థ నిర్మాణంలో మౌలికమైన మార్పులు జరిగినాయి. నేడు రాష్ట్ర స్థాయిలోవున్న "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంకు" రెండుకలసి నూతనంగా రాష్ట్రస్థాయిలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ-గ్రామీణాభివృద్ధి సహకార బ్యాంకు (ఆప్కాబ్)"గా ఏర్పడుతుంది, జిల్లాస్థాయిలో వున్న జిల్లా సహకార కేంద్రబ్యాంకులు, తాలూకా స్థాయిలో వున్న వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు విలీనం అయ్యి, నూతనంగా "జిల్లా వ్యవసాయ-గ్రామీణాభివృద్ధి సహకార బ్యాంకులుగా (డిస్కోబ్యాంక్)" ఏర్పడుతాయి. ఈ సహకార పరపతివ్యవస్థకు పునాదులైన, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను, కొన్ని విలీనంచేసి కొన్నింటిని రద్దుచేస్తారు. నేడు రాష్ట్రంలోవున్న 6,500 పరపతి సంఘాలను పునర్ వ్యవస్థీకరించి,కొత్త ప్రమాణాల ప్రకారం 5-10గ్రామాలకు, 10,000- 20,000జనాభాకు, 4000 హెక్టార్ల పంటపొలాలకు లేదా 30-40 లక్షం రూపాయల వ్యాపార పరిమాణానికి తగినట్లుగా ఒక్కొక్క ప్రాథమికసంఘం ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన ఈ సంఘం ద్వారా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఋణాలతోపాటు, రైతాంగానికి అవసరమైన మార్కెటింగు సేవలుపంటి కార్యకలాపాలు, ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు,నిత్యావసరవస్తువులుఏర్పాటు చేయవలసిన బాధ్యత ఏర్పడుతుంది. ఈ నూతన ప్రయోగంవలన గ్రామాల స్థాయిలో ప్రాథమిక పరపతిసంఘాలు జిల్లా స్థాయిలో "డిస్కోబ్యాంక్"లు, రాష్ట్రస్థాయిలో "ఆప్కాబ్"గా రూపొందుతాయి.

సింగిల్‌విండో క్రింద సహకార సంఘాల విలీనం కారణంగా ఉద్యోగులు నష్టాలు వెరసి 55కోట్ల రూపాయలు దాకా వుంటుందని రాష్ట్రప్రభుత్వము ప్రకటించినది. స్వల్పకాల పరపతి సంస్థలకు అయ్యేఖర్చులు తక్కువగా వుండి, లాభదాయకంగా వున్నాయి. దీర్ఘకాల పరపతిని మంజూరు చేసే "ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి బ్యాంకులలో" దాదాపు 70 శాతము నష్టాలలో ప్రేలాడుతున్నాయి. ఈ విధంగా నష్టాలు వున్న "ప్రాథమిక భూమి అభివృద్ధి బ్యాంకులను." జిల్లా స్థాయిలో వున్న "కేంద్ర సహకార బ్యాంకులలో" విలీనం చేసి, నూతనంగా ఏర్పడే "డిస్కోబ్యాంక్"కు నష్టాలు కూడా బదలీగాక తప్పదు. దాని వలన జిల్లా స్థాయిలో ఏర్పడిన "వ్యవసాయ- గ్రామీణాభివృద్ధి సహకార బ్యాంకులు" కొత్తగా డబ్బు సౌకర్యము మంజూరు చేసే శక్తి తక్కువగా వుంటాయి. మెరుగుగా వున్న స్వల్పకాల పరపతి వ్యవస్థను, నష్టాలు కలిగిన దీర్ఘకాలిక పరపతి వ్యవస్థలో విలీనం చేసినట్లయితే, సింగిల్ విండో విధానం ద్వారా మనము ఆశించిన ప్రయోజనము పొందగలమా అనే ఆలోచన రావటానికి అవకాశం వున్నది.

అంగలకుదిటి

నాగవీరభద్రాచారి

ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

సర్గ - 35

బాలార్కాభముఖో బాలో
బాలార్క ఇవ మూర్తిమాన్
గ్రహీతుకామో బాలార్కం
ప్లవతేఽంబరమధ్యగః 24

బాలసూర్యుని కెదురుగా వెళుతూన్న బాలుడు అచ్చంగా బాలసూర్యుడులాగే ఉన్నాడు. ఆ సూర్యుణ్ణి పట్టుకోవానికి గగనరంగాన సాగుతున్నాడు.

ఏతస్మిన్ ప్లవమానేతు
శిఖరాపే హనూమతి
దేవదానవ యక్షాణాం
విస్మయ స్సుమహా నభూత్ 25

బాల్యచేష్టగా బాలాంజనేయుడు అలా అంబరాన దాటుతూ వెళ్ళడంచూసి దేవదానవ యక్షులు మహాశ్చర్యభరితులయారు.

నాప్యేవం వేగవాన్ వాయుః
గరుడోవా మనస్తథ
యథాయం వాయుపుత్రస్తు
క్రమతేఽంబరముత్తమమ్ 26

అనంతమయిన అంబరాన దాటుతూ వెళ్ళుతూన్న యీతికువునకు వేగములో వాయువుగాని గరుడుగాని మనస్సుగాని సమానంకావు.

యదితావచ్ఛిశోరస్య
శీఘ్రతా గతి విక్రమః
యౌవనం బలమాసాద్య
కథం వేగో భవిష్యతి 27

ఇంత చిన్నారివయసులోనే యింత గమనశక్తి కలవాడు. పెరిగి యువకుడైతే గమనవేగం ఎలా వుంటుందో కదా! అని అనుకున్నాడు

(సశేషం)

(గత సంచిక తరువాయి)

పయన మెచటి కోయీ!

సైకో థ్రిలర్

చిన్నకోట సుశీలాదేవి

47 ప్చ్... చిన్నప్పట్నించీ తలనొప్పికూడా ఎరగదు. సన్నగావున్నా తన శరీరం ఉక్కులా వుండేది.

"పైకి సుకుమారంగా కనిపిస్తావ్‌గానీ- నీది ఐలే గట్టి శరీరంరా..." తన క్లాస్‌మేట్స్ అభినందించారొకసారి.

మనోరమ ఇచ్చిన షాక్‌తో మొదటిసారిగా నెలరోజులు జ్వరం తెచ్చుకుని మంచం ఎక్కాడు.

అప్పట్నించీ తన శరీరంలో అనారోగ్యమనే రాక్షసుడు ప్రవేశించాడు. తనలోని మనిషిని కొద్దికొద్దిగా చంపి తినసాగాడు.

వచ్చే సోమవారంతో రాక్షసుడు తనమీద పూర్తివిజయాన్ని సాధిస్తాడు.

తనలోని మనిషిని పూర్తిగా చంపేస్తాడు.

ప్రసాద్- మనస్సుని మంచుముక్కల మధ్య నుంచి నొక్కినట్లు... అనుభూతి చెందాడు.

శరీరం నిలువెల్లా జలదరించింది.

తన జీవితం అప్పుడే అంతమయిపోతుందా?

ఏ అనుభవం పొందకుండానే...

అందరికీ దూరమై ఒంటరిగా... ఈవూళ్ళో-తన జీవితం రాలిపోతుందా!"

బాధ- దుఃఖం కానీ భావమేదో మనస్సుని పూపేయసాగింది!

కళ్ళు మూసుకుని- చాలాసేపు అలాగే పడుకుండిపోయాడు!

పక్కింట్లో గడియారం ఎనిమిదిగంటలు కొడుతుండగా- స్పృహలోకి వచ్చాడు, పులికిపడుతూ లేచి కూర్చున్నాడు.

గబగబా తయారయి- బయటికి వచ్చాడు ప్రసాద్!

వరండాలో- ఎప్పటిలా ఇల్లుగలాయన కనబడలేదు, శాంతి వాళ్ళ వాటా కూడా నిశ్శబ్దంగా వుంది.

అది కొంత ఆశ్చర్యం కలిగించినా- పైమయిపోయిందనే తొందరలో ఆ విషయాలేమీ పట్టించుకోకుండా- వడివడిగా బస్సుస్టాండు దగ్గరికొచ్చాడు.

యదాప్రకారం అక్కడ పెద్ద క్యూ వుంది.

ప్రసాద్ తన ముందున్న మనుషులపేపు చూశాడు, శాంతి కన్పించలేదు.

వాచీ చూసుకున్నాడు!

ఆమె వచ్చే టైము దాటిందికూడా!.

ఎందుకు రాలేదో!

నిన్నకూడా రాలేదు- బహుశ ఆ అమ్మాయికి ఒంట్లో బాగాలేదేమో?

ఇంట్లో పని... ఆఫీసు పని... ఇంత చిన్నవయస్సులో విశ్రాంతి నెడుగని శ్రమ చేస్తోంటే ఆరోగ్యం చెడిపోక ఏమవుతుంది?

ఆమె జ్వరంతో మంచంలో పడుకుని వుంటుంది. కనీసం పంపిచ్చేవాళ్లు కూడా ఎవరూ వుండరు!

ఒక్కసారి తను వెళ్ళిచూస్తా?...

తన ఆలోచనలకు నవ్వు వచ్చింది. ప్రసాద్‌కి ఒక్కొక్కసారి తన మనస్థితి చాలా చిత్రంగా తోస్తుంది.

అందరికంటే ఆలోచిస్తుంటాడు. ఎవరన్నా బాధపడుతోంటే మనస్సెందుకో విలవిలవాడిపోతుంది. ఎవరన్నా కన్నీళ్లు పెట్టుకుంటే చూడలేడు.

చిన్నప్పట్నించీ తన మనస్సు అంతే... ఈ మధ్య కొంతకాలం కరడు కట్టింది కానీ... మళ్ళీ ఇప్పుడు యదాస్థితికి వచ్చింది.

[ఇంకావుంది]



షూటింగు ప్రారంభ సన్నివేశం

దాసరి, రాఘవ ప్రారంభించిన యం. యస్. ఆర్ట్ మూవీస్ కొత్త చిత్రం

"తరంగిణి" చిత్రాన్ని నిర్మించిన శ్రీ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి మరో సంచలన కథాచిత్రాన్ని శ్రీ కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఏప్రిల్ 10న హైదరాబాదులో ప్రారంభించారు.

ముహూర్తపు షాట్‌లో హీరోయిన్ జీవిత పాల్గొన్నారు. డా॥ దాసరి క్లాప్, నిర్మాత కె. రాఘవ స్విచ్‌ చేశారు.

20 రోజుల షెడ్యూలు

ఏప్రిల్ 10 నుంచి 30 వరకు జరిగే ఒకే షెడ్యూలులో ఈ చిత్రాన్ని పూర్తి చేస్తున్నట్లు శ్రీ కోడి రామకృష్ణ చెప్పారు.

(మాటలు). సత్యం (సంగీతం), కె. యస్. హరి (కెమెరా)

రాజశేఖర్, జీవితలతోబాటు హైదరాబాదులో స్థిరనివాసం ఏర్పరచుకొన్న స్థానిక కళాకారులు ముఖ్యపాత్రలను పోషించగలరని తెలుస్తోంది.

—శ్రీనివాస్

సినిమా వార్తలు

ఈ చిత్రానికి పనిచేస్తున్న సాంకేతికవర్గం

మర్రెమాం (పాటలు), గణేష్‌పాత్రో

అవసరమయితే తప్ప ఎండలో తిరగకండి!

ధార్వాడ్, ఏప్రిల్ 21 : పాత్పరీ పురం మరియు వరసర ప్రాంతాల్లో ఎండలు తీవ్రంగా కాస్తున్నాయి. రోడ్లు దావాపు నిర్మానుష్యం అవుతున్నాయి. ఏప్రిల్ నెల మొదట్లోనే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే మే నెలలో ఇంకా ఎంత వేడిమి భరించవలసి వస్తుందోనని పట్టణ ప్రజలు ముఖ్యంగా వృద్ధులు కలవర పడుతున్నారు. ఈ వేసవివేడికి పడిపోయిన తట్టుకునేందుకు ప్రముఖ వైద్యులు డాక్టర్ యాళ్ళ వివేక్ కొన్ని సూచనలు చెప్పారు.

మొదటగా అత్యవసరమైతే తప్ప మండుటెండలో బయటకు వెళ్లరాదు. పలుచని కాటన్ దుస్తులు ధరించాలి. రోజుకి రెండుసార్లు చల్లనినీళ్ల స్నానం మంచిది. మంచినీళ్లు మామూలుకంటే ఎక్కువ రోజుకి 4 నుండి 6 గ్లాసులు అవసరంగా త్రాగాలని చెప్పారు. కొద్దిగా తప్పకుండా పన్నగంట. నిమ్మరసం కూడా ఎండలో మంచిది. ఇవి చమటద్వారా మన శరీరం కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తాయి. అలాగే దంటి పిల్లలకు గ్లూకోజ్, ఉప్పు కలిపిన మంచినీళ్ళు అరారా పట్టవచ్చును.

వడదెబ్బ గురించి చెప్తూ డా॥ వివేక్, వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరంముందుగా చాలా వేడెక్కిపోయి, భూమి 105 డిగ్రీల పాదన హీటవలన చేరుతుంది. వాంతులు అయి స్పృహతప్పి పోతుందని, ఇదివరకు ప్రమాదకరమైన పరిస్థితి అని తెలియజేశారు. ఇట్టివారున్నచో ముందు రోగిశరీరాన్ని చల్లని నీళ్లలోగాని, ఐసు ముక్కలలోగాని పడవాలని పై కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఎండ వేడిమి నుండి, వడదెబ్బనుండి కాపాడుకొనవచ్చునని ఆయన అన్నారు. (వి)

పేలేరు కళాశాలలో ఎన్.సి.సి. దినోత్సవం

పేలేరు, ఏప్రిల్ 21 : : ఇక్కడి పట్టుకర్ర సంజీవరాంఖ డిగ్రీ కళాశాలలో కాలేజి సేవా పథకం వార్షికోత్సవం జరిగింది. ఈ సమావేశానికి చిత్తూరుజిల్లా పశాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి.వి. శ్రీనాథరెడ్డి అధ్యక్షత వహించారు.

తొలుత కళాశాల ప్రిన్సిపాల్ యం. ఎస్. జగన్నాథరావు స్వాగతం పలికారు. కళాశాల జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటరమణప్ప విద్యార్థిని, విద్యార్థులు చేసిన సేవలను గురించి ఎన్. ఎస్. ఎస్. అళయాలను గురించి చెప్పారు.

వాలంటీర్లు శ్రీ వి. చంద్రశేఖర్, శ్రీ పి. ప్యారూఖాన్, శ్రీ వి. ప్రసన్నకారద, శ్రీ ఎస్. సయ్యద్‌హుసా, శ్రీ రెడ్డప్ప, శ్రీ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, శ్రీ ఎస్. వెంకట్రామయ్య వారి అనుభవాలను వివరించారు.

పీలేరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డా॥ కె. వెంకట్రామయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతి ప్రదానం చేశారు. జి. వెంకట్రామయ్య వందన సమర్పణ చేశారు.

ఉదయం కంభంవారిపల్లె పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. అబ్దుల్ రహూఫ్ ఎస్. ఎస్. ఎస్. పతాకం ఆవిష్కరించారు. రాత్రి పీలేరు మయూరీ థ్రేడర్స్ వారిచే "శవం పారిపోయింది" అను నాటకం ప్రదర్శింపబడింది. (క)

జిన్నూరు కాన్వెంటు ద్వితీయ వార్షికోత్సవం

పాంకొట్లు, ఏప్రిల్ 21 : బడియల్ ఎడ్యుకేషనల్ అకాడమి ఆధ్వర్యంలో జిన్నూరు బడియల్ కాన్వెంటు ద్వితీయ వార్షికోత్సవం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు, తల్లి దండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ఆధ్యాత్మిక తత్వవేత్త శ్రీ భూపరిరాజు వెంకట లక్ష్మీనరసింహరాజు అధ్యక్షత వహిస్తూ కాన్వెంటు అభివృద్ధికి కారకులైన కాన్వెంట్ నిర్వాహకులు శ్రీ ఎ.వి. సుబ్బారావును అభినందించారు. ప్రిన్సిపాల్ కుమారి పి. పద్మావతి విద్యార్థుల అభివృద్ధి నరళిని వివరీకరించారు. తల్లి దండ్రుల తరపున శ్రీ బ.సత్యనారాయణ, శ్రీ ఏన్. సోలమన్‌రాజు, శ్రీ పి. కోటేశ్వరరావు మొదలగువారు ప్రసంగించారు.

కాన్వెంటు నిర్వాహకులు శ్రీ ఏ. వి. సుబ్బారావు తొలుత స్వాగతం పలికి, చివర వందన సమర్పణ చేశారు. డా॥ కె. రామారావు పాఠశాల పనకాన్ని అవిష్కరించారు. సాయంకాలం శ్రీ భూపతిరాజు వెంకట లక్ష్మీనరసింహరాజు కాన్వెంటు గ్రంథాలయానికి. కాన్వెంటు ఎంబ్లమ్‌కు ప్రారంభోత్సవం సందర్భంలో మాట్లాడుతూ, విద్యజ్ఞానపునికి జ్ఞానాన్ని, శాంతి, సౌఖ్యాన్ని కలుగజేస్తుందని, ఉద్బోధించారు. అధ్యక్షులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. (క)

భారతీయ ప్రజా సంబంధాలు

ఏప్రిల్ 21 న ప్రథమ "జాతీయ ప్రజా సంబంధాల దినోత్సవం" జరుపుకోబడుతోంది. 1968లో సరిగ్గా ఇదే రోజున మన దేశంలోని ప్రజా సంబంధ వృత్తిదారులు మొట్టమొదటి సారిగా న్యూఢిల్లీలో "ప్రథమ అఖిల భారత ప్రజా సంబంధాల సదస్సు"లో సమావేశమయ్యారు. ఏప్రిల్ 21 భారతదేశంలోని ప్రజా సంబంధాల ఉన్నత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ తగిన రోజు. ఒక సంస్థకి దానిలో సంబంధముంటే ప్రజలకి మధ్య సదవగాహన, కలిగించి సంస్థ ఆశయాలు, పేరులు లేదా ఉత్పత్తులకు ప్రాచుర్యం లభించ చేయడమే ప్రజా సంబంధాలుగా చెప్పవచ్చు. ప్రజా సంబంధాలకు మనదేశంలో 19 సంవత్సరాల ప్రాయం.

"ఆర్థిక దారిద్ర్యాన్ని రూపుమాపాలంటే ముందు సమాజపు దారిద్ర్యాన్ని రూపుమాపాల్సి వుంటుందని" ఒక ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రజ్ఞుడు సూచించాడు.

ఈనాడు ప్రజా సంబంధాలు ఎక్కువగా పట్టణ ప్రాంతాలకే పరిమితమై వుంది. గ్రామస్థాయికి ఇది విస్తరించే అవకాశమూ, వాతావరణం ఉజ్వలంగా కనిపిస్తోంది.

నేటి ప్రజా సంబంధాల పరిస్థితి పురోగమిస్తుంది.

ప్రజా సంబంధాల వృత్తిలో వున్న వారికోసం 1958లో జాతీయస్థాయిలో భారత ప్రజా సంబంధాల సంఘం స్థాపించబడింది. భారత ప్రజా సంబంధాల సంఘం చండీఘర్ నుంచికొచ్చిన వరకు 12 ప్రాంతీయ విభాగాల్లో విస్తరించి వుంది. వీటిలో మొత్తం 2 వేల 5 వందల మంది సభ్యులున్నారు.

ఈ దేశంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ప్రజా సంబంధాల వృత్తి చేపట్టిన హోదాలోనూ దాదాపు లక్షకు మించి వుంది. వారంతా ప్రజా సమాచార వ్యాప్తికి తమ వంతు బాధ్యతగా ఎంచుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఈ రంగంలో చేరేందుకు అనేక మంది అభ్యర్థులవుతున్నారు.

ప్రజా సంబంధాల వృత్తి చాలా క్లిష్టమైన దశను అధిగమిస్తోంది. ముఖ్యంగా మూడు ఇబ్బందులు ఈ వృత్తిని ఏడుక్కుంటున్నాయి. అవి వృత్తి పరంగా ప్రావీణ్యత లోపించడం, ప్రజా సంబంధాల పట్ల వృత్తి విద్య కడువడం, మేనేజిమెంటులో ప్రజా సంబంధాల పాత్ర పట్లా సరైన అవగాహన లేక పోవడం. ఏ వృత్తి అయినా వికసించాలంటే దానికి తగిన అధ్యయనం చాలా అవసరం.

నిత్యం మార్పు చెందే సమాచార సరళిని ప్రజా సంబంధాలు అనుసరిస్తూ వుండాలి.

తక్షణ సమాచారం, తక్షణ క్లుప్తీకరణ, తక్షణ అభిప్రాయ సేకరణ, తక్షణ నిర్ణయాలు, ఇవి నేటి, రేపటి సమాజానికి అవసరాలు. ఈ కార్యక్రమం ప్రజా సంబంధ వృత్తి వారికి బృహత్తర బాధ్యతగా నిలిచింది.

విజయవంతమైన ప్రజా సంబంధాలకు ఈ కింది పంచసూత్రాలు దాగి పనిచేస్తాయి.

(1) మేనేజిమెంటుకి ప్రజాసంబంధాల పాత్రపట్ల సరైన అవగాహన కలిగించడం.

(2) విశ్వ విద్యాలయ స్థాయిలో ప్రజా సంబంధాల పట్ల వృత్తి విద్య పెంపొందించడం.

(3) ప్రజా సంబంధాల సాహిత్యాన్ని అధికంగా ఉత్పత్తిచేయడం.

(4) ప్రజా సంబంధాల పరంగా పరిశోధన నిర్వహించడం.

(5) భారత ప్రజా సంబంధాల సంఘాన్ని జాతీయ ఉపాధిమండలిగా తీర్చిదిద్దడం.

—సి. వి. నరసింహారెడ్డి

చిత్రకళాతరంగిణి

వారోత్సవాలలో నృత్యోత్సవాలు

విజయవాడ వైశ్యాడిపిటరు 324 వైశ్య వారోత్సవాల సందర్భంగా సాగి అలరించబడేవాలు. ఈ నాట్య ప్రకారంలో భాగంగా కుమారి సుజాత వీణపై సదరంగం "సంతకు పుట్టిన పుత్రుడు", సదరుపన్ను రాగంలో ఒక కీర్తన వాలించి ప్రేక్షకులను అలరించారు. చిరంజీవి సౌమ్య "సంతకు పుత్రే", "అదేటి మాయా". జానపద నృత్యాలు. చిరంజీవి బి. వి. సరోజ వైశ్యే రిజర్వేషన్‌పై "పదాలాలేపం". చిరంజీవి యామిని చిత్రాంగోలో బిచేనందుకు ఎంతగానో ప్రేక్షకుల నాకట్టుకున్నాయి. డి.ఆర్.యస్. శ్రీ రాజారావు వైశ్యే స్కూల్పు విద్యార్థి విద్యార్థినుల ప్రదర్శనలను చెప్పి ప్రధానోపాధ్యాయులయిన శ్రీ పరమేశ్వరాచారి, శ్రీ గోపాలకృష్ణ, శ్రీ కృష్ణకుమార్ అతుకలా చేయి రూపాయలు, పాల్గొన్న కళాకారులు కుమారి సుజాత (వీణ) చిరంజీవి సౌమ్యలకు పరుసగా రు.300, రు.500 లను ప్రోత్సాహక బహుమతులందజేశారు. శ్రీ వి. దాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రమాచౌదరి నృత్యహేల

నాదసుధార్ణవుని రాగసుధలు

శ్రీ అన్నవరపుపాడ స్థానిక సద్గుడు సంగీత నభవారి నెలవారీ కార్యక్రమములో సుమధుర రాగసుధలను పరిపించి, రసజ్ఞ ప్రేక్షక హృదయాలలో పన్నీటి జల్లులు తీర్చిదిద్దారు. కానడ (వర్ణం), మలహరి (పంచమాతంగ). సామ (అన్నపూర్ణే విశాలాక్షి), ధన్యాసి (గురుని బొగడతరమా, స్వీయరచన). కళ్యాణి (నను ప్రోవమని చెప్పవే). మధ్యమావతి (పాలించు రామాక్షి)లను వినిపించి తమ పాండిత్య ప్రకర్షను ప్రత్యక్షరంగా చూపారు. శ్రీ వీణా నారాయణరావు (వయలిన్) [illegible] వత్తరంలో [illegible] రాల హైదరాబాదులో [illegible] ఉదయం. అతనుకుమార్ [illegible] లను (మృదంగం) [illegible] ప్రశంసనీయం. శ్రీ [illegible] పుటంపై లయగుడుపు నడిపించి. వీనిపించి అలరింపజేశారు.

రమాచౌదరి నృత్యహేల

"రసతరంగిణి" అధ్యాపక [illegible] ఉమం నృత్యాలు కన్నులపండువగావించగా, కుమారి [illegible] సుహారాగానం దృశ్య, శ్రవణానందం మధ్య పొంతన చవర్చలేకపోయింది. సంవత్సరంలో శ్రమిస్తం ఇద్దరికలయిన యువ కళాకారుల ప్రోత్సాహిస్తున్న అధ్యక్షులు శ్రీ డి.యస్.ఆర్. ఆంజనేయులు అభినందనీయులు. శ్రీ శాస్త్రి స్వాగతం పలుకగా, శ్రీ ఆంజనేయులు మెమెంటోనందజేశారు.

కౌండిన్యస

కుమారి సుజాత వీణానాదం

వక్కిలేరు వంతెన గతి ఇంతేనా ?

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 21 : ఆళ్లగడ్డవద్ద వక్కిలేరుపై ఉన్న వంతెన చాలా ఇరుకుగా ఉంది, బస్సులు, లారీలు వెళ్లడానికే సరిపోవడం లేదనీ, ఇక దీనిపై ఎవరైనా నడిచి వెళ్ళాలి లేనే లేదనీ, దీనిని వెడల్పు చేయాలనీ తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పోచను రామిరెడ్డి విజ్ఞప్తి చేసారు.

ఆయన తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

కర్నూలు జిల్లాలో ఆళ్ళగడ్డ పట్టణం ఒక ముఖ్యమైన వ్యాపార కేంద్రం - పూర్వం నుండి తాలూకా కేంద్రం - ప్రస్తుతం మండల కేంద్రం. ఈటి నుకు దగ్గరగా వక్కిలేరుపై దాదాపు 50 సంవత్సరాల క్రితం ఒకఇరుకైనవంతెన నిర్మించబడింది. అ నాటికి ఈ వంతెనపై ఒక ఆళ్లగడ్డ అహోబిలం రోడ్డు ప్రయాణాలు తప్ప ఇంకే ప్రయాణాలు జరిగేవి కావు.

ఈ మధ్యకాలంలో ఆళ్లగడ్డ నుండి దుద్రవరం, ఆళ్లగడ్డ నుండి నర్సాపురం అలమూరు మీదుగా చాగలమర్రి, ఆళ్లగడ్డ నుండి చందలూరు రోడ్డు నిర్మించబడినాయి. ఈ మధ్యనే పచకండ్ల ఓబులం వల్లె మీదుగా బాచేపల్లె అహోబిలంవరకు ఇంకొక రోడ్డు నిర్మాణంలో వుంది. ఈ అన్ని రోడ్లనుండి లారీలు, బస్సులు ఈ వంతెన మీదుగానే ఆళ్లగడ్డ చేరుకోవాల్సి వుంటుంది.

ఇరుకైన ఈ వంతెనపై బస్సుగాని లారీగాని వస్తే మనుషులు ఎదురుగా నడిచి వెళ్ళడం చాలా కష్టంగా వుంది. ప్రతి 15 నిమిషాలకు ఒక లారీయో, బస్సో ప్రయాణం చేయాల్సివస్తున్నది.

ఈ బస్సులు లారీలే గాక ట్రాక్టర్లు, మినీబస్సులు, టాక్సీలు, జీపులు, కార్లు, మోటారుసైకిళ్ళు మొదలయిన వాహనాలు గూడా ఈ వంతెనపైనే ప్రయాణాలు చేస్తున్నాయి. ఇక ఎద్దులబండ్లు సంగతి వేరే చెప్పనవసరంలేదు. ప్రతి గురువారం జరిగే ఆళ్ళగడ్డ సంతకు వచ్చే వాహనాలు, జనసంద్రోహం ఈ వంతెన మీదనే నడిచి వెళ్ళడం ఎంత ప్రమాదమో వివరించవలసినపనిలేదు.

ఈ మధ్యనే రోడ్డు అండ్ బిల్డింగ్స్ డిపార్టుమెంటు వారు ఆళ్ళగడ్డ టౌనులో రోడ్డును మెటల్, తారుతో వెడల్పు చేస్తున్నారు. ఆ రోడ్డు నిర్మాణం సరిగ్గా ఈ వంతెన దగ్గర ముగుస్తున్నది. రోడ్డు వెడల్పు చెయ్యాల్సిన అవసరాన్ని ఆ డిపార్టుమెంటు వారికి ఈ వంతెనను వెడల్పు చెయ్యాల్సిన అవసరం ఎందుకో తట్టలేదు. ఇది మిక్కిలి విచారకరం. దాదాపు 4.5 రోడ్లపై 18.4-87 దాదాపు 30 గ్రామాల మీదుగా ఈ వంతెనపై వాహనాలు నడుపుతున్న ఆర్. టి. సి. డిపార్టుమెంటు వారైనా ఈ అంశాన్ని వారి దృష్టికి తెచ్చి వుండాల్సింది.

దాదాపు 20 సంవత్సరాలుగా ఈ వంతెనను వెడల్పు చెయ్యాల్సిందిగా ఆళ్ళగడ్డ టౌను, తాలూకా ప్రజలు, ప్రజా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెస్తూనే వున్నవి. కాంగ్రెసు ప్రభుత్వాలు గాని, నేటి తెలుగుదేశం ప్రభుత్వం గాని ఈ అంశాన్ని పట్టించుకోవడంలేదని భావించాల్సివస్తున్నది.

ఇప్పుడైనా ప్రభుత్వం వారు ఈ వంతెనపై ప్రయాణం అక్సిడెంట్లకు నిలయంగా మారడమో, లేదా కూలిపోవడమో జరగకముందే ఈ వంతెనవెడల్పు చేయాలని, అవసరమైతే త్వరలోపునర్నిర్మించాలని ఇళ్ళకడి ప్రజల ఆకాంక్షదీనిని ఎంత త్వరగా తీరుస్తే అంతమంచిది. (కం)

పెరవలి మండల గ్రామాల్లో పేదల ఇళ్ళ నిర్మాణానికై విజ్ఞప్తి

అన్నవరప్పాడు, ఏప్రిల్ 21 : : క్రిందటిసంవత్సరం ఆగస్టునెలలో సంభవించిన వరదలకు పెరవలిమండలంలోని కానూడు ఆగ్రహారం, తీపర్రు, కాకరపర్రు, నడుపల్లెకోట గ్రామాలలో ఇండ్లు నేలకూలడంతో మిక్కిలి బీదవారు నేటికీ కూడా గుడిసెలలో కాలంగడుపుతున్నారు. ఇదే మండలంలో కొన్ని గ్రామాలలో ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేపట్టాడు. పై గ్రామాలలో చేపట్టకపోవుట మిక్కిలి విచారకరంఅని పెరవలిమండల కాంగ్రెస్ కమిటీ తెలియజేస్తూ, రెడ్‌క్రాస్ సొసైటీ వారైనా పైగ్రామాలు బీదవారిని ఆదుకొని 500 ఇండ్లు మంజూరు చేయాలని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ శ్రీమతికుముద్‌బెన్‌జోషిని కోరుతూ విన్నవముపంపించినట్లు కార్యదర్శి శ్రీవైనాగరాజ్‌కుమార్ తెలియజేశారు.

బాలలకు ఉచిత చికిత్స

ఈ నెల 1 నుండి ప. గో. జిల్లాలో కోరింతదగ్గు, వనుర్వాతం, క్షయ, మెదిల్స్, కంతసప్పి రోగం, పోలియో మొదలగు వ్యాధులకు 3 నెలలునుండి 12 సంవత్సరాల లోపువారికి పెరవలి మండలంలో వివిధ గ్రామాలలోక్యాంపులు నిర్వహించి ఉచిత మందులు అందజేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రహెల్త్‌మూవర్ వైద్యుడు శ్రీ వి. వెంకటరత్నం చెప్పారు.

ఇప్పటికే తీపర్రు, ఐండవల్లి, గ్రామాలలో ఈ క్యాంపులు నిర్వహించామని, ముక్కామల, అన్నవరప్పాడు, పల్లేశ్వరం, డి.చేమవరం గ్రామాలలో నిర్వహించనున్నామని కూడా వీరు తెలిపారు. (క)

మండలాధ్యక్షుల ప్రమాణ స్వీకార సన్నాహాలు

ఖమ్మం, ఏప్రిల్ 21 : మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఈ నెల 24న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా అధికార, అనధికార వర్గాలు అందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. కార్యాలయాలలో అధ్యక్షులకి వసతి, నిర్మించి, సాధన సంపత్తిని అధికారులు సిద్ధం చేస్తుండగా తమ తమ పార్టీల అధ్యక్షుల ప్రమాణ స్వీకారానికి ఆయా మండలాల స్థాయిలో రాజకీయ పార్టీలు సన్నాహాలు జరుపుతున్నాయి. ఖమ్మం జిల్లాలో 46 మండల ప్రజా పరిషత్‌లకు గాను పూర్వపు 13 సమితి కార్యాలయాలు మినహా మిగిలిన మండలాల కార్యాలయాల్లో ఫర్నిచర్ ఏర్పాటుకు ఒక్కో మండలానికి రూ, 11,700 ఫర్నిచర్ కోసం ప్రభుత్వం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. పూర్వపు సమితి కేంద్రాలలో గల అటెండర్లు, స్వీపర్లు, వాచ్‌మన్లు అదనంగాఉన్నవారిని కొత్త మండల ప్రజాపరిషత్‌లకు బదిలీ చేయాలని కూడా మండలాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలోని 46 మండలాలకు గాను 15 తెలుగుదేశం, పదిని, ఏ. యం., 14 కాంగ్రెస్ (ఐ), మూడు సి. పి. ఐ, మూడు సి. పి. ఐ. (ఎం. ఎల్.) ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెల్చిన విషయం విదితమే. ఈ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవానికి జిల్లా పార్టీ నుండి ఎవరెవరు ఏ మండలానికి హాజరు కావాలనే విషయంలో తెలుగుదేశం అప్పుడే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ మే 2 న పదవీ స్వీకార ప్రమాణం చేస్తారు. ఆ రోజు పెద్ద ఎత్తున వేడుకలు జరపనున్నారు. (క)

బస్ ఛార్జీల పెంపు : బాలాజీ దాస్ విమర్శ

రాజమండ్రి, ఏప్రిల్ 21 : సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సి. ఐ. టి. యు.) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ బస్ ఛార్జీల పెంపుదలను తెలుగుదేశం ప్రభుత్వం అప్రజాస్వామ్య, అనుచిత నియంతృత్వ చర్యగా నిరసన తెలియజేశారు.

అటు కేంద్ర ప్రభుత్వం "రాకెట్లను గాట్టి గద్దలను పెట్టే ఆర్థిక విధానం వెలగబెడుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం అ పరసనే ప్రయాణంచేయడంశోచనీయం. 'పెరిగిన ఛార్జీలను ప్రజలపై పన్ను విధానాన్ని ఉపసంహరించాలని శ్రీ దాస్ కోరారు. (వి)

అమలాపురం రోటరిక్లబ్ గవర్నర్స్ గ్రూప్ రిప్రజంటేటివ్ (డి. జి. ఆర్) శ్రీ వి. రాఘవరావు రోటరి డిస్ట్రిక్టు 315 గవర్నర్ శ్రీ వరదారెడ్డి తరపున కొత్తపేట రోటరీ క్లబ్‌నకు మాజీ అధ్యక్షులు శ్రీ సత్యవోలు రామకృష్ణారావుకు రు. 7500 చెక్కును అందజేస్తున్న దృశ్యం. రోటరి కార్యదర్శి కె.శాత్యాయనశర్మగార్ని కూడ చిత్రంలో చూడవచ్చు.

కోటి 40 లక్షల రూపాయల బుణాలు

అత్తిలి, కోఆపరేటివ్ బ్యాంకు రబీ సీజన్‌లో ఒక కోటి 40 లక్షల రూపాయలను రైతాంగానికి బుణాలుగా ఇచ్చినట్లు ఆ బ్యాంకు మేనేజరు శ్రీ పి. వి. సూర్యనారాయణ చెప్పారు.

ఇటీవల వరదలను అత్తిలి మండలంలోని చేలన్నీ పూర్తిగా పాడైపోయాయని వాటికి పంటలభీమా పథకం కింద కోటి 50 లక్షలరూపాయలను అత్తిలి మండల రైతులకు ఇవ్వడం జరిగిందని శ్రీ సూర్యనారాయణ చెప్పారు. (క)

వసూళ్లు మింగిన సి.ఐ. పై చార్జిషీట్

హైదరాబాద్, ఏప్రిల్ 21 : టాంకుబండ్ ట్రాఫిక్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వి.వి. ప్రతాపరెడ్డి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారి వద్ద నుండి వసూలు చేసిన పైసలు దుర్వినియోగం చేయుటమే కాకుండా చలాన్ పుస్తకంలో తప్పుడు రాతలురాసి రికార్డులను పాడు చేసినందుకు వి. సి. వి. శ్రీ రెడ్డి పై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

శ్రీకాకుళం జిల్లాలో సబ్‌జైళ్ళపునర్నిర్మాణం

పెక్కిలి, ఏప్రిల్ 21 : శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, పార్వతీపురం, పాలకొండ్ల, నరసన్నపేట, సోంపేట, పెక్కిలి, బుద్ధాపురం సబ్ జైళ్ళ పునర్నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. ఒక్కొక్క సబ్‌జైలుకు రు. 3,70,000 ఖర్చు కాగల ఈ కార్యక్రమం ఈ సంవత్సరం ప్రారంభించనున్నారు. గత సంవత్సరంగా ఈ సబ్ జైలులో ఎట్టి వసతులేక మరికి కూపాలుగా తయారయ్యాయి.

శ్రీనివాసులు రెడ్డి మృతి

ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నుగ్గు శ్రీనివాసులు రెడ్డి ఇటీవలమరణించారు. వారు పెక్కిలి ఉత్తర విశాఖ సర్వోదయ సహాయక సమితి అధ్యక్షులుగా గత 30 సంవత్సరాలుగా పనిచేశారు.

తమ దివంగతనాయకునికి సంస్థఉద్యోగులు, కార్మికులు జోహార్లర్పించారు.

విశాఖజిల్లాలోకొత్తన్యాయస్థానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 21 : విశాఖ జిల్లాలోనూ, ఏజన్సీ ప్రాంతాలలోనూ మరికొన్ని కోర్టులు తెరిచే ప్రతిపాదనల్ని ప్రభుత్వం అంగీకరించిందని, త్వరలోనే ఈ కోర్టులు తెరువబడతాయని జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఇయ్యాపు పాండురంగారావు పత్రికా విలేఖర్ల సమావేశంలో చెప్పారు.

ఈ కార్యక్రమం క్రింద ఎలమంచిలిలో ఒక సబార్డినేట్ కోర్టు నెలకొల్పుతారని కూడా ఆయన చెప్పారు. జిల్లాలో నాలుగేసి మండలాలకి ఒక మున్సబు కోర్టు నెలకొల్పడానికి నిర్ణయించబడిందని, ఈ పథకం క్రింద ప్రస్తుతానికి కోట ఉరట్ల, తె. కోటపాడు, నక్కపల్లి, నర్సీపట్నంలో మున్సబు కోర్టులు తెరువబడతాయని ఆయన తెలియజేశారు.

శ్రీ పాండురంగారావు ఇంకా ఇలా అన్నారు. ఏజన్సీ ప్రాంతం అయినా పాడేరు, అరకు, చింతపల్లి ప్రాంతాలలో జిల్లా మున్సబుకోర్టులు నెలకొల్పడానికి నిర్ణయించబడిందని. అయితే ఏజన్సీ ప్రాంతాలలో కోర్టులు తెరవడానికి చట్టపరమైన కొన్ని నిబంధనలు వున్నాయని ఆయన అన్నారు. ఏజన్సీ అంతా రాష్ట్రపరిపాలన క్రింద వుంటుందని, రాష్ట్రపతి తరపున గవర్నర్, గవర్నర్ తరపున కలెక్టర్ ఏజన్సీలో పాలనసాగిస్తారు. ప్రస్తుత జిల్లా కోర్టు పరిధిలో ఏజన్సీ ఉండదు. కనుక చట్టాన్ని సవరించి ఏజన్సీ ప్రాంతంలో మున్సబుకోర్టులు పెట్టవలసి వుంది. త్వరలోనే ఈ పని పూర్తి అవుతుంది అని జడ్జి శ్రీ పాండురంగారావు తెలియచేశారు.

సంచార న్యాయస్థానం

విశాఖ జిల్లాకి ఒక సంచార న్యాయస్థానం మంజూరు అయినట్లు శ్రీ పాండురంగారావు తెలియచేశారు. ఈ సంచార న్యాయస్థానానికి ప్రాథమికంగా రూ. 3,25,000 మంజూరు అయింది. ఈ మొత్తంలో సగం కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ సంచార న్యాయస్థానం మున్సబు మేజిస్ట్రేటు స్థాయిలో నిర్వహించబడుతుంది. ఒక వ్యాను, జిల్లా మున్సబు, ఆయన సిబ్బంది, సంచార న్యాయస్థానంగా వ్యవహరిస్తుంది. దాని ఖరీదు ప్రకారం జిల్లాలో ఆయా ప్రాంతాలకి సంచార న్యాయస్థానం వెళ్ళి కేసులు విచారణ చేస్తుంది అని చెప్పారు.

ప్రస్తుతం జిల్లా కోర్టు అవసరాలకు పని చేస్తున్న మున్సబు కోర్టుని 18 నుంచి గాజువాక ప్రాంతానికి మార్చుతున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ భాస్కరన్ గాజువాకకి తరలించిన కోర్టుకి ప్రారంభోత్సవం గావిస్తారు అని ఆయన తెలియజేశారు.

ప్రజా న్యాయస్థానాలు

జిల్లాలో ఇప్పటివరకూ నిర్వహించిన 7 లోక్-అదాలత్ (ప్రజా న్యాయస్థానాలు) ద్వారా జరిగిన కృషిని వివరిస్తూ శ్రీ పాండురంగారావు ఇలా తెలియచేశారు. విశాఖపట్నంలో 85 డిసెంబరు 15 న జరిగిన మొదటి ప్రజా న్యాయస్థానంలో 287 కేసులు పరిష్కారం చేశారు. భీమునిపట్నంలో తే. 86 జనవరి 14 న జరిగిన రెండవ ప్రజా న్యాయస్థానంలో 459 కేసులు పరిష్కారం చేశారు. యలమంచిలిలో తే. 86 ఫిబ్రవరి 15 న జరిగిన మూడవ ప్రజా న్యాయస్థానంలో 62 కేసులు పరిష్కారం చేశారు. విశాఖపట్నంలో తే. 86 మే 10న జరిగిన నాలుగవ ప్రజా న్యాయస్థానంలో 487 కేసులు పరిష్కారం చేశారు. రోడవరంలో తే. 86 ఆగస్టు 30 న జరిగిన అయిదవ ప్రజా న్యాయస్థానంలో 223 కేసులు పరిష్కారం చేశారు. విశాఖపట్నంలో తే॥ 86 ఆగస్టు 31న ఏర్పాటు చేసిన ఆరవ ప్రజా న్యాయస్థానంలో 251 కేసులు పరిష్కారం అయ్యాయి. జిల్లాలో ఇప్పటి వరకూ 5,

అభినవ క్రీస్తు

ఖుదానా (జన్యా), ఏప్రిల్ 21 : "కరుణామయునికి సేవచేయడంలో నాకు ప్రత్యేక దాక్షత వున్నదని భావిస్తున్నాను" అని సెన్యా దేశస్థుడైన ఒకయువకుడు అన్నాడు. ఇతని పేరు చేవిడ్ ముగో, గర్ప్రైరేరోజాన్ అను యువకుడు నిలువ వేసుకున్నాడు. 2.5 మీటర్ల ఎత్తుగల శిలువమీద నిలబడి అరచేతులలో 20 సెంటిమీటర్ల పొడవుగల మేకులు వేయించుకున్నాడు. తలమీద ముళ్ళ కిరీటం ధరించాడు. నడుముచుట్టు చిన్న వస్త్రం-అర్ధావరణగా వుంది. ఖుంబాసా పట్టణానికి సమీపంలోని అడవిప్రాంతంలో జరిగిన ఈ సంఘటనను అనేకమంది చూచారు. మరుసటి రోజున ఎవరో పోలీసులకు తెల్పడముతో పోలీసులు వెంటనే వెళ్ళి శిలువనుంచి ఆ యువకుని విడదీసి మొదట ఆసుపత్రికి తరలించారు. ఆ సమాచార అర్థహత్యా ప్రయత్న నేరంపై అరెస్టుచేసి జైలుకు తరలించారు.

ఆ యువకుడు ఎవరితోను మాట్లాడటము లేదు. మతాధిపతులుమాత్రమే తాను మాట్లాడదలచానని అన్నాడు.

2050 నాటికి ప్రపంచ జనాభా 1100 కోట్లు

వాషింగ్టన్, ఏప్రిల్ 21 : క్రీ.శ. 2050 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా పదిలక్షల కోట్లు చేరుతుందని 'జనాభా సంస్థ' తెలిపింది. జనాభా పర్యవేక్షణ దేశాలు దాని ప్రధానంలో సంగిసోతాయని ఈ సంస్థ జోస్యం చెప్పింది.

'ప్రపంచ జనాభా స్థిరీకరణకు ఒక పథకం' పేరిట ఒక నివేదికను జనాభా సంస్థ అధ్యక్షుడు శ్రీ పెన్నర్ పోర్మోస్ విడుదల చేశారు.

ప్రస్తుతం 500కోట్లుపున్న ప్రపంచ జనాభా ఏడాదికి సగటున కోట్ల 70 లక్షలు పెరుగుతున్నది. జనాభా స్థిరీకరణకు, అందుబాటులో వున్న భూమిని అమెరికా ముందుపడ్డప్పటి 21వ శతాబ్ది సమ్యనాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకు స్థిరపరిచేటట్లు నివేదిక సూచిస్తోంది.

వర్ధమాన దేశాలన్నిటికి కుటుంబ నియంత్రణకు కావలసిన సౌకర్యాలన్నీ అమెరికా అందించాలని, 1989-98 మధ్య పదేళ్ళ కాలానికి అమెరికా ఇందుకు 32 వందల కోట్ల డాలర్లు ఖర్చు చేయాలని నివేదిక సిఫార్సు చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా జననాల నిష్పత్తులు మెరుగు పర్చడానికి 32 వందల కోట్ల డాలర్లు పెద్ద ఖర్చు కాదని, ఇది మూలధనంగా పెట్టుబడి అని ప్రపంచజనాభా సంస్థ పేర్కొంది.

ఇతర దేశాల్లో కుటుంబ నియంత్రణకు ఆర్థికరీత్యా కు అందించే సహాయాన్ని అంతర్జాతీయ అభివృద్ధి ఏజెన్సీ 1987 నుంచి ఆపివేస్తున్నది. ప్రభుత్వ ధనాన్ని "గర్భస్రావాలకు" ఖర్చు చేయడాన్ని 1973 సంవత్సరం నాటి ఒక చట్టం నిషేధిస్తున్నది.

విదేశాల్లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న 'ప్లాన్డు పేరంట్ హుడ్' సంస్థ అధ్యక్షుడు శ్రీ హెయా ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు.

జనాభా సమస్య గురించి ఇప్పుడు పట్టించుకోనకపోతే తర్వాత దీనికి పరిష్కారం మూల్యాన్ని చెల్లించవలసి వుంటుంది. ఇథియోపియాలో ఇటీవల అకాల చావుల గురించి ఎంతో చేసిన కొందరు అమెరికన్లు, మొత్తం వర్ధమాన దేశాలన్నీ ఈ పరిస్థితికి దిగజారడాన్ని ఊహించుకుంటే దాగుంటుంది అని ప్రపంచ జనాభా సంస్థ అధ్యక్షుడు అన్నాడు.

ప్రపంచజనాభా పెరుగుదల్లో 69శాతం ఇరవై దేశాల్లో జరుగుతున్నదట. ఇవి అమెరికా, బంగ్లాదేశ్, బ్రెజిల్, బర్మా, చైనా, తూర్పు, భారత్, ఇండోనేషియా, ఇరాక్, ఫ్రాన్స్, మెక్సికో, నైజీరియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, టాంజానియా, థాయిలాండ్, ఉగాండా, వియత్నాం జాయిరీ.

క్రీ.శ. 2020 నాటికి ఆసియా, ఆఫ్రికా ఖండాల జనాభా అరు సుంది సగానికి పదుల కోట్లు పుంటుంది.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21 :

సహకార నూలుమిల్లులకు ముంచుకొస్తున్న ముప్పు

ప్రస్తుతంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రముఖస్థానం వహించినప్పటికీ నూలు ఉత్పత్తిలో, జవుళిరంగంలో ఎదుగూబొదుగూ లేకుండా గొర్రెలోక పెత్తైదే అన్నట్లుగా మిగిలిపోయింది.

రాష్ట్రంలో ప్రస్తుతం 52 నూలు మిల్లులుపుండగా ఇందులో ఏడు సహకార రంగానికి చెందినవి. ముఖ్యంగా సహకార నూలుమిల్లుల పరిస్థితినాటికి దీని కట్టుగా తయారవుతోంది. ఆ యాజమాన్య నిర్వాహణాలోపమే దీనికి కారణం ఇవి ఒక వైపు నిర్ణయించిన లక్ష్యాలను సాధించక పోగా మరోవైపు నష్టాల ఊబిలో కూరుకొని పోతున్నాయి. సహకార నూలుమిల్లులకు ఇంతపరదు. 6 కోట్ల పై చిలుకు నష్టం వచ్చినట్లు అంచనా.

ఇది ఇలా వుండగా సంస్థాల, ఇంకొల్లులలో సహకార నూలుమిల్లులు నిర్మాణదశలో వున్నాయి.

రాష్ట్రంలో వ్యవసాయరంగంతర్వాత అత్యంత కీలకమయిన చేనేతరంగంపై, దాదాపు 30లక్షలమంది ఆధారపడి జీవిస్తున్నారు. దీన్నివిట్టయినా ఆంధ్రప్రదేశ్ ఆవుశరంగం అభివృద్ధిలోకూడ ప్రముఖస్థానం వహించాల్సిందే! కానీ అలా జరగటంలేదు. రాష్ట్రంలో సు.1500 కోట్ల విలువగల వస్త్రాలను వినియోగిస్తుండగా స్థానికంగా వున్న జవుళి మిల్లులు ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలు విలువ సు.200కోట్లమంది సు. 300 కోట్లకు మించివుండదు, మిగతా సు 12వందల కోట్లు విలువచేసే వస్త్రాలను పొరుగు రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకోవటం జరుగుతోంది.

రాష్ట్రంలో 4.9 లక్షల హెక్టార్లలో ప్రత్తి పండిస్తున్నారు. ఆ మాటకొస్తే మన రాష్ట్రం దేశంలో ద్వితీయ స్థానాన్ని సంపాదించుకొంది, దేశంలో పండిస్తున్న 15శాతం పత్తిలో అంటే రమారమి 12 లక్షల బేళ్ళ ప్రత్తి ఇక్కడే పండుతోంది. అయితే చేనేత రంగానికిగానీ, మగ్గాలకుగానీ సరిపడా నూలు ఉత్పత్తి కావటం లేదు.

దాదాపు 6 లక్షల చేనేత మగ్గాలు మన రాష్ట్రంలో వుండగా ఇందులో 3.23 లక్షల మగ్గాలు సహకార రంగంలోనే వున్నాయి. చేనేతరంగానికి సాలీనా 7 కోట్ల కిలోల నూలు అవసరంకాగా సహకారరంగంలోనూ, ప్రైవేటు రంగంలోనూ వున్న నూలు మిల్లులు ఉత్పత్తి చేస్తున్నది దాదాపు 4.3 కోట్ల కిలోలు మాత్రమే! ఇంకా 2.70కోట్లకిలోలు తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవలసివస్తోంది. ఇందులో సహకార నూలుమిల్లులు ఉత్పత్తి చేస్తున్నది 81లక్షల కిలోలుమించటం లేదు.

ముఖ్యంగా గుంటకల్, చీరాల సహకార నూలుమిల్లుల పరిస్థితిఅధ్వాన్నంగా వున్నదని చేనేత-జవుళి శాఖకు చెందిన అధికారి ఒకరు 'ఆంధ్రపత్రికా' ప్రతినిధితో చెప్పారు. యాజమాన్యనిర్వహణా లోపమే కాకుండా సిబ్బంది నియామకాలలోనూ, మిల్లుల నుంచి ప్రత్తి కొనుగోలు చేయటంలోనూ సహకార నూలు మిల్లులలో పెక్కు లవకతవకలు జరుగుతున్నట్లు కూడ ప్రభుత్వ పరిశీలనలో వెల్లడయింది.

గతంలో కొన్ని నూలు మిల్లుల చేర్మన్లు, ఉన్నతాధికారులు కుమ్మక్కయి వీటిని జేబు సంస్థలుగా మార్చుకొని నష్టాల ఊబిలో కూరుకొని పోయేలా చేశారనేది ఒక ఆరోపణగా వినబడుతోంది. అవసరానికి మించిన సిబ్బందిని నియమించటంవల్ల, ప్రత్తి కొనుగోళ్ళలో మిల్లుల యాజమాన్యాలతో లాలూచీపడి ఎక్కువధరలు చెల్లించటంవల్ల నిర్వహణఖర్చులుపెరిగి నష్టాలు వస్తున్నట్లు కూడ ఆరోపణలు వున్నాయి. దీనికితోడు కొన్నిమిల్లులలో పాతయంత్రాలు వుండటం మూలాన ఉత్పత్తిలో నిర్ణీత లక్ష్యాలను సాధించలేకపోతున్నాయి. పెక్కు సహకార మిల్లులు గత ఆరేళ్ళుగా నిర్ణయించిన ఒక్కలక్ష్యాన్ని కూడ పూర్తి చేయలేదని తెలిసింది.

ఉత్పత్తిని పెంచటంతోపాటు ఆధునిక సాంకేతిక పద్ధతులతో నూలునాణ్యత కూడ పెంచని పక్షంలో మార్కెట్లో పోటీకి నిలబడటం కష్టమనీ, చివరికి నిత్యనష్టమగడతే ప్రమాదం వాటిల్లగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

దారిద్ర్యంలో అమెరికన్ బాలలు

అమెరికాలోని అరుకోట్ల 30 లక్షల బాల్లో 20 శాతం మంది అంటే కోటి 30 లక్షల మంది దారిద్ర్యంలో జీవిస్తున్నారని. అమెరికా ప్రజా ప్రతినిధుల సభ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

అయితే ఇలా దారిద్ర్యంలో జీవిస్తున్న బాల్లో 15.6 శాతం మంది మాత్రమే శ్వేత జాతీయులు.

గత మూడు దశాబ్దాలలో అవివాహిత తల్లులు పుట్టిన పిల్లల సంఖ్య ఎంతో పెరిగిందని కూడ నివేదిక తెలిపింది. అయితే ఇందులో కూడ శ్వేత జాతీయులు కాని వారిలోనే ఈ పెడుగుదల మరీ ఎక్కువగ వుంది.

విడాకులు కారణంగ పిల్లలు కేవలం తల్లి వద్దనో తండ్రివద్దనో పెరగడం కూడా అమెరికాలో ఎక్కువైంది. నీగ్రోలలో ఈ పెడుగుదల మరీఎక్కువ

మొత్తం అరుకోట్ల 30లక్షల బాల్లో నాలుగుకోట్లమంది మాత్రమే స్వంత తల్లి, తండ్రి వద్ద పెరుగుతున్నారు.

పటాన్‌కోట, ఏప్రిల్ 21 : సుమారు 90 ఎకరాల్లో 'పజెస్తాన్'లో అత్యంత సాహస పరాక్రమాలు ప్రదర్శించి చేలాది కొండజాతి మూకల దాటికి నిలువ గరిగిన ఒక సిక్కు పటాలం వీరగాథ బయట్టడు వెలుగులోకి వచ్చింది.

అది 1897 సెప్టెంబరు 12 న తేదీని తరతరాలుగా మన జవాన్లు, అధికారులు పరిత్రాళ్ళదినమయిన దినంగా గుర్తుంచుకుంటారు. చేలాది మత విచ్చి అఫ్రిది, బరక్ జాయి కొండజాతి వాడు ఫీకర దినాలలో 'సరగరి' అనే చిన్న భారత సైన్యపు కమ్యూనికేషన్ చౌకీపై విరుచుకుపడ్డాడు.

అక్కడ బెంగాల్ పదాతిదళానికి చెందిన 36వ సిక్కు రెజిమెంటు బీడిని స్థావరం వద్ద ఒక స్మారక చిహ్నం నిర్మించారు. లండన్, క్రిస్టుమస్‌నాడు, విరోధులు గుర్తుగా పుష్పగుచ్ఛాలు కూడా వెలిశాయి.

ఏటా ఇదే రోజు 12న గౌరవ దినంగా యీ పటాలం పరిగణిస్తుంది. ఉన్నత సైనిక, పౌర అధికారులు పుష్పగానే చేయకను మూడుబోట్ల నివర్ణ హిస్తూపుంటారు.

స్మారకచిహ్నంపై యీసంఘటనకు యిచ్చిన ప్రాముఖ్యం ఎంతటిదో యీ క్రింద పేర్కొన్న వాక్యాలు చెపుతున్నాయి.

"సరగరి వద్ద కిరిం స్థితిలో వున్న గోదం క్రింద ఒక యుద్ధ సహాధి వంటిదికనుపిస్తుంది. సరగరిని కాపాడ దానికి ఆయోధులు ప్రాణాలర్పించారు. అక్కడ యీ చౌకీకి దక్కింది.

సిక్కు పటాలం వీరగాథ

వున్నది. వారి సంఖ్య కేవలం 22, వారి నాయకుడు హవల్‌దార్ ఈశ్వర్ సింగ్. కలసికట్టుగా అనాడు వారు చూపిన సాహసం, వారిత్యాగం సాటి లేనివి.

ఇప్పుడు ఆ దళాన్ని సిక్కు రెజిమెంటు 4వ బెటాలియన్‌గా మార్చారు. 22 యుద్ధ ప్రశంసా పతకాలు ఆ దళానికి లభించాయి. అత్యున్నత స్థాయిలోయిచ్చే సైనిక అవార్డు వారికి యిచ్చారు. ఈనాటి పరమవీరచక్రకు అది సమానం.

అనాడు అడుగంటలసేపు అతిభయానకంగా పోరుసాగింది. శత్రువులయిన పఠాన్లలో 200మందిని మన సైనికులు హతమార్చగలిగారు. వారిసాహసగాథను 'పయనీర్' ఆంగ్లదినపత్రిక ప్రచురించగా పాఠకులు ప్రశంసాపరంపరలు కురిపించారు. బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు లేచినుంచుని ఆ వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. విక్టోరియా మహారాణి స్వయంగా ప్రశంసలు పలికారు.

ధారర్‌లోను, ఇంగ్లండులోను ప్రజలు యిచ్చిన విరాళాలతో నాటి యుద్ధ ఈ ఏడాదికి యీ బెటాలియన్ ఏర్పాటై నూరేండ్లు నిండుతున్నాయి. పటాన్‌కోటవద్ద శతవార్షికోత్సవం జరిపే సన్నాహాలు గావిస్తున్నారు.

ఏప్రిల్ 23న ఒక గొప్ప ప్రదర్శన నిర్వహిస్తారు. లెఫ్టి, జన. పి. ఎస్. వాలియా, రెజిమెంటు కెర్నల్ జాదులు, బ్రిటిష్ అధికారులు స్వయంగా హాజరవుతారు.

స్వాతంత్ర్య సిద్ధికి మునుపు, విదేశీ కూడా అన్ని పోరాటాలలోను యీ బెటాలియన్ పాల్గొన్నది. అద్భుతమయిన పరాక్రమం చూపింది. ఏయితరపటాలానికి యిన్ని సత్కారాలు జరుగ లేదు.

1958లో 'ద్యారెల్లిలెపీ' పేరుతో యిది ఏర్పడింది, 1882లో సంఖ్య తగ్గింది. 1887 మార్చి 23న తిరిగి 36వ సిక్కురెజిమెంటుగా అవతరించింది. లెఫ్టి. కార్నల్ జె, కుక్ జలంధర్ కాంటన్‌మెంట్ వద్ద ప్రారంభోత్సవం చేశారు.

నలుగేండ్లకాలంలోనే మణిపూర్‌వద్ద అల్లర్లను అణచడంలో చాకచక్యం ప్రదర్శించి ప్రశంసలు తొలిప్రశంసలు అందుకున్నది.

మెదక్ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, సంగారెడ్డి

నోటిఫికేషన్

నెం. LA3/95/87 తేది. 26-2-87

మెదక్ జిల్లాలోని చిన్నకోడూరు మండలం సరిపు మండం ప్రకారవరిదర్, గోనేపల్లిగ్రామంలోగల యీ క్రింద షెడ్యూలునందు తెలిపిన భూమి హరిజనులు దినిలు/ఎస్‌టిలు మరియు ఇతరులు యింట్ల స్థలముల నిమిత్తం అత్యవసరంగా అవసరమై వుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టం 38 ద్వారా సవరింపబడిన విధంగా వుండే 1894 భూసేకరణ చట్టం 1లోని సెక్షన్ 4 (1) లోని నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టర్ వారు మండం రెవెన్యూ అధికారి, చిన్నకోడూరు (భూసేకరణ అధికారి)ని, వారి సిబ్బంది మరియు పని వారిని చట్టంలోని 4 (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకోవల్సిందిగా ఆదేశించారు.

అదే చట్టంలో సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టర్, సంగారెడ్డిగారు చట్టంలోని 5-ఎ సెక్షన్ క్రింద కలెక్టర్ యొక్కవిధులను నిర్వహించవల్సిందిగా మండంరెవెన్యూఅధికారి చిన్నకోడూరు (భూసేకరణ అధికారి) మెదక్ జిల్లా హెడ్‌క్వార్టర్స్ సంగారెడ్డి వారిని నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : మెదక్ మండలం : చిన్నకోడూరు గ్రామం : గోనెపల్లి

వైపట్టా	ఎవరికి చెందినది	విస్తీర్ణం
333	జనగాం దాలరాజయ్య తండ్రి మల్లయ్య	725 ఏ

(సం) మహ్మద్ షఫీకుజ్ జమాన్
జిల్లా కలెక్టర్, మెదక్

తెలుగు సమాచారం Ro. No. 1702/Adl/C2/87

మెదక్ జిల్లా కలక్టర్ వారి కార్యాలయం, సంగారెడ్డి

నోటిఫికేషన్

నెం. LA3/375/86 తేది. 26-2-87

మెదక్ జిల్లాలోని నారాయణ్‌ఖేడ్ పంచాయతి సమితి చుక్కపల్లి H/o గంగాపూర్ రామనాయక్ తాండా గ్రామం & మండలం) గం యీ క్రింద షెడ్యూలునందు తెలిపిన భూమి హరిజనులు దినిలు/ఎస్‌టిలు మరియు ఇతరులు యింట్ల స్థలముల నిమిత్తం అత్యవసరంగా అవసరమై వుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ)38వ చట్టం ద్వారా సవరింపబడిన విధంగా వుంటే 1894 భూసేకరణ చట్టం 1లోని సెక్షన్ 4(1) లోని నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టర్ వారు మండం రెవెన్యూ అధికారి, నారాయణ్‌ఖేడ్ (భూసేకరణ అధికారి)ని, వారి సిబ్బంది మరియు పనివారిని చట్టంలోని 4 (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకోవాల్సిందిగా ఆదేశించారు.

అదే చట్టంలోని 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు/మెదక్ జిల్లా కలెక్టర్ సంగారెడ్డి గారు చట్టంలోని 5-ఎ సెక్షన్ క్రింద కలెక్టర్ యొక్కవిధులను నిర్వహించవల్సిందిగా మండంరెవెన్యూఅధికారినారాయణ్‌ఖేడ్ (భూసేకరణ అధికారి) మెదక్ జిల్లా హెడ్‌క్వార్టర్స్ సంగారెడ్డి వారిని నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : మెదక్ మండలం: నారాయణ్‌ఖేడ్ గ్రామం: చుక్కపల్లి H/o గంగాపూర్ రామ్‌ల్లానాయక్ తాండ

వైపట్టా	ఎవరికి చెందినది	విస్తీర్ణం
279	1) శ్రీ మల్లారెడ్డి, తండ్రి భూమిరెడ్డి 2) గోపాలరెడ్డి, తండ్రి భూమిరెడ్డి 3) సన్యారెడ్డి, తండ్రి బద్రారెడ్డి 4) పండిత్ నాయక్, తండ్రి రామనాయక్	
	అనుభవదారుల మొత్తం	2-24 ఎ.

(సం) మహ్మద్ షఫీకుజ్ జమాన్
జిల్లా కలెక్టర్, మెదక్

తెలుగు సమాచారం R. O. No. 1702/Adl/C2/87

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

హిందూ ధర్మ రక్షణ సంస్థ, తిరుపతి.

1987 మే 16 నుండి 30 వరకు 15 రోజులు హిందూ ధర్మ రక్షణ సంస్థ వారిచే తిరుపతిలో వేసవి ధార్మిక పాఠశాల నిర్వహింపబడును. ఇందులో 50 మంది ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడును. శిక్షణ కాలములో ఉచిత వసతి, భోజనమునకగు ఖర్చులు రాకపోకలకు అగు ఛార్జీలు యివ్వబడును. ఇంతకు ముందే శిక్షణ పొందిన వారికి ఈ పాఠశాలలో ప్రవేశము లేదు.

ఏప్రిల్ 30 తేదీ లోగా దరఖాస్తులు ఈ దిగువ అడ్రసుకు చేరునట్లు పంపవలెను. దరఖాస్తుతోపాటు ప్రధానోపాధ్యాయుని నుండి దరఖాస్తుదారుడు అధ్యాపకుడుగా నున్నట్లు ప్రమాణ పత్రము జతపరచవలెను.

కార్యదర్శి,
హిందూధర్మ రక్షణ సంస్థ,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి, చిత్తూరు జిల్లా.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సస్య శ్యామలం దుర్భిక్ష ప్రాంతాలు : మహారాష్ట్ర విజయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : మహారాష్ట్రలోని దుర్భిక్ష ప్రాంతాలను సారవంతమైన భూములుగా మార్చి దానికి ప్రత్యామ్నాయంగా విప్లవం సాగుతోంది, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పరిశోధన సంస్థలు, సహకార బ్యాంకర ఫెడరేషన్ సమిష్టి కృషిలో యీ విప్లవం సాగుతోంది.

విదర్భ, మరట్వాడా ప్రాంతాలలోను, పూనే జిల్లాలోని వివిధ దుర్భిక్ష ప్రాంతాల్లో రిల్లీ పత్రికా ప్రతినిధుల బృందం ఈమధ్య పర్యటించి, యీ విషయాన్ని కొనుగొంది.

ఈ ప్రాంతాలలో యీ సంస్థలు నిర్వహించినవ్యవసాయగ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభం అయింది.

భూమి ఉత్పాదక శక్తిని పెంచడంలో విజయాలను సాధించిన యీ కృషిని గురించి వైదులో మంది ప్రచారం చేస్తే, చచ్చే దశాబ్దిలో మహారాష్ట్ర దుర్భిక్ష ప్రాంతాలలోని ఒక కోటి హెక్టార్ల భూమి తప్పక సాగులోనికి వస్తుంది.

అభివృద్ధి సాధన కీలకం ప్రభుత్వ సంస్థలలో మాత్రమే కాకుండా, పూనే సమీపంలోని బారామతి వ్యవసాయాభివృద్ధి ట్రస్టు, అహ్మద్ నగర్ జిల్లా రాహూరిలోని మహాత్మా పూలే వ్యవసాయ విశ్వవిద్యాలయం. రాజకీయంగా శక్తివంతమైన సహకార బ్యాంకర్ ఫెడరేషన్ చేయటంలో కూడా ఉంది. ఈ ఫెడరేషన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపబడ్డాయి ఉన్నాయి. నీటిపెట్టుబడి రూ. 1500 కోట్లు.

పూనేజిల్లాలోని బారామతి తహసీల్‌లోని పంపుల్వాడి గ్రామం భూములు బాలాపరుపు వర్షభూములు, దక్షిణాదిలోని సారవంతమైన ప్రదేశాలలో మాదిరిగా యీ గ్రామం భూములు పచ్చగా లోటలలో కలకలలాడుతూ ఎండదం పత్రికా ప్రతినిధులకు ఆశ్చర్యం కలిగించింది.

ఇంత వాటికియంగా జరిగిన అభివృద్ధికి కారకులు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్, ఆయన సోదరుడులు రాష్ట్రంలోని సుప్రసిద్ధ వ్యవసాయ కార్మికోద్యమ శ్రీ దినకరరావు పవార్. శ్రీ శరద్ పవార్ నాయకత్వంలోని వ్యవసాయ అభివృద్ధి ట్రస్టు సుమారు పదేండ్ల పాటు యీ భూములు అభివృద్ధికి అంకితమై పోయి కృషి చేసింది.

శ్రీ దినకర రావ్ పవార్‌కు గత ఏడాది గ్రామీణాభివృద్ధిలో ప్రభుత్వ అవార్డు లభించింది. ప్రకృతిని మానవుని ప్రయోజనాలకు అనుగుణంగా తీర్చి దిద్దడంలో సాగిన కృషిని పత్రికా ప్రతినిధులకు శ్రీ దినకరరావ్ పవార్ వివరించారు.

భూగర్భజలాల మట్టాన్ని పెంచడానికిగాను 250 కి పైగా పెర్కొలేషన్ గుంటలను త్రవ్వారు. వీటిని చాలా పరిమితంగా ఉపయోగించే పద్ధతులను అవలంబించారు. నీళ్ల చల్లడం ద్వారా యీ సాగు జరిగింది. వారు పెంచిన లోటలను, చెట్లను కూడా చూపారు. సాంప్రదాయ పద్ధతిలోను, చల్లిక పద్ధతిద్వారాను చెరకు సాగు అవుతున్న చెరకు ప్రదర్శన క్షేత్రాలను చూపారు. ఆశ్చర్యం ఏమంటే-సాంప్రదాయ పద్ధతిలో సాగయిన పంటలకన్నా నీరు చల్లిక ద్వారా సాగయిన పంటలు దాగా పెరిగాయి. ఆరోగ్యంగా ఉన్నాయి. నీరవి పెట్టే సంప్రదాయ పద్ధతిలో ఒక ఎకరాన్ని సాగు చేసే నీటితో, చల్లిక పద్ధతిలో మూడు ఎకరాలను సాగు చేయవచ్చునని శ్రీ పవార్ తెలిపారు.

ప్రతినెలా పేలాది మంది వైతు యువకులు యీ లోటలను, పంటలను చూడడానికి వస్తున్నారు. వారికి అధునాతన సాగు పద్ధతులను బోధిస్తున్నట్లు శ్రీ పవార్ చెప్పారు.

బహుమతిగా వచ్చిన ప్రదేశంలో ట్రస్టు కొన్ని క్షేత్రాలను నిర్మించింది. వీటిలో పంటలకు, లోటలకు, పశుపోషణకు సంబంధించినవి ఉన్నాయి. రైతులకు అధునిక సాగు పద్ధతుల బోధనకు ఒక కేంద్రాన్ని కూడా నిర్మించారు.

ట్రస్టు యీ కార్యక్రమంతో ఆగలేదు. సుమారు రెండు లక్షల చెట్లను నాటి అడవుల పెంపకాన్ని చేపట్టింది.

సంకర జాతి ఆవులో కృతిమ పద్ధతుల ద్వారా పాల ఉత్పత్తిని అధికం చేసే శిక్షణా కార్యక్రమాన్ని కూడా యీ ట్రస్టు నిర్వహిస్తోంది, ఈ పద్ధతులు మేకలు, గొర్రెల పాల ఉత్పత్తిని పెంచడంలో కూడా జయప్రదమయ్యాయి.

కమిటీల ఎన్నికలు

కాడిపత్రి, ఏప్రిల్ 21 : పురపాలక సంఘం 16న సమావేశమైకాంట్రాక్టు, ప్రధానోపాధ్యాయుల, సాధారణ ప్యానెల్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ శ్రీ ప్రభాకరరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రతి కమిటీలో ముగ్గురు సభ్యులు. వైస్ చైర్మన్, కమిషనరు వుంటారు.

పట్టణంలో నీటిఎద్దడి తగ్గించడానికి 15బోర్‌దావులు త్రవ్విస్తున్నామని మరో 10 కూడా వేయిస్తామని కమిషనరు శ్రీ రంగయ్య చెప్పారు. (కం)

"ఇది ప్రతిపక్షాల కుట్ర"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 21 : నీతి నిజాయితీలకు మారుపేరుగా దేశ చరిత్రలోనే కనీవినీ ఎరగని అత్యంత మెజారిటీని సాధించిన రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని అడ్డదారిన కూలదోసి వెన్నుపోటు పొడిచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్షాలు కుట్ర పన్నాయని యావద్భారత ప్రజలు సహించారని రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. గోవర్ధనరెడ్డి హెచ్చరించారు.

ఏ సిద్ధాంతం గాని లేని ప్రతిపక్షాలు ప్రత్యక్ష ఎన్నికలలో అధికారాన్ని పొందలేక పరోక్షంగా విదేశీ గూఢచార శక్తులతో చేసుకు కలిసి మెజారిటీ ప్రభుత్వాన్ని కూలద్రోయాలనుకోవడం భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రకే కళంకాన్ని అపాదించే విషయమని ఆయన ఒకప్రకటనలో పేర్కొన్నారు.

రాజీవ్ ప్రభుత్వాన్ని కూలదోసి దేశాన్ని మరుక్కాలెక్కలు చేయాలని అంతర్జాతీయంగా జరుగుతున్న కుట్రను ప్రతి దేశ పౌరుడు భగ్నం చేయడానికి సిద్ధం కావాలని, విదేశీ బ్యాంకుల్లో భారతీయులు దాచుకున్న నల్లధనాన్ని వెలికితీసి జాతి పురోభివృద్ధికి వినియోగించిన రాజీవ్ గాంధికి అయన ఈ ప్రకటనతో విజ్ఞప్తిచేశారు.

తెలుగు పాఠకులకు అత్యుత్సవకాశం

ఆంధ్రసచిత్రవారపత్రిక

ధారావాహికంగా నడిపబడుతున్న

కవిసమ్రాట్

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

వారి

వేయిపడగలు

నిత్యనూతన సీరియల్ చదవండి!

త్రాగేందుకే నీళ్ళులేని జంటనగరాలలో ఇక స్నానాలు ఎక్కడ? పారిశ్రామిక కాలుష్య పరిస్థితి పేరొందిన హుస్సేన్‌సాగర్ స్నానఘట్టంగా మారింది.

రు42కోట్లతో వేయిమైనర్ ఇరిగేషన్ పథకాలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21: 1987-88వ సంవత్సరంలో రు. 42 కోట్ల వ్యయంతో వెయ్యి చిన్న తరహా నీటిపారుదల పథకాలను చేపట్టేటట్లు చిన్న తరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ రుప్పుల నాగేశ్వర రావు తెలియజేశారు.

వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి అయ్యే ఈ పథకాలవల్ల అదనంగా 25,809 హెక్టార్లు సాగులోకి వస్తాయని మంత్రి పంగళరావు సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

1983-84 నుండి 86-87 సంవత్సరం వరకు 1216 చిన్న తరహా నీటి పారుదల పథకాలను అమలు చేయడం ద్వారా 1 లక్ష 5 వేల 828 హెక్టార్ల సాగులోకి తీసుకు వచ్చినట్లు ఆయన వివరించారు.

87-88 సంవత్సరంలో నీటి పారుదల అభివృద్ధి సంస్థ ద్వారా 65 ఎత్తి పోత నీటి పారుదల పథకాలను కొత్తగా చేపడతామని చెప్పారు. నీటి లభ్యతను బట్టి రు.65 కోట్లు వ్యయమవుతుంది.

ఎత్తిపోత నీటి పారుదల పథకాలకు. 25 కోట్లు ఈ ఏడాది రుణ సహాయం అందజేసేందుకు వాణిజ్య బాంకులు అంగీకరించినట్లు శ్రీ నాగేశ్వరరావు చెప్పారు. బాంకుల అధికారులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతో జరిపిన చర్చలలో పై మేరకు రుణ సౌకర్యాలు తీర్చేందుకు అంగీకారం తెలిపిందన్నారు.

నీటి పారుదల అభివృద్ధి సంస్థ 1974-83 సంవత్సరాలలో 63ఎత్తి పోత పథకాలు పూర్తిచేసి 49.665 ఎకరాలు, 932 గొట్టపు బావులు, డ్యూటీ బావులు త్రవ్వి 32,475 ఎకరాలు సాగులోకి తీసుకురాగా, 1983-87 సంవత్సరాలలో 38 ఎత్తిపోత పథకాల ద్వారా 27.824 ఎకరాలు, 3.548 బావుల ద్వారా 69.375 ఎకరాలు సాగులోకి తీసుకువచ్చిందని ఆయన వివరించారు.

గోదావరి వరదల వల్ల 8 జిల్లాలలో 1360 చిన్న తరహా నీటి పారుదల పథకాలు దెబ్బతిన్నాయనీ, వీటిని రు. 8 కోట్లతో శాశ్వతంగా మరమ్మత్తులు చేస్తున్నాయనీ, ఈ పనులు వచ్చే నెలఖరుకు పూర్తి అవుతాయని చెప్పారు. ఈ పథకాలు శాస్త్రీయ మరమ్మత్తులకు రు. 3 కోట్లు వెచ్చించడం జరిగింది.

ఈ ఏడాది చిన్న నీటి పారుదల భూగర్భ జలశాఖలకు రు. 63 కోట్లు కేటాయించమని కోరినట్లు శ్రీ నాగేశ్వరరావు చెప్పారు. గత ఏడాది రు.32 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది ఇంకా ఈ శాఖకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరగలేదన్నారు.

భారీ నీటి ప్రాజెక్టుల ద్వారా ఎకరం సాగులోకి తెచ్చేందుకు రు. 20 నుండి 30 వేలు, చిన్న తరహా పథకాలవల్ల రు. 2 నుండి 4వేలు, ఎత్తిపోత పథకాలవల్ల 1 నుండి 2 వేల రూపాయలు ఖర్చు అవుతోందన్నారు.

గొట్టపు బావుల త్రవ్వకాన్ని క్రమబద్ధం చేసే ప్రతిపాదన ఏదీ లేదన్నారు. భూగర్భజలాన్ని ఇంకా పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరం ఉన్నదన్నారు.

అన్నీ పేదల పేరుసొమ్ముచేసుకునేపార్టీలే

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21: దేశంలోని రాజకీయ పార్టీలన్నీ పేదల పేరు, దళితుల పేరు చెప్పి కాని వోట్లు సంపాదించుకొని తర్వాత వారందరికీ మొండిచేయి చూపుతున్నాయని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా విమర్శించారు.

మంగళవారం ఉదయం అఖిలభారత ఆనుసూచిత్ జాతి పరిషత్ రాష్ట్రీయ కార్యనిర్వాహక షెడ్యూల్డులు షెడ్యూల్డు తెగల విద్యార్థులకోసం ఏర్పాటుచేసిన ఐ.ఎ.ఎస్; ఐ.ఎఫ్.ఎస్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తూ శ్రీ మక్వానాపై విధంగా అన్నారు. దివంగత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ—కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు కూడా పేదలు—దళితుల అభివృద్ధికోసం పాటుపడలేదని ఆయన అన్నారు.

"మీరంతా వొక్కటయిన నాడు అన్ని పార్టీలు వారూ మీవద్దకే వస్తారు. బహుజన సమాజ్ పార్టీని చూడండి. వారంతా ఒక్కటై తమ శక్తినంతా చూపుతున్నారు. ఆ కారణం వల్లనే కదా ఉత్తరాదిన జనతా, బి.జె.పి లాటి పార్టీలన్నీ పట్టి గడిచింది" అని వ్యాఖ్యానించారు.

రాజ్యాంగ పరంగా మనకు రిజర్వేషన్లు కల్పించబడినప్పటికీ ఇవాళ అది సరయిన రీతిలో అమలు కావటంలేదనీ అనుమానం కొందరిలో కలబట్టున్నదనీ, అందులో కొంతమేరకు నిజం లేకపోలేదని ఆయన అన్నారు. రిజర్వేషన్ల అమలుప్రక్రియలోనే కొనసాగేలా చూడాల్సిన అవసరముందనిఆయనంటూ అన్నివిధాలా సమానత్వం సాధించటానికి కృషి చేయాలని చెప్పారు.

"అట్టడుగునవున్న వారిని పైకి తేవాలని కొందరు నీతులు చెబుతారు, అదే అటులు వద్దకు రాగానే వెనుకంజ వేస్తారు" అని ఆయన చెప్పారు.

పేద ప్రజల దళితుల ఉద్ధరణ కోసం కేంద్రం చేపట్టే కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వాలన్నీ చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఆయన సుదీర్ఘోపన్యాసం కొనసాగుతున్న సందర్భంలో సభికులు కొంత సేపు గుసగుసలు పోయారు. దీనిని గమనించిన ప్రసంగించటం ఆపేసి "హిందీలో మాట్లాడటం మీకిష్టంలేదా? లేకపోతే చెప్పండి గుజరాతీలో మాట్లాడతాను. నా ప్రసంగం వినదల్చిన వాళ్ళంతా కూచోండి. లేకపోతే వెళ్ళండి. ఇలా గందరగోళం చేయకండి" అని కసురుకున్నారు. అనంతరం ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. లాటి సివిల్ పరీక్షలను తేలిగ్గా పాసు కావాలని ఆకాంక్షించారు.

ఉస్మానియా యూనివర్సిటీ డీన్ శ్రీ పల్లారెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో కేంద్ర ప్రణాళిక అభివృద్ధి కౌన్సిల్ చేర్మన్ శ్రీ ఎ. జి. కృష్ణ కూడా ప్రసంగించారు.

వాతావరణం

హైదరాబాదు:

గరిష్ఠ ఉష్ణోగ్రత	41 సెంటిగ్రేడ్
కనిష్ఠ ఉష్ణోగ్రత	24 "
గాలిలో తేమ	16 శాతం
అనంతపురం	42
కడప	43
హన్మకొండ	41
నిజామాబాదు	43
రామగుండం	42
ఖమ్మం	39
కర్నూలు	42
నంద్యాల	42
రెంటచింతల	42

స్వీడిష్ రేడియో ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: బోఫోర్స్ ఉదంతంపై ప్రస్తుతం భారత రాజధానిలో వివరాలు సేకరిస్తున్న తమ అసియా కరస్పాండెంటు రాల్ఫ్ పోర్సెరిడ్ భారత ప్రభుత్వాన్ని గద్దెదించే ప్రయత్నం చేస్తున్న శక్తులకు తోడ్పడుతున్నారనే వాదాన్ని స్వీడిష్ నేషనల్ రేడియో కంపెనీ ఖండించింది.

భారత ఆయుధ కాంట్రాక్టు కోసం బోఫోర్స్ కంపెనీ లంచాలు యిచ్చిందనే తమ కథనానికి సంబంధించిన వార్తా ప్రసారాలున్నాయని రేడియో కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు. మా సమాచారానికి ఢోకా లేదు. మా కరస్పాండెంటు మీద పోలీసులు విచారణ సాగించారని ఆరోపిస్తూ ఈ విషయాన్ని స్టాక్‌హోంలోని భారత రాయబారి దృష్టికి తెచ్చామన్నారు.

అకాలీ నాయకుని హత్య

చండీగఢ్, ఏప్రిల్ 21: ఫరీద్‌కోట్ జిల్లాలో తీవ్రవాదులు అకాలీదళ్ నాయకుడు శ్రీ జ్ఞానీబిషన్ సింగ్‌ను కాల్చి చంపారు. జలంధర్ జిల్లాలో నిబడి సబ్‌ఇన్స్పెక్టరు శ్రీజగ్దీప్‌సింగ్ శవం కనిపించింది. పోలీసులు 15 మంది తీవ్రవాదులను అరెస్టుచేసి వారి నుంచి పెద్దఎత్తున ఆయుధాలు, మందు గుండు స్వాధీనం చేసుకున్నారు.



న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: మెదడుకు శస్త్రచికిత్స చేయటానికి వజ్రకిరణాలు ఒక సరికొత్త పద్ధతి కనిపెట్టారు. ఇవి శస్త్రాలతో నిమిత్తంలేని శస్త్రచికిత్సరీతిలో నెత్తుటి చిందకుండా పరికరాలు అసలు ముట్టకుండా విడదీయవలసిన అవసరం కూడాలేదు. మామూలు శస్త్రచికిత్స కన్నా దాని శ్వాసగతినయిది పూర్తి అవుతుంది.

సోవియట్ రష్యా వైద్య విజ్ఞాన సంస్థ వారు రూపొందించిన అల్ట్రాసోనిక్ పరికరం ద్వారా ఈ సరికొత్త శస్త్రచికిత్స సాధ్యపడింది. ఈ పరికరం ఒక అల్ట్రా సోనిక్ కిరణ పుంజాన్ని సృష్టిస్తుంది. ఈ కిరణాలు మెదడులో అరోగ్యంగా వున్న కణాలను అలానే వుంచి అవస్థ కణాలను మాత్రం నిర్మూలిస్తాయి.

ఇంత అద్భుతమైన అల్ట్రాసోనిక్ కాంతి కిరణాలను సృష్టించే పరికరం కేవలం ఒక నాణెం సైజు వింగాణీ బిళ్ళ అనీ, దీనికాక తీగ తగలించబడి వుంటుందనీ సోవియట్ శాస్త్రజ్ఞులు వెల్లడించారు.

బోధ్, బేలా మండలాల అధ్యక్షులపై దావాలు

అదిలాబాద్, ఏప్రిల్ 21: అదిలాబాద్ జిల్లాలోని పి.తి.కి రిజర్వు అయిన బోధ్ మండల ప్రజా పరిషత్తు అధ్యక్ష పదవికి టి.డి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన శ్రీదాకాజి సంపె పి.తి.కి చెందదని ఆరని ఎన్నిక చెల్లదని పదవిని చేస్తూ సిర్పుల్‌పరి గ్రామానికి చెందిన శ్రీ మల్యంరెడ్డి లోక్ ఇన్సిఫ్ కోర్టులో ఒక పిటిషను దాఖలు చేసారు.

శ్రీదాకాజి సంపె మొదలు మహారాష్ట్రలోని ఒక ఉన్నత కులంవారికి చెందిన వ్యక్తి అని, అతడి తండ్రులు ప్రాక్టిస్ ఇతను పి.తి.కి చెందినట్లు కుల ధృవీకరణ పత్రము సంపాదించారని పిటిషనరు ఆరోపించారు. చట్టవిరుద్ధము గా ఇతను పి.తి.కి చెందినట్లు కుల ధృవీకరణ పత్రము ఇచ్చారని పిటిషనర్ తెలిపారు.

ఇదే విధముగా బేలామండలం ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అదిలాబాద్ కోర్టులో సిటి గ్రామ సహాయకులు, రెవెన్యూ ఇన్స్పెక్టరు ఒక వ్యక్తి కులాన్ని కట్టిపై చేశారే మండల రెవెన్యూ అధికారి ధృవీకరిస్తారు. కాని ఇక్కడ అందుకు విరుద్ధంగా ఇద్దరు రాజకీయ నాయకులు ఒత్తిడిలో ఎం. ఆర్ ఒ శ్రీదాకాజికి ఓ.సి.కి చెందినట్లు కుల ధృవీకరణ పత్రము ఇచ్చారని పిటిషనరు పేర్కొన్నారు.

న్యాయస్థానంలో శ్రీదాకాజి పి.తి.కి చెందడని, అతను ఉన్నత కులానికి, చెందిన వాడని ఋజువు పరుస్తానని పిటిషనర్ తెలిపారు.

ఈ మండలంలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి (శ్రీ కె. గోవిందరెడ్డి సమీప ప్రత్యర్థి టి.డి పార్టీ అభ్యర్థి శ్రీ పి. కేశవరెడ్డిపై కేవలం 29 ఓట్ల తేడాతో గెలుపొందిన విషయం పాఠకులకు విదితమే.

ఓట్ల లెక్కింపు సమయంలోనే తిరిగి ఓట్లను లెక్కించాలని దరఖాస్తు యిచ్చినాఅప్పటి ఓట్లలెక్కింపు అధికారి తిరస్కరించాడని ఓటమి చవిచూసిన శ్రీ కేశవరెడ్డి తెలిపారు.

చైర్మన్ ఎన్నికపై దావా

అదిలాబాద్ పురపాలక సంఘం అధ్యక్షులుగా ఎన్నికయిన టి.డి పార్టీ అభ్యర్థి శ్రీ పురంగనేని లక్ష్మణరావుపై కోర్టులో రిటిషనర్ దాఖలయింది. ఈ ఎన్నికలో అనేక అక్రమాలు జరిగాయని ముఖ్యంగా ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీలో అవకతవకలు జరిగాయని, సుమారు ఎనిమిదివేల మందికి గుర్తింపు కార్డులు ఇవ్వనే లేదని, ఇచ్చిన వాటిలోకూడ టి.డి. పార్టీకి అనుకూలంగా లేని ఓటర్ల కార్డులను వారు హాయం చేశారని, సారా, డబ్బును విపరీతమయిన రీతిలో పంపిణీ చేసిందని లక్ష్మణరావుపై పోటీ చేసి 611 ఓట్ల తేడాలో ఓటమి పొందిన కాంగ్రెస్ (ఐ) పార్టీ అభ్యర్థి శ్రీ జావీద్‌అహ్మద్ బుర్షిద్ ఆరోపించాడు.

"సంకుచితత్వంతో దేశాన్ని బలహీన పరచవద్దు"

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21: ప్రజలలో మత, ప్రాంతీయ విభేదాలను, వైషమ్యాలను రెచ్చగొట్టి దేశాన్ని బలహీన పరచవద్దని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కముల్ బేగ్‌జోషి ప్రజాసంబంధాల అధికారులకు ప్రచార సాధనాలకు దిశానిర్దేశ చేశారు.

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్రశాఖ, భారతీయ విద్యాభవన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాతీయ ప్రజాసంబంధాల దినం" ఉత్సవాలకు శ్రీమతి జోషి ముఖ్య అతిథిగా హాజరై పైవిధంగా అన్నారు.

ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు తెలియ జెప్పవలసిన బాధ్యత ప్రచార సాధనాలపై ఉన్నదని ఆమె అన్నారు.

ప్రజలు నిరక్షరాస్యులయినా వారిలో తెలివితేటలు ఉన్నాయి. వివక్షతా జ్ఞానం ఉంది. అందువల్లే మనదేశంలో ప్రజాస్వామ్యం ఉంది. మేధావుల వల్లే కాదు అని ఆమె అన్నారు.

నిరక్షరాస్యత అధికంగా ఉన్న భారతదేశంలో 70 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారని ఇతర దేశాలతో పోల్చిచూస్తే వారి సాంఘిక ఆర్థిక పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని మనదేశంలో కేవలం రెండుశాతం మంది ప్రజలు రాజకీయ రంగంలో ఉన్నారని 15 శాతం మంది మాత్రమే ప్రచారసాధనాలను వినియోగించుకుంటున్నారని 85 శాతం మందికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియచేయవలసిన బాధ్యత ప్రచార సాధనాలపై ఉన్నదని ఆమె అన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా వారిలో చైతన్యం తీసుకురావాలని ఇందుకు ప్రజాసంబంధాల అధికారులు సమర్థవంతమయిన పాత్ర వహించాలని ఆమె కోరారు.

గోదావరి పెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణ ప్రజా సంబంధాల అవసరతను గూర్చి, భారతదేశంలో ప్రజా సంబంధాల ఉద్యమం గూర్చి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీ సి. వి. నరసింహారెడ్డి ప్రజా సంబంధాల విద్య గూర్చి ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం కోర్సు ప్రొఫెసర్ బషీరుద్దీన్ మాట్లాడారు.

కాదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారానికే కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు.

ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా వారిలో చైతన్యం తీసుకురావాలని ఇందుకు ప్రజాసంబంధాల అధికారులు సమర్థవంతమయిన పాత్ర వహించాలని ఆమె కోరారు.

27న నగర కాంగ్రెస్ నిరసన ఊరేగింపు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21: జంట నగరాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఉదాసీనవైఖరి అవలంబిస్తున్నందుకు నిరసనగా నగర కాంగ్రెస్ ఈ నెల 27న పెద్ద ఊరేగింపును జరపాలని నిర్ణయించింది.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ వి. జనార్దన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన చేస్తూ, ఈ ఊరేగింపు నికింద్రాబాదు నుండి సచివాలయం వరకు నిర్వహింపబడుతుందని తెలిపారు.

ఈ ఊరేగింపులో కాంగ్రెస్ నాయకులు, మాజీ శాసన సభ్యులు, వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇ.యస్.టి. యు.సి. కార్మికులు పాల్గొంటారు.

జంటనగర వాసులు ఎదుర్కొంటున్న తీవ్ర మంచినీటి ఎద్దడిపై నగర కాంగ్రెస్ గతంలో అనేక పర్యాయాలు ఆందోళనలు, ధర్నాలు, నిరాహారదీక్షలు జరిపినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు గూడా లేదని ఆయన విమర్శించారు.



స్టా ప్రమాదంలో యువతి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 21: గోపాలపురం వద్ద ఒక యువతి స్టవ్ ప్రమాదంలో నిప్పంటుకొని మరణించినట్లు గోపాలపురం పోలీసులు తెలిపారు.

హోటల్ ఉస్మానియా (20)కు ఎమ్. ఏ. బదీర్‌తోగత ఇరవై అయిదురోజులక్రితం ఘనంగా వివాహం జరిగింది.

ఇంట్లో వంట వండుతుండగా అకస్మాత్తుగా 'స్టవ్' ప్రేలి చీరకు నిప్పంటుకొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మంటలు పెద్దఎత్తున భేవడంతో చుట్టుప్రక్కలవాళ్ళు పరుగెత్తుకొని వచ్చి మంటలను అర్పడానికి శతవిధాల ప్రయత్నించారు. కాని, అప్పటికే శ్రీమతి ఉస్మానియా శరీరం మంటలతో పూర్తిగా కాలిపోయింది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్ళారు. అయినా ప్రయోజనం లేక శ్రీమతి ఉస్మానియా మధ్యాహ్నం మరణించింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఇంట్లో ఎవరూలేరు. భర్త డ్యూటీకెళ్ళాడు.

ఈమె మరణానికి కారణాలు కట్నం తెమ్మని వేధించడం గాని, భార్యభర్తల మధ్య కలహాలేమయినా ఉన్నాయా అనే విషయాలపై గోపాలపురం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రియాజ్ అలీఖాన్ దర్యాప్తు జరుపుతున్నారు.

(కం)

రోమియోలు జూదరుల అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 21: నగరటాస్క్ ఫోర్స్ అధికారులు నగరంలో దాడులు నిర్వహించి అమ్మాయిలను వేధిస్తున్న రోమియోలను జూదమాడుతున్న జూదరులను, గుడంబా విక్రయిస్తున్న వ్యాపారులను అరెస్టు చేశారు.

ఇందిరా పార్కులో కళాశాల అమ్మాయిలు వెంట 5 గురు అబ్బాయిలు వెంటపడి, విలిపి చేష్టలు చేస్తూ వారి వెంటనే వెళ్ళి అల్లరి చేస్తుండగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని కట్టడి లోకి తీసుకుంది. ఆ కుర్రాళ్ళను గాంధీనగర్ పోలీసు స్టేషన్లో అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ వారిపై కేసు పెట్టి కోర్టులో హాజరు పరచ మన్నారు.

హాబీబ్‌నగర్ పోలీసు స్టేషను పరిధిలోకి వచ్చే యూసుఫేన్ దర్గా వద్ద జూదమాడుతున్న ముగ్గురిని టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారినుండి నగదు రూ॥ 2,205 స్వాధీనం చేసుకున్నారు.

పి.జి. వైద్యకోర్సుల ప్రవేశపరీక్షపై రిట్

(లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, ఏప్రిల్ 21: పోస్ట్ గ్రాడ్యుయేటు వైద్యకోర్సులకు ప్రవేశ పరీక్ష నిర్వహణ తీరుకు సవాలుచేస్తూ దాఖలుచేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వై. భాస్కరరావు విచారణకు స్వీకరించారు. 24వ తేదీన విచారణ జరుగుతుంది.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

సాహస సామ్రాట్ — తారకరామ, సంధ్య 35, శ్రీనివాస (రామచంద్రాపురం), మేనక, మీరా, శోభన రాజేశ్వర్, నవరంగ్, సురేష్, రామ్, కాణార్క్, సత్యం 70

మరణశాసనం — సంధ్య 70, గీత (రామచంద్రాపురం)

కలెక్టరుగారి అబ్బాయి — కాంతి, అంజలి, కృష్ణ చిత్ర మందిర్ (ఉప్పల్)

పదమటి సంధ్యారాగం — సుదర్శన్ 70, మీరా డీలక్స్.

సర్దార్ ధర్మన్న — దీపక్

ఆరాధన — సుదర్శన్ 35

కాలోయే అల్లుడు — సుధ

కళ్యాణ తాంబూలం — నెలెట్టి

మనుటంలేనిమహారాజు — శ్రీలక్ష్మి

అటగాడు — వెంకటేశ

మోసగాళ్ళకు మోసగాడు — శ్రీనివాస

సంసారం ఒక చదరంగం — సుభాష్

పైడిరుద్రయ్య — కల్పన

ఇద్దరు దొంగలు — దేవి

చిన్నారి దేవత — రామచంద్ర

దొంగమొగుడు — బాలాజి

బొబ్బిలిపులి — రాజధాని

హిందీ

ఇమాన్‌దార్ — రాయల్, మిలన్, నటరాజ్.

ఆరాధన — షామ్, ఆషా, తిరుపతి, విమల్.

ఔలాద్ — రామకృష్ణ 70 సమా, రాజాదీలక్స్, గోకుల్, ప్రశాంత్, అమరావతి, సూరజ్.

దెకాయిట్ — మహేశ్వరి 70, మంజు, అల్కా.

అగ్‌హిఅగ్ — పరమేశ్వరి, అజంతా.

సుహాగ్-సప్న, సంగీత(రామచంద్రాపురం)

హుకుమత్ — సంతోష్, ఆనంద్.

మేరీజంగ్ — జమున్.

మాబేటీ — రామకృష్ణ 35

ఇనాందస్‌హజార్ — పద్మావతి

ససురాల్ — లత

గ్రేట్‌గాంబ్లర్ — దిల్షాద్

నగినా — మనోహర్

నమక్ హలాల్ — కమల్

వక్త్ — శ్రీరమణ

హమ్‌రాజ్ — పాలెస్

జేవనా — ఆశోక్

మిస్టర్‌నట్వర్‌లాల్ — శ్రీదేవి

సుహాగ్ — చిత్రాణి

అప్‌టోజనానత్ — విక్రాంతి

అమర్ అక్బర్ అంటోనీ — సత్య

వన్‌స్టిక్టైన్- సూర్య 70.

ఉదయం ఆటలు

తెలుగు

సాహససామ్రాట్ — కుమార్

మరణశాసనం — షాలిమార్

పదమటిసంధ్యారాగం — అంజలి

కలెక్టర్‌గారిఅబ్బాయి — విక్రాంతి, విమల్

అర — పారడైజ్, కారకరామ

మంగమ్మగారిమనవడు — మనోహర్, శేషమహల్, షామ్

మౌనరాగం — సుదర్శన్35, మంజు

సర్దార్‌ధర్మన్న — సుధాష్

కళ్యాణతాంబూలం — వెంకటేశ

జగన్నాథ — శ్రీనివాస్

సింహాసనం — దేవి

చిన్నారిదేవత — సంధ్య70, ప్రశాంత్

మండలాధీశుడు — మహేశ్వరి

సంసారం ఒక చదరంగం — శాంతి, అమరావతి

పట్నంవచ్చినపతివ్రతలు — దీపక్

రోషగాడు — కిషోర్

హిందీ

నగీనా — రామకృష్ణ35

నామ్ — సప్నా

లోహా — వెంకటరమణ

డాల్ — పద్మావతి

కర్మ — సంతోష్

టార్జాన్ — పరమేశ్వరి

కామాగ్ని — అజంతా

నోటీసు

హిందూస్థాన్ మేగ్నెటెక్స్ లిమిటెడ్

6-3-676/A పంజాగుట్ట
హైదరాబాద్ - 500482

కంపెనీచట్టం 1956లోసెక్షన్ 640B ననుసరించి కంపెనీయొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీచట్టం 1956లోని సెక్షన్లు 198, 269, 309 మరియు ఏవేని వర్తించే ఇతర నిబంధనల క్రింద మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ పి.వి.ఎల్. నర్సింహారావును 1.6.1987 నుండి 5సంవత్సరములునియమించుటకుగాను అసమతి నిమిత్తం కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడుచున్నది.

(సం) డైరెక్టర్

పోడు ఉత్తర్వు ప్రకారం
వర్ హిందూస్థాన్ మేగ్నెటెక్స్ లిమిటెడ్

నోటీసు

హిందూస్థాన్ మేగ్నెటెక్స్ లిమిటెడ్

6.3.676/A పంజాగుట్ట
హైదరాబాద్ - 500482

కంపెనీచట్టం 1956లోసెక్షన్ 640B ననుసరించి కంపెనీయొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీచట్టం 1956లోని సెక్షన్లు 198, 269, 309 మరియు ఏవేని వర్తించే ఇతర నిబంధనల క్రింద జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ కె. శ్రీనివాస్‌ను 1-6-1987 నుండి 5సంవత్సరములునియమించుటకుగాను అసమతి నిమిత్తం కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడుచున్నది.

(సం) డైరెక్టర్

పోడు ఉత్తర్వు ప్రకారం
వర్ హిందూస్థాన్ మేగ్నెటెక్స్ లిమిటెడ్

లైఫ్‌టాక్స్‌పై హైకోర్టు స్టే

(లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, ఏప్రిల్ 21: మోటార్ వాహనాలపై ప్రభుత్వం ప్రతిపాదించిన శాశ్వత పన్ను వసూలుపై రాష్ట్ర హైకోర్టు నేడు స్టే ఇచ్చింది. ఇంతవరకు శాశ్వతపన్ను చట్టనివాపమే8లోగా వార్షికపన్ను చెల్లించాలని కూడా, హైకోర్టు తెలిపింది. ఇంతకు ముందు శాశ్వతపన్ను చెల్లిస్తే అది శాశ్వత పన్ను గానే పరిగణింపబడుతుంది.

మోటారు వాహనాలపై శాశ్వత పన్ను విధించడానికి వీలుగా మోటారు వాహనాల చట్టానికి చేసిన సవరణపై హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు స్టే మంజూరు చేసింది. న్యాయమూర్తులు శ్రీ వి. జయచంద్రారెడ్డి, శ్రీ పి యిద్ షా మహమ్మద్ ఖాద్రిలో కూడిన ధర్మాసనం యీ తీర్పు ఇచ్చింది.

మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, కార్లు, జీప్‌లు మొదలైన వాటిపై శాశ్వత పన్ను విధించడానికి వీలుగా సవరించిన మోటారు వాహనాల చట్టం చెల్లదని న్యాయవాదులు శ్రీ కె. నరసింహాచార్య ప్రభృతులు రిట్ దాఖలు చేశారు. ఈ దీనిపై హైకోర్టు పైతీర్పునకు జారీ చేసింది.

రిట్ పిటిషన్‌పై ఎనాడు విచారణ జరుగుతుంది. ఈ విచారణకు రోజువారీ సాలుసరిపన్నును మే 8వ తేదీలోగా వసూలు చేయవచ్చునని ధర్మాసనం తెలుపుతూ ఈ వసూళ్లకు రసీదులు జారీచేయాలని ఆదేశించింది.

కౌన్సిలర్ల వాకౌట్

మిర్యాలగూడ, ఏప్రిల్ 21:

మిర్యాలగూడ పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు బైకొనవర్సిన చర్యలను చర్చించడంపట్ల నిరసనగా, మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీ ఎ. వీరారెడ్డి నాయకత్వంలో వాకౌట్ చేశారు. ఈ నెల 16న సమావేశమయిన కౌన్సిల్ పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాను అంతరాయం లేకుండా చూడటాన్ని మీ తీరుపట్ల కేవలం నామమాత్రపు సమావేశాలను జరుపుతున్నారనిలోపించారు. మిర్యాలగూడ పట్టణంలోను పట్టాసీటున్నా త్రాగేనీటి సరఫరా విషయంలో అధికారులు నూతన పాలక వర్గం స్పష్టమైన విధి విధానాలు రూపొందించక పోవడం శోచనీయమని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు కౌన్సిల్ సమావేశం వాకౌట్ అనంతరం, తెలుగుదేశం సి.పి.ఎమ్ కౌన్సిలర్లు సమావేశమయి, స్థాయీ సంఘాల్లో సభ్యులను ఎన్నుకున్నారు. పనుల కమిటీకి మున్సిపల్ వైస్ఛైర్మన్ శ్రీ డి. సంగ్రానాయక్ వైస్ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాటర్ సైన్ వైస్ఛైర్మన్ శ్రీ జె. రంగారెడ్డి, కౌన్సిలర్లు శ్రీ కె. జాన్డాన్ శ్రీ యస్. సోమయ్య, శ్రీ యమ్. డి. కె. మొయిదొద్దిన్, శ్రీ యస్. కె. లంబ శ్రీ యమ్. డి. జానీ, శ్రీమతి యస్. కె. లంబ కౌన్సిలర్లు సభ్యులుగా యున్నారు. ఉద్యోగనియామకాల స్థాయీ సంఘంలో వైస్ఛైర్మన్ శ్రీ సంగ్రానాయక్ వైస్ఛైర్మన్‌గా శ్రీ కె. అమృతం, శ్రీ యమ్. సత్యనారాయణరెడ్డి, శ్రీ వి. సోమయ్య, శ్రీ గాదె సత్యనారాయణ, శ్రీ జె. వెంకయ్య, శ్రీ సిహెచ్. రామచారి, శ్రీయమ్. రమణారెడ్డి ఎన్నికయ్యారు. సమావేశానికి వైస్ఛైర్మన్ శ్రీ సంగ్రానాయక్ అధ్యక్షత వహించారు. కమీషనర్ శ్రీ వై. జగన్నాథం, అధికారులు హాజరయ్యారు.

EDUCATIONAL

DO RMP / PHARMACIST / DENTIST / Other courses. Send Envelope. Ajay Shrma, 46/23SagarpurNewDelhi-46

కర్నూలులో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత నేత్ర శిబిరం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తున్న రాయలసీమ శ్రీ అల్ట్రాసీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. జి. వెంకటేశ్ జిల్లా కలెక్టర్, శ్రీ సత్యరాజు, శ్రీమతి సత్యరాజు, సమితి అధ్యక్షులు శ్రీ యస్. రామలింగయ్య తదితరులు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంస్కృతిక వ్యవహారాల శాఖ
తెలుగు నాడు దేవాలయ నృత్య రీతులలో శిక్షణ

తెలుగునాట ఒకప్పుడు అత్యున్నతస్థితిలో ఉండి నేడు పడుగున పడిన దేవాలయ నృత్య రీతులను పునరుద్ధరించ చేయాలన అవకాశాన్ని సాంస్కృతిక వ్యవహారాల శాఖ గుర్తించి 1-5-87 నుంచి 15-5-87 వరకు ప్రఖ్యాత నృత్య దర్శకులు శ్రీ సి. ఆర్. ఆచార్య గారి పర్యవేక్షణలో ప్రభుత్వ నృత్య కళాశాల, రామకోటి, హైదరాబాదులో శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయి.

కూచిపూడి నృత్యంలో గాని, భరత నాట్యంలోగాని అనుభవము వుండి ఆసక్తి కలవారు ఈ శిక్షణకు అర్హులు.

ఏప్రియల్ 25, 26, 27 వ తేదీలలో
సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు
ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, రామకోటి, హైద్రాబాదులో
అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. ఆసక్తికలవారు
పై తేదీలలో ప్రిన్సిపాల్ గారిని సంప్రదించవలెను.

కమీషనర్
సాంస్కృతిక వ్యవహారాల శాఖ

తెలుగు సమాచారం Ro. No. 1741/Adl/C2/87

తెలుగు లలిత కళాతోరణం
22-4-87 బుధవారం రోజు సా. 6-30 గం.లకు
ఎంపైర్ స్ట్రయిక్స్ బాక్ (ఇంగ్లీషు సినిమా)
అందరూ ఆహ్వానితులు
కమీషనర్
తెలుగు సమాచారం KT-13/87 సాంస్కృతిక వ్యవహారాలశాఖ

రవీంద్ర భారతిలో
22-4-87 బుధవారం సా॥ 6-30 గం॥లకు
కర్నాటక గాత్ర సంగీతం
శ్రీ కోటిపల్లి సూర్యప్రకాశరావు, కుమారి బి. జానకి
ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, విజయవాడ.
అందరూ ఆహ్వానితులు
తెలుగు సమాచారం కమీషనర్
అర్.బి./9/87 సాంస్కృతిక వ్యవహారాలశాఖ

జలగంపై రాష్ట్ర మంత్రుల విమర్శ

తిరుపతి, ఏప్రిల్ 21 : రాష్ట్రంలో పెట్రోల్ కోరత. హైదరాబాద్‌లోని మంచినీటి సమస్యకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదే బాధ్యత అని, ఆంధ్ర ప్రదేశ్‌కు అందకారమైన భవిష్యత్ ఉన్నదంటూ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన విమర్శపై రాష్ట్ర హోం మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు, కార్మికమంత్రి శ్రీ వి. ఇంద్రారెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఈ నెల18వ తేదీ రాత్రి ఇక్కడొక పత్రికా గోష్ఠిలో వారు మాట్లాడుతూ శ్రీ వెంగళరావు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నారని నిందించారు. అబద్ధాలు చెప్పడం మానేయ్యాలని లేనిపక్షంలో వాస్తవం తెలిసిఉన్న ప్రజలు ఆయనకు గుణపాఠం చెబుతారని వారు సలహా యిచ్చారు.

నింగూరు ప్రాజెక్టును త్వరితంగా పూర్తి చేయకపోవడం వల్ల రాజధానిలో ప్రస్తుత నీటి సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీదే బాధ్యత అని శ్రీవసంత నాగేశ్వరరావు ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాలంలో నింగూర్ ప్రాజెక్టుకై 1979 నుంచి 83 వరకు రు. 3.9 కోట్లు మాత్రమే ఇచ్చి పెట్టగా తెలుగుదేశం ప్రభుత్వం తన హయాంలో 4 సంవత్సరాల్లో ఆ ప్రాజెక్టుపై ఇంత వరకు రు. 23.15 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విధానాలకు, నిబద్ధతలకు ఇది సరైన ఉదాహరణ అని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

1990 నాటికి తమ ప్రభుత్వం నింగూరు ప్రాజెక్టును పూర్తిచేస్తుందని, హైద్రాబాద్ నీటి సంక్షోభానికి అంతం పలుకుతుందని శ్రీ వసంత అన్నారు.

ప్రస్తుత విద్యుత్ కోర అనేక పరిశ్రమలపై ప్రభావం చూపినందున వేలమంది ఉద్యోగులు ఉపాధి కోల్పోతారని శ్రీ జలగం చేసిన వ్యాఖ్యను కూడా రాష్ట్రమంత్రులిరువురు అభ్యంతరం తెలిపారు. ప్రస్తుత విద్యుత్ కొరతను పరిష్కరించడంలో శ్రీ వెంగళరావు రాష్ట్రానికి సాయపడకపోగా దీనిలో రాజకీయ ప్రయోజనము పొందాలని ప్రయత్నిస్తున్నారని శ్రీ వసంత శ్రీ ఇంద్రారెడ్డి విమర్శించారు. తెలుగుదేశం పార్టీపై గుడ్డి ద్వేషంతో అంతెలు తాడు మాడు చేయడంద్వారా సమస్యలు ఎక్కువ చేస్తున్నారని సహకారం అందించటం లేదని వారు ఆరోపించారు.

ఒక కేంద్రమంత్రిగా జాతీయ గ్రిడ్ నుంచి మరింత విద్యుత్ సంపాదించడానికి ఆయన తన బలగబడిని వినియోగించ వచ్చునన్నారు.

రామగుండంలో ఉత్పత్తయిన విద్యుత్‌లో రాష్ట్రానికి కేవలం 30 శాతం మాత్రమే లభిస్తున్నదని, మిగిలిందితర రాష్ట్రాలకు పోతున్నదని వారువెప్పారు. నైవేలి, కల్పకం విద్యుత్ కేంద్రం నుంచి చెరో 5 శాతం మాత్రం మన రాష్ట్రానికి లభిస్తున్నాయని శ్రీ వెంగళరావు మా మీద బురద జల్లడానికి బదులు ఆయా కేంద్రాల నుంచి ఎక్కువ విద్యుత్ మన రాష్ట్రానికి రావడానికి ఎందుకు ప్రయత్నించరాదని వారు ప్రశ్నించారు.

కృష్ణానదిపై ఎగువ రాష్ట్రాలు నూతన ప్రాజెక్టులు కడుతున్నందున తెలుగు గంగకు నీడుఉండదని శ్రీవెంగళరావు చేసిన వ్యాఖ్యకు కూడా మంత్రులిరువురు అభ్యంతరం చెప్పారు. మీగులు నీటిని వినియోగించుకోవడానికి ఆంధ్రకు హక్కు ఉన్నదని, ఈ విషయం కేంద్ర జల సంఘం, ప్రధాన మంత్రులకు వ్రాశామని వారు పేర్కొన్నారు. ఏది ఏమైనా 1990 నాటికి తెలుగు గంగ పూర్తవుతుందన్నారు.

ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని శ్రీ వెంగళరావును వారు విమర్శించారు. ఇతర కేంద్ర మంత్రులను చూసి ఆయన గుణపాఠం నేర్చుకోవాలన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకపోవడంలో కేంద్రం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరినికూడా వారు విమర్శించారు.

నాలుగు రాష్ట్రాల్లో 19 లక్షల ఎకరాలకు ఇరిగేషన్‌కు ఉద్దేశించబడిన రు 7 వేల కోట్లు ఖర్చుకాగల సర్దార్ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించిందని, ఇది పూర్తయినట్లయితే 70 వేల మంది ప్రజలను నిరాశ్రయులను చేస్తూ 2 వేల గ్రామాలు నీటమునుగుతాయని పైగా 24 వేల హెక్టార్ల విలువైన అటవీ భూములు కూడా నీటమునుగుతాయని, ఇవన్నీఉన్నప్పటికీ అయారాష్ట్రాలకు కేంద్ర మంత్రులు కృషివల్ల ఆ ప్రాజెక్టుకు అనుమతి లభించిందని వారు వివరించారు.

మనరాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి శ్రీ జలగం వెంగళరావు సాయం చేయడానికి బదులు తన తప్పుడు ప్రకటనలతో ప్రజలలో ఆందోళన సృష్టిస్తూ మరింత అవరోధాలు కల్పిస్తున్నారని వారు విమర్శించారు. ఈవిధమైన వ్యతిరేక వైఖరి విడనాడవలసిందిగా వారు ఆయనకు సలహా ఇచ్చారు. (క)

హత్యకు దారి తీసిన చిరు గొడవ

నాగార్జునసాగర్, ఏప్రిల్ 21 : పెద్దవూర మండలం పరిధిలో ఉన్న "చెందు గూడెం" గ్రామంలో శ్రీ రాపుల లక్ష్మయ్య (16 సం) ను హత్యచేసిన అరోపణపై శ్రీ సురభి కృష్ణయ్యను ఈ నెల 14వ తేదీన అరెస్టుచేసి 15వ తేదీన అడిషనల్ జుడీషియల్ మజిస్ట్రేట్ కోర్టుకు పంపినట్లు, అల్టాట్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ లింగయ్య తెలిపాడు.

ఈ నెల 10వ తేదీన చెందుగూడెం గ్రామానికి చెందిన రాపుల లక్ష్మయ్య, సురభి కృష్ణయ్య అను ఇద్దరు పశువులు కాపర్లు పశువులను తోలుకొని గ్రామానికి దూరంలో ఉన్న పొలానికి వెళ్ళారు. వీరితోపాటు లక్ష్మయ్య తమ్ముడుకూడా ఉండడంవలన ఉదయం మొత్తం చెలుగరోనికి వచ్చింది. వీరిద్దరూ మాటల్లోపడి ఉండగా పశువులు దూరంగా వెళ్ళాయి. సురభి కృష్ణయ్య పశువులను పట్టుకొని రావలసినదిగా రాపుల లక్ష్మయ్యను ఆదేశించాడు. అలుతే అందుకు లక్ష్మయ్య నిరాకరించగా కృష్ణయ్య వెళ్ళి పశువులను పట్టుకుని వచ్చాడు.

తర్వాత కృష్ణయ్య పశువులను పట్టుకొని రావలసిన లక్ష్మయ్యతో ఘర్షణపడి కొట్టాడు. తరువాయి ఘర్షణపడుతూ దాదాపుగా దూరం వరకు కూడా ఘర్షణ జరిగింది. చివరకు ఇద్దరూ పైకి చేరారు. సురభికృష్ణయ్య రాపుల లక్ష్మయ్యను క్రింద పడవేసి గొంతు నులిపి చంపివేశాడని తెలిసింది.

30-4-87 వ తేది గురువారం
ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!
గమనిక : ఈ చిత్రములోని పాట రేపు రాత్రి హైదరాబాద్ దూరదర్శన్ వారి "చిత్రలహరి" కార్యక్రమములో చూచి ఆనందించండి.

ఉ॥ 7-30 వందేమాతరం
అరిని పరిచయం
బుడ్డోలు-ప్రయాణికుల సహచర్యలు
హిందీ వార్తలు
ఆరోగ్యం
శ్రీమతి సర్వతిక్ పటేలిక్
ఇంగ్లీషు వార్తలు
9.30 టెలిస్కూలు
మ॥ 3-30 హార్డ్‌టైమర్స్
సా॥ 6.55 వైశాఖం కార్యక్రమం
రా॥ 7-10 ఆంధ్రనాట్యం-దా.సుధారాణి
7.20 అభివృద్ధి కార్యక్రమాలు
7.30 తెలుగులో వార్తలు
7.40 వాణిక-మాతరం
8.05 చిత్రహార్
8.40 హిందీవార్తలు
9.00 శుభా
9.30 ఇంగ్లీషు వార్తలు
9.50 ప్రదక్షిణ
10-20 గంగేర్ ఉత్సవం
10.45 హనుమదావులు
11.15 పార్లమెంటు వార్తలు
11.25 ప్రముఖ వార్తలు



— శ్రీనివాస ఫిలింస్

దేశం అధోగతి : నిజలింగప్ప

కలకత్తా ఏప్రిల్ 21 : తప్పు, అనుకరణ ఆర్థిక విధానాలు, రాజకీయాల వల్ల దేశం ఆర్థికంగా, సాంఘికంగా, నైతికంగా, అధోగతి పాలవుతున్నదని మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప శనివారం ఇక్కడ అతుల్య ఘోష్ స్మారక ప్రథమఉపన్యాసంలో అన్నాడు.

"భారత ఆర్థిక వ్యవస్థలో అసంతులనాలు : పరిష్కారాలు" అనే అంశముపై ఆయన వ్రాసి పంపిన ప్రసంగం ఇక్కడ చదవబడింది.

మహాత్మాగాంధీ ఆశయాలు ఫలించకపోగా, వాటికి వ్యతిరేకంగా సాగుతోందని, ధనికులకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా విధానాలు సాగుతున్నాయని ఆయన అన్నాడు.

కేంద్రప్రభుత్వం పారిశ్రామిక పాశ్చాత్యదేశాలమోజులో ఉండి, లఘు పరిశ్రమలద్వారా జనబాహుళ్యం వంకే మంపై దృష్టిని కేంద్రీకరించకుండా పాశ్చాత్యదేశాలను అనుకరిస్తూ పెట్టుబడి ప్రధానమైన భారీ పరిశ్రమలవైపు నడుస్తోందని ఆయన అన్నాడు.

అట్ట పెట్టెలో ఇద్దరు మృత శిశువులు

నెల్లూరు, ఏప్రిల్ 21 : నెల్లూరు టౌన్ కోర్టు ప్రక్కన పటేల్ సెంటర్ స్టేట్‌బాంక్ ఎదుటగా ఎవరో ఇద్దరు అప్పుడే పుట్టిన అడశిశువులను ఒకటట్ట పెట్టెలో ఉంచి రోడ్డుప్రక్కన పెట్టి వెళ్ళిపోయారు. ఇద్దరు బిడ్డలు పృథక దేహాలు మధ్యాహ్నం వరకు రోడ్ ప్రక్కనే ఉన్నాయి. ప్రజలు చూసి పోలీసులకు తెలిపారు. వారిరువురిని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

పారిపెట్టబడిన రెండు శవాలను పరిశీలించి శవ పరీక్షకు పంపాడు. నెల్లూరు జిల్లా ఎస్. పి., అడిషనల్ ఎస్. పి. ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఉద్రిక్త వాతావరణాన్ని తగ్గించి, కాంతి నెలకొల్పారు. (కం)

ప్రాణాలు తీసిన దొంగతనం

కృష్ణపట్నం జాతీయులు కట్టా శేషయ్య (45) కృష్ణపట్నం సుబ్రహ్మణ్యం (40) అనువారు 12వ తేదీ సాయంకాలం కృష్ణపట్నంకు నాలుగుకిలోమీటర్ల దూరంలో సముద్ర తీరాన పారెస్టు, డిపార్టుమెంటువారు పెంచుతున్న సరళలోటలోదొంగతనంగా రెమ్మలు నరుకుతుండగా వాచ్‌మన్, అతని ఇద్దరు కుమారులు దొంగలనిపట్టుకొని చంపి, పాతిపెట్టారని చెప్పబడుతోంది.

పశువుల కాపర్లు అప్రాంతంలో పశువులను మేపటానికి వెళ్ళగా, ఇసుకలో పాతిపెట్టబడిన రెండు శవాలను చూసి. వెంటనే తిరిగి వచ్చి కృష్ణపట్నం గ్రామస్థులకు చెప్పారు. అంతకొందరు పాడులు సముద్రతీరానికి వెళ్ళి, అవి వారి శవాలను చూసి ఉద్రిక్తులై వాచ్‌మన్ రె. సుబ్రహ్మణ్యం, అతని కుమారుడు రవిచంద్రన్, భార్యసుబ్బరత్నమ్మపై దాడి చేయగా, వాచ్‌మన్ అక్కడి కక్కడే చనిపోయాడు. మిగిలిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిరువురిని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

టైర్ల ఫాక్టరీ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టైర్ల ఫాక్టరీని స్థాపించ నున్నట్లు పరిశ్రమల మంత్రి జలగం వెంగళరావు రాజ్యసభలో చెప్పాడు.

టైర్ల ధర పెరుగుదలకు సంబంధించిన ప్రధాన ప్రశ్న పై వచ్చిన ఉప ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ పైవిషయం చెప్పాడు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటించిన పరుచూరి బ్రదర్స్ "నల్లమందులు" కథ ఆధారంగా...
శ్రీ వెంకటేశ్వర కంబైన్స్ వారి
పసుపు 23 విడుదల!
కార్తీకపౌర్ణమి
దేవి 70mm ఎ/సి (ప్రతిరోజూ 4 ఆటలు) మీరా ఎ/సి భైరవాదాద్ 11-00 2-15 6-00 9-00
సత్యం 70mm ఎ/సి అమీర్‌పేట ప్యారడైజ్ ఎ/సి నిజాంద్రాబాద్ 11-45 3-00 6-45 9-45
రామచంద్ర ఎ/సి మల్కాజిగిరి శ్రీరమణ ఎ/సి అంబర్‌పేట 11-00 2-15 6-00 9.00
శ్రీదేవి ఎ/సి చింతలకుంట వెంకటాద్రి 70mm ఎ/సి ఎల్‌బీనగర్ విక్రాంతి 70mm ఎ/సి హైద్రాబాద్ 11-45 3.00 6-45 9-45 11-45 3.00 6-45 9-45
కుమార్ 70mm ఎ/సి కాచిగూడ జెమిని ఎ/సి రోజూ 2ఆటలు ఉ॥ 10-30 & మ॥ 1-30గం. వరంగల్ రామ ఎ/సి వరంగల్
శ్రీదేవి ఎ/సి హనుమకొండ లలితమహల్ ఎ/సి నిజామాబాద్
అడ్వాన్స్ బుకింగ్ : నేటి నుండి దేవి 70ఎంఎం, ప్యారడైజ్, శ్రీదేవి, రామచంద్ర, విక్రాంతి, శ్రీరమణ మరియు కుమార్ 70ఎంఎం లలో ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గం. వరకు & సా॥ 4 గంటల నుండి 5 గంటల వరకు కలదు. థియేటర్ : శ్రీ వెంకటేశ్వర

అర్థిక బాధల వలన ఇల్లాలి ఆత్మహత్య

సత్తుపల్లి, ఏప్రిల్ 21 : ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొన లేక ఎదుగుదలన్న కన్నబిడ్డను పస్తులుంచలేక తమ కుటుంబ సమస్యలకు పరిష్కారం ఇక లేదేమోననుకుని పార్వతి (22) అనే ఒక ఇల్లాలు గన్నేరుపప్పు తిని కాళ్ళతంగా కన్నుమూసింది, నాగుపల్లికి చెందిన శ్రీమతి పార్వతిని ఆసుపత్రికి స్థితిలో సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు చేర్చారు. అప్పటికే ఆమె మరణించినట్లు వచించింది. సత్తుపల్లి పోలీసులు కథనం ప్రకారం నాగుపల్లికి చెందిన పార్వతి ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కోవడమే గాక ఆమెకు గత కొంతకాలంగా జయవ్యాధితో బాధపడుతున్నదనిఅందుచే మానసికంగా కృంగిపోయింది. దీనితో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. సత్తుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చక్రపాణి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. (క)

అణుమిసైల్‌ల తొలగింపు జర్మనీలో వ్యతిరేకత

ఏప్రిల్ 21 :

యూరప్‌లో దిన్న, మధ్య తరహా అణుక్షిపణిశస్త్రాలను పూర్తిగా రద్దు గావించడానికి రెండు అగ్రరాజ్యాల మధ్య లంగీకారం రువిరే సూచనలు గోచరిస్తున్న తరుణంలో పశ్చిమజర్మనీలోని మితవాద పార్టీల్లో ఇందుకు వ్యతిరేకత పెరుగుతున్నది.

సాంప్రదాయ అయుధ సంపదలు, 500 కిలోమీటర్ల రేంజిలోపు పనిచేసే అణ్వస్త్రాలు విషయంలో సోవియట్ యూనియన్‌పై చేయిలో పున్నందున ఇలాంటి ఒప్పందంవల్ల పశ్చిమయూరప్ భద్రతకు ప్రమాదం వాటిల్లగలదని వీరు అంటున్నారు.

ప్రతిపక్షంలోవున్న 'గ్రీన్స్' పార్టీ, సోషల్ — డెమొక్రాట్ పార్టీ ఇలాంటి ఒప్పందాన్ని సమర్థిస్తున్నాయి.

సూర్యాపేటలో పరికుప్ప దగ్ధం

సూర్యాపేట, ఏప్రిల్ 21 :

ఇక్కడకు సమీపంలోని నాగులపాటి అన్నారంలో 16వతేదీ రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు శ్రీ బి. బిక్షమయ్యకు చెందిన పరికుప్పకు నిప్పు పెట్టారు. ఆ కారణంగా 12 పుట్ల పరికుప్ప దగ్ధమైంది. పోలీసులు విచారణ కార్యాచర్య చేస్తున్నారు.

కేరళ రాష్ట్ర లాటరీలు
20-4-87న శ్రీ చిత్రహిందూ రెలిజియస్ లైబ్రరి హాల్ త్రివేంద్రం వద్ద జరిగిన 265వ డ్రా ఫలితాలు
1వ బహుమతి: రూ. 9,00,000/- తొమ్మిది లక్షల రూపాయలు టికెట్ నం. N-358903
కన్సోలేషన్ బహుమతి ఒక్కొక్కటి రూ. 5000/- అయిదువేల రూపాయలు టికెట్ నంబర్లు P-358903
2వ బహుమతి రూ. 25,000/- ఇరవై అయిదువేల రూపాయలు టిక్కెట్ నంబర్లు N-396577 O-182333 P-549310
3వ బహుమతి రూ. 5000/- అయిదువేల రూపాయలు టిక్కెట్ నంబర్లు N-387466 N-533485 O-515404 O-126194 P-375276 P-502430 దిగువ నంబర్లతో అంతమైన టికెట్ నంబర్లకు
4వ బహుమతి ఒక్కొక్కటి రూ. 1,000/- (75) వెయ్యి రూపాయలు (దిగువ 5 అంకెలతో అంతమయ్యే అన్ని టికెట్ నంబర్లకు) 23935 88116 70150 60928 26386
5వ బహుమతి ఒక్కొక్కటి రూ. 100/- (1497) (దిగువ 3 అంకెలతో అంతమయ్యే అన్ని టిక్కెట్లకు అన్ని సిరీస్‌లో) 903
6వ బహుమతి రూ. 10/- (15000) (అన్ని సిరీస్‌లో అన్ని టిక్కెట్లకు దిగువ 2 అంకెలకు) 84
7వ బహుమతి రూ. 5/- (దిగువ చివరి 2 అంకెలతో అంతమయ్యే అన్ని సిరీస్‌లో అన్ని టిక్కెట్లకు) (3,00,000) 03 14 22 34 43 52 63 73 82 90 06 16 29 36 46 55 69 76 85 99
బహుమతి పొందిన టిక్కెట్లు వెనుక భాగంలో విజేత యొక్క సంతకం లేదా వేలిముద్రను మరియు చిరునామాను వ్రాయాలి. మొదటి బహుమతి పొందిన విజేత యొక్క 2 పాస్‌పోర్ట్ సైజుఫొటోలు బహుమతి పొందిన టిక్కెట్‌యొక్క వెనుక ముందుభాగాల జెరాక్స్‌కాపీలు అవసరంఉంటుంది. రూ. 1000/- మరియు అలోపు బహుమతులను పొందిన టిక్కెట్లను సంబంధిత జిల్లా లాటరీ కార్యాలయాలకు స్వాధీనపరచాలి. 10/- రూ.ల బహుమతి పొందిన టిక్కెట్లు విరుదలైన తర్వాత వనూలు ఖర్చులు కింద రూ. 1/- తీసుకోవడానికి ఏజెంట్లకు అధికారం కలదు. విజేతలు కేరళ ప్రభుత్వ గెజిట్‌లో చెలువడిన వలితాలతో అఖరుసారిగా తమ సంబర్లను సరిచూసుకోవాలి.
హెచ్చు టిక్కెట్లు కొన్న ఏజెంట్లు:
ఎం. మహమ్మద్‌ఖాన్ & బ్రదర్స్ లక్కీ సెంటర్, తుస్థిపోర్టు, త్రివేంద్రం.
మా ప్రథమ మినిబంపర్ బహుమతి విజేతకు అభినందనలు
శ్రీ పి.ఎన్ తంగప్పన్, నడక్కావు పోస్టాఫీసు, ఉదయం పేరూరు. 263వ డ్రా 5-4-1987 రు. 10 లక్షలు & ఒక అంబాసిడర్‌కారు
266 వ డ్రా: 27-4-87 ఉ. 10-00 గం.లకు జరుగును
స్థలం: గీతా థియేటర్, ఆర్యనాడ్, త్రివేంద్రం జిల్లా
మా బహుమతి విజేతలు

విజేత పేరు	డ్రా సంఖ్య	బహుమతి మొత్తం
శ్రీ లలిత్‌కుమార్ కొఠారి దారున్నలాండ్, కొచ్చిన్	260/12-3-87	రూ. 9 లక్షలు
శ్రీ వి. సోమశేఖరన్ ఉన్నితన్, ఇంచవిల, పెరినాడ్, క్విలాన్	261/20-3-87	రూ. 9 లక్షలు
శ్రీ కె.ఆర్. విమలకుమార్ సాత్‌తామరవరంబు, కొచ్చిన్	262/27-3-87	రూ. 9 లక్షలు

గ్రామ్: KERLOT
ఫోన్: 65230/65193
నం/- సి.వి.థామస్
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, వికాస్‌భవన్, త్రివేంద్రం, కేరళ - 695033

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna
Phones : Business : 236992 Editorial : 235867